


న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 171 వెల : 4 గురువారం 05 జూన్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# హామీ ఏం రాలే..

☛డీఏలు, పెండింగ్ బిల్లులు, పీఆర్సీ, సీపీఎస్ రద్దుపై స్పష్టత లేదు ☛నేటి మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తాం ☛ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా బాధ్యత : ఉప ముఖ్యమంత్రి భట్టి ☛ప్రభుత్వంపై మాకు నమ్మకముంది ☛సమస్యలు పరిష్కరించకుంటే కార్యాచరణ చేపడతాం : ఉద్యోగ జేఏసీ చైర్మెన్ జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ శ్రీనివాసరావు ☛మంత్రివర్గ ఉపసంఘం, అధికారుల కమిటీ, ఉద్యోగ జేఏసీ సమావేశం



**హైదరాబాద్,జూన్4:** తెలంగాణ ఉద్యోగ జేఏసీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు అధికారుల కమిటీ సభ్యులూ పలుమార్లు సమావేశాలను నిర్వహించారు. సమస్యలు వినడమే తప్ప అవి పరిష్కారం కావడం లేదు. తాజాగా బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి, మంత్రివర్గ ఉపసంఘం చైర్మెన్ భట్టి విక్రమార్క నేతృత్వంలో ఉద్యోగ జేఏసీతో సమావేశాన్ని నిర్వహించారు. సుమారు రెండుగంటలపాటు సమస్యలపై మళ్లీ చర్చించారు. ఉద్యోగ జేఏసీ నాయకులు మరోసారి సమస్యల గురించి వివరించారు. కానీ మంత్రివర్గ ఉపసంఘం సమస్యలకు సంబంధించి ఎలాంటి హామీ ఇవ్వకపోవడం గమనార్హం. రాష్ట్రంలో ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో ఎన్ని డీఏలను ప్రభుత్వం ప్రకటిస్తుందో స్పష్టమైన హామీ ఇవ్వలేదు. ఉద్యోగులు, ఉపా ధ్యాయులు, పెన్షనర్లకు సుమారు రూ.11 వేల కోట్లు

వివరాలు 2లో

## బెంగళూరు ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి



వివరాలు 2లో

# విజయోత్సాహంలో ఘోర విషాదం

☛ఆర్‌సిబి విజయోత్సవ సభలో అపశృతి ☛చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట ☛ఘటనలో పదిమంది మృతి....50మందికి గాయాలు ☛భారీగా తరలివచ్చిన అభిమానులతో స్టేడియం వద్ద తోపులాట ☛కంట్రోల్ చేయలేక చేతులెత్తేసిన బెంగళూరు పోలీసులు ☛బెంగుళూరు చేరుకున్న ఆర్‌సిబి జట్టుకు డిప్యూటీ సిఎం స్వాగతం







**బెంగళూరు,జూన్ 04:** బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం దగ్గర అపశ్రుతి చోటు చేసుకుంది. ఆర్‌సిబి విజ యోత్సాహంలో విషాదం చోటు చేసుకుంది. క్రికెటర్ల విజయోత్సవాతన్ని కళ్లారాచూడాలని తరలివచ్చిన అభిమానుల తోపులాట తొక్కిసలాటకు దారితీసింది. ఈ క్రమంలో పది మంది మృత్యువాతపడ్డారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత కప్పు సాధించిన ఆనందంలో అభిమానులు భారీగా చిన్నస్వామి స్టేడియం వద్దకు చేరుకున్నారు. దీంతో అక్కడ భారీగా తొక్కిసలాట జరిగింది. చిన్నస్వామి స్టేడియం లోపలికి అభిమానులు తోసుకెళ్లేందుకు ప్రయత్నించారు. బారికేడ్లు దూకి స్టేడియ ంలోకి వెళ్లేందుకు అభిమానులు ప్రయత్ని ంచారు. భారీ సంఖ్యలో వచ్చిన అభిమా నులను పోలీసులు నియంత్రించలేక

వివరాలు 2లో

## ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ

# ఆందోళన

☛కంపెనీ కార్లు, టెంట్లు దగ్ధం చేసిన రైతులు ☛గద్వాల జిల్లా ధన్వాడలో తీవ్ర ఉద్రిక్తత



**జోగులాంబ గద్వాల,జూన్4:** ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ.. ప్రజలు ఆందోళనకు దిగడంతో గద్వాల జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళన చేపట్టారు. గుట్టుచప్పుడు కాకుండా పనులు ప్రారంభించేందుకు కంపెనీ ప్రయత్నించ డంతో మళ్లీ రైతులు ఆందోళన బాటపట్టారు. ఈ క్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు ఫ్యాక్టరీ వ్యతిరేక ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే ఫ్యాక్టరీ పనులను అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గాయత్రి ఇథనాల్

వివరాలు 2లో



## రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు

☛కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారు
☛ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్,జూన్4:** మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ఎంఎల్ సి కవిత ప్రశ్నించారు. ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని

వివరాలు 2లో

## నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

☛మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణం
☛లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన పొంగులేటి



**ఖమ్మం,జూన్4:** ఇందిరమ్మ ఇళ్లలో అర్హులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతలో భాగంగా అందజేస్తున్నామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, పేదవారి పట్ల ప్రేమ అభిమానాలు ఉన్నాయని తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణపురంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. పాలేరులో ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఆడబిడ్డ, తమ్ముడి కళ్లల్లో

వివరాలు 2లో



## తొక్కిసలాట దురదృష్టకర ఘటన

- కాంగ్రెస్ చేతకాని తనమే కారణం: కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ,జూన్4:** బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన చాలా దురదృష్టకరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ ఘటనకు పూర్తిగా కర్ణాటక ప్రభుత్వం, పోలీసుల వైఫల్యమే కారణమని మండిపడ్డారు. ఆర్సిబి విక్టరీ పరేడ్

వివరాలు 2లో

## ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై మంత్రి దామోదర ఆరా

- ఫుడ్ పాయిజనింగ్‌పై విచారణకు ఆదేశం



**హైదరాబాద్,జూన్4:** తెలంగాణ అవతరణ దినోత్సవం రోజు ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో చోటు-చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జూన్ 2న జరిగిన ఈ ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ స్పందించారు. మొత్తం 92 మంది రోగులు అస్వస్థతకు గురవగా, వారిలో 18 మందిని తీవ్రంగా ఉండటంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా సహా ఇతర ఆసుపత్రుల్లో ఏర్పాటు-చేసిన ఆరు వైద్య బృందాలు పర్యవేక్షిస్తున్నాయి. ఈ ఘటనపై మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ, ఫుడ్ పాయిజన్ కు కారణంగా ఆసుపత్రిలో అందించిన ఆహారమే అని ప్రాథమికంగా నిర్ధారణ అయినట్లు- వెల్లడించారు. అదనంగా అందించిన స్వీట్ కూడా అనారోగ్యానికి కారణమైనట్లు- అనుమానం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బాధితుల ఆరోగ్యం మెరుగవుతోందనీ, ప్రాణాలకు

వివరాలు 2లో

## 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కల సేకరణ

☛అప్పుడే కులగణన కూడా జరిగే అవకాశం ☛కేంద్ర అధికార వర్గాల వెల్లడి



**న్యూఢిల్లీ,జూన్4:** దేశవ్యాప్త జనగణ న ఎప్పుడు నిర్వహిస్తారోనన్న ఎదురుచూపులకు తెరపడను ంది. జనగణనపై కేంద్రం స్పష్టత ఇచ్చింది. ఈ మేరకు కేంద్రం సన్నద్ధమవుతోంది. 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కింపు జరగ నుందని కేంద్ర అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో పాటు కులగ ణన కూడా నిర్వహించ నున్నట్లు తెలిపాయి. హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, ఉత్తరఖండ్, లద్దాఖ్‌లతో పాటు- కేంద్ర పాలిత ప్రాంతాల్లో మాత్రం 2026 అక్టోబర్ ప్రారంభం లోనే లెక్కింపు మొదలుపెట్టే అవకాశం ఉందని పేర్కొన్నాయి. ఈ జనాభా గణన రెండు దశల్లో నిర్వహించనున్నారు. మహిళలు, పురుషుల లెక్కింపుతో పాటు కులం, ఉపకులాలను లెక్కించి జాబితా

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బెంగళూరు ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

● మృతుల కుటుంబాలకు 2లక్షల చొప్పున పరిహారం



న్యూఢిల్లీ, జూన్ 04: బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బెంగళూరులో జరిగిన దుర్ఘటన హృదయ విదారకమైన దని, ఈ కష్ట సమయంలో తమ ప్రియమైనవారిని కోల్పోయిన కుటుంబాల పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. దీంతోపాటు- మృతుల కుటుంబాలకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున పరిహారం ప్రకటించారు. బెంగళూరులో ఆర్సీబీ విజయోత్సవ ర్యాలీ వేడుకల్లో జరిగిన తొక్కిసలాట భయానక దృశ్యాల్ని మిగిల్చి ంది. ఈ ఘటనలో ఇప్పటివరకు 11 మంది మరణించారు. ఈ విషాదకర ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా స్పందించారు. మేము ఊహించలేని విధంగా జనాలు వచ్చారని సీఎం అన్నారు. స్టేడి యం సామర్థ్యం 35,000 మంది కాగా, అనూహ్యంగా రెండు నుంచి మూడు లక్షల మంది హాజరయ్యారని వెల్లడించారు.

## తొక్కిసలాట దురదృష్టకర ఘటన

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై స్పందించిన కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. స్టేడియం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు వస్తారని తెలిసి కూడా తగిన ఏర్పాట్లు- చేయకపోవడం దారుణమన్నారు. అభిమానులను నియంత్రించలేక పోయామని ఆ రాష్ట్ర సిఎం, డిప్యూటీ- సిఎం ప్రకటించడం వారి చేతకాని తనానికి నిదర్శనమని ఆయన విమర్శలు చేశారు. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మ శాంతించాలని కోరుకుంటు-న్నానని.. ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని కిషన్ రెడ్డి అన్నారు.

## 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కల సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించ నున్నారు. కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలోని 'రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా' పర్యవేక్షణలో జనాభా లెక్కలు నిర్వహిస్తారు. సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరి సారి 2011లో దీన్ని నిర్వహించారు. 2021 జనాభా లెక్కలకు సంబం ధించి 2020లోనే ఈ పక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఎప్పుడు నిర్వహిస్తారనే దాని పైనా స్పష్టత లేకుండా పోయింది. సరైన సమయంలో నిర్వహిస్తామని 2024లో ఓ సందర్భంలో కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. 16 ఏళ్ల తర్వాత తొలిసారి జనాభా గణన నిర్వహి ంచనున్నారు. ఇప్పటికే జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కిపైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు- తెలుస్తోంది.

## ఇంటర్ విద్యార్థులకు పుస్తాకాల పంపిణీ

● జూన్ రెండో వారానికి పంపిణీ పూర్తి

● ఇంటర్ బోర్డు ప్రకటన

/హైదరాబాద్, జూన్4: విద్యార్థులకు పుస్తకాల పంపిణీపై ఇంటర్ బోర్డు కీలక ప్రకటన చేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చదువుతున్న విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరానికి పాఠ్య పుస్తకాల ముద్రణ, పంపిణీ కార్యక్రమం ప్రారంభం అయిందని తెలిపింది. మొదటి సంవత్సర విద్యార్థులకు తెలుగు అకాడమీ ద్వారా పాఠ్య పుస్తకాల ముద్రణ పూర్తయిందని వెల్లడించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పుస్తకాల పంపిణీ ఇప్పటికే ప్రారంభం కాగా, జూన్ మొదటి వారంలో పంపిణీ పూర్తి అవుతుందని స్పష్టం చేసింది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పుస్తకాల ముద్రణ తుది దశలో ఉందని పేర్కొంది. జూన్ మొదటి వారంలోపుగా ముద్రణ పూర్తవుతుందని.. 2024-25 సంవత్సరానికి వినియో గించగా మిగిలిన పుస్తకాలను అవసరమైన చోట్ల పంపిణీ చేస్తున్నామని తెలిపింది. జూన్ మధ్య నాటికి 100 శాతం పుస్తకాల పంపిణీ పూర్తి చేస్తామని.. విద్యా ర్థులకు సకాలంలో పుస్తకాలు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేసింది. కాగా.. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ కాలేజీలు సోమవారం తెరుచుకోనున్నాయి. ఈ ఏడాది నుంచి విద్యా సంవత్సరం సమయాల్లో ఇంటర్ బోర్డు మార్పులు తీసుకొచ్చింది. ప్రతి సంవత్సరం జూన్ 1 నుంచి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుండగా ఈ ఏడాది ఏప్రిల్ 1నే ప్రారంభించారు. ఏప్రిల్ 1 నుంచి 23 వరకు తరగతులు

# హామీ ఏం రాలే..

(మొదటి పేజీ తరువాయి)

వివిధ రకాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని ఎలా విడుదల చేస్తారో, ఎప్పటిలోగా చెల్లిస్తారో ప్రకటించలేదు. 2023, జులై ఒకటి నుంచి పీఆర్సీ అమలు కావాలి. ఆ నివేదిక ఎప్పుడు వస్తుందో, ఎప్పటి నుంచి అమలు చేస్తారో స్పష్టంగా ప్రకటించలేదు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్)ను అమలు చేస్తామంటూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. దానిపైనా ఎలాంటి హామీ ఇవ్వలేదు. ఆర్థిక సమస్యలతోపాటు ఆర్థికేతర సమస్యల పరిష్కారంపైనా ప్రభుత్వం నుంచి హామీ రాలేదు. ఉద్యోగుల సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉందనీ, వాటిని గురువారం జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్న హామీని మాత్రమే భట్టి విక్రమార్క ఇవ్వడం గమనార్హం. దీంతో ఉద్యోగ సంఘాల నాయకులు కొంత అసంతృప్తికి గురయ్యారు. కనీసం డీఏల గురించైనా స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో ఈ సమావేశాన్ని నిర్వహించడంలో ఆంతర్యమేంటో అర్థం కాలేదంటూ వారు అసహనం వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం, అధికారుల కమిటీ, ఉద్యోగ జేఏసీ సమావేశాన్ని నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు, అధికారుల కమిటీ చైర్మెన్, రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్, సభ్యులు లోకేష్‌కుమార్, కృష్ణభాస్కర్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, జీఏడీ ముఖ్యకార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, ఉద్యోగ జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, కోచైర్మెన్లు చావ రవి, జి సదానందంగౌడ్, వంగ రవీందర్‌రెడ్డి, పి మధుసూదన్‌రెడ్డి, డిప్యూటీ సెక్రెటరీ జనరల్స్ పుల్గం దామోదర్‌రెడ్డి, ముజీబ్ హుస్సేనీ, ఎ సత్యనారాయణ, నాయకులు ఎ వెంకట్, కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణగౌడ్, బి శ్యామ్, కటకం రమేశ్, సిహెచ్ అనిల్‌కుమార్, తరాల జగదీశ్, కృష్ణయాదవ్, సి జగదీశ్, ఎండీ అబ్దుల్లా, మణిపాల్‌రెడ్డి, యాదగిరి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. **క్యాబినెట్‌లో నివేదిక సమర్పిస్తాం.. పరిష్కారం కనుగొంటాం : భట్టి** ఉద్యోగుల సమస్యల పరిష్కారం తమ బాధ్యత అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగుల సమస్యలపై గురువారం జరిగే మంత్రివర్గ సమావేశంలో నివేదికను సమర్పిస్తామనీ, పరిష్కారం కనుగొంటామని చెప్పారు. సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలనే మంత్రివర్గ ఉపసంఘం, అధికారుల కమిటీని సీఎం రేవంత్‌రెడ్డి నియమించారని గుర్తు చేశారు. సమస్యలపై అందరితో చర్చించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కొన్నేండ్లుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్ని ఒకేసారి చేయలేకపోయామని అన్నారు. ఎక్కువ కాలం వాటిని పెండింగ్‌లో ఉంచకుండా, పరిష్కారం చూపాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని వివరించారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములని చెప్పారు. ప్రజలకు చేయాల్సిన పనులు, అందించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆదాయం, వ్యయం వీటన్నింటితోపాటు ఉద్యోగ వ్యవస్థకు ఇవ్వాల్సినవి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తుందని వివరించారు. ఒకవైపు ప్రజలకు మరోవైపు ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా కలిసి కూర్చుని చర్చించుకుని ముందుకు పోవాలన్న ఆలోచనతోనే ఈ సమావేశాన్ని నిర్వహించామని అన్నారు. పదేండ్ల పాలనతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయనీ, అయినా ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలనీ, సమస్యలను పరిష్కరించాలన్న ఆలోచన లో భాగంగానే మొదటి తారీఖున జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు. వనరులు సమకూర్చుకుని ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం పడకుండా ముందుకుపోతు న్నామని వివరించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ఆర్థికపరమైన కసరత్తు చేస్తున్నామని అన్నారు. ఉద్యోగుల కుటుంబాల్లో పెండ్లీలు, ఆస్పత్రుల ఖర్చులకు సంబం ంచిన సమస్యలపై మంత్రివర్గ సహచరులతో అంతర్గతంగా పలుమార్లు చర్చించుకున్నామని వ్యాఖ్యానించారు. అధికారుల కమిటీ, ఆర్థిక శాఖ, ఇతర అధికారులతో చర్చించి ఒక నివేదికను రూపొందించి మంత్రివర్గ సమావేశంలో నివేదిస్తామని వివరించారు. **వయో పరిమితి పెంపు లేదు : ఉద్యోగ జేఏసీ** రాష్ట్రంలో ఉద్యోగుల వయో పరిమితి పెంపు లేదనీ, ప్రభుత్వంలో ఎక్కడా ఆ చర్చ జరగలేదని ఉద్యోగ జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మీడియాతో చెప్పారు. వయోపరిమితి పెంపును వ్యతిరేకిస్తున్నామని అన్నారు. 57 డిమాండ్లలో 12 ఆర్థికపరమైనవి, 45 ఆర్థికేతర సమస్యలున్నాయని వివరించారు. ప్రభుత్వంపై తమకు పూర్తి నమ్మకముందనీ, త్వరలో సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. గురువారం జరిగే మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని అన్నారు. ఒకవేళ సమస్యలను పరిష్కరించకుంటే కార్యాచరణ చేపడతామన్నారు. దశలవారీగా ఆందోళనలు చేపడతామని చెప్పారు. ఐదు డీఏలను ప్రకటించాలనీ, పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల బిల్లులు రూ.11 వేల కోట్లు చెల్లించాలనీ, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని కోరారు. సస్పెండ్ అయిన ఉద్యోగులను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని సూచించారు. ఏపీలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులకు తేవాలని అన్నారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఏడాది నుంచి సర్పంచ్‌ల్లేరనీ, ప్రత్యేక అధికారుల పాలన సాగుతున్నదనీ, నిధుల్లేక పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# విజయోత్సాహంలో ఘోర విషాదం

(మొదటి పేజీ తరువాయి)

పోయారు. దీంతో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పది మంది మృతి చెందారు. మరో ఆరుగురి పరిస్థితి విషమ ంగా ఉన్నట్టు సమా చారం. దాదాపు 50 మంది గాయాల పాల య్యారు.వారిని వివిధ అస్పత్రులకు తరలిం చారు. అభిమానులను నియంత్రిం చేందుకు చిన్నస్వామి స్టేడియం దగ్గర పోలీసులు లాఠీఛార్జ్ ప్రారంభించారు. స్టేడియం ఖాళీ చేయాలని అభిమానులకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా పెను విషాదం చోటు చేసుకుంది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్ లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. గేట్-2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందగా, 50 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవెరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటు-న్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.

# ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

కంపెనీకి చెందిన కార్లు, టెంట్లను రైతులు ధ్వంసం చేశారు. పరిశ్రమకు చెందిన -టె-ంట్లు-, కం-టైనర్ డబ్బాలకు రైతులు నిప్పు పెట్టారు.కంపెనీ నిర్మాణ పనులు చేయిస్తున్న కూలీలను రైతులు తరిమికొట్టారు. ఆందోళన చేస్తున్న రైతులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. రైతులు ఆందోళన చేపట్టనున్నారన్న సమాచారం ముందస్తుగా పోలీసులు సంఘటనా స్థలం పోలీసులు మోహరించినా.. రైతులు భారీ సంఖ్యలో ఉండడంతో వారిని పోలీసులు నిలువరించలేక పోయారు. కంపెనీకి చెందిన స్థలంలో ఉన్న వాహనాలను సైతం రైతులు ధ్వంసం చేశారు. మూడు నెలల కిందట కంపెనీ ఉండదని చెప్పిన యాజమాన్యం.. మళ్లీ పనులు మొదలుపెట్టేందుకు ఉపక్రమించ డంతో పది గ్రామాల రైతుల ఆందోళన చేపట్టారు. పెద్దధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను గుట్టు చప్పుడు కాకుండా కంపెనీ మళ్లీ ప్రారంభించింది. దాంతో మరోసారి రైతులు ఆందోళన చేపట్టారు. ఫ్యాక్టరీ వ్యతిరేక పోరుబాట పట్టడంతో మళ్లీ పెద్ద ధన్వాడ రణరం గంగా మారింది. కంపెనీ పనుల నేపథ్యంలో గ్రామ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పోరాట కమిటీ- సైతం సూచించింది. ఈ క్రమంలో మంగళవారం కీలక ప్రకటన సైతం విడుదల చేసింది. అర్ధరాత్రి ప్రజలంతా నిద్రలో ఉండగా.. దొంగల్లాగా ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం కం-టె-నర్లు, టిప్పర్లు, హిటాచీలను ప్రైవేటు సైన్యంతో పెద్దధన్వాడలోని నిర్మాణ స్థలంలోకి తీసుకువచ్చినట్లు కమిటీ- పేర్కొంది. గత ఆరునెలలుగా 12 గ్రామాల ప్రజెనై క్యాన్సర్ కారకాలు, విషాన్ని చిమ్మే పెట్టే ఫ్యాక్టరీని నిర్మించొద్దంటూ నిరసన నిరహార దీక్షలు కొనసాగించినట్లు- పేర్కొంది. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అలంపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి సంపత్ కుమార్ హామీతో దీక్షలు విరమించామని గుర్తు చేసింది. అర్ధరాత్రి దొంగ దెబ్బ తీస్తారని ఊహించలేదని పేర్కొంది. ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి, శాంతియుతంగా పోరాడుతున్న సమయంలో ప్రజలపై దాడి చేసేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దురుద్దేశంతో ప్రైవేట్ సైన్యాన్ని మోహరిస్తూ ఫ్యాక్టరీ యాజమాన్యం ఏం కోరుకుంటుందని.. ప్రజల సహనాన్ని పరీక్షించడం దేనికి సంకేతమని ప్రశ్నించింది.

# రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

నిరసిస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కవిత ప్రసంగించారు. కెసిఆర్ కి నోటీసులు ఇచ్చారంటే మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని, తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కెసిఆర్ గారు చేసిన తప్పా? అని దుయ్యబట్టారు.తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలబెట్టడం తప్పా? అని అడిగారు. కాళేశ్వరం కమిషన్ కాదు అని అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ అని కవిత విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ లో ధర్నాను ఆపితే ప్రతి జిల్లాలోని గల్లీ గల్లీ తిరుగుతామని హెచ్చరించారు. కాళేశ్వరం అంటే 21 పంప్ హౌజులు, 15 రిజర్వాయర్లు, 200 కిలో మీటర్ల, 1500 కిలో మీటర్ల పైచిలుకు కాలువలు ఉన్నాయని వివరించారు. కాళేశ్వరం ఎత్తిపోసిన మట్టితో 300 పిరమిడ్లు నిర్మించవచ్చన్నారు. కాళేశ్వరంలో ఉపయోగించిన స్టీలుతో వంద యాపిల్ టవర్లు నిర్మించవచ్చని కవిత తెలియజేశారు. ఎంఎల్‌సి కవిత, జాగృతి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఆనందాన్ని చూస్తుంటే భావోద్వేగానికి లోనవుతున్నామని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే మంచి పనిచేస్తే వారి నుంచి వచ్చే స్పందన గొప్పగా ఉంటు-ందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నామని వెల్లడించారు. పది సంవత్సరాల్లో మాజీ సీఎం కేసీఆర్‌కి రేషన్ కార్డులు కూడా ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేదని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 19 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులో జమచేశామని ప్రకటించారు. ధనిక తెలంగాణ రాష్ట్రాన్నిగత కేసీఆర్ ప్రభుత్వంలో అప్పుల్లోకి నెట్టారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ధనిక రాష్ట్రంలో రూ.8 లక్షల 19 వేల కోట్ల అప్పు చేసి పోతే.. ప్రతి నెల రూ.6,500 కోట్ల వడ్డీని తమ ప్రభుత్వం కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల మాదిరిగా పేదోళ్ల గురించి మొసలి కన్నీరుని ఇందిరమ్మ ప్రభుత్వం కార్చబోదని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. ఊకదంపుడు ఉపన్యాసాలు, కాలయాపన చేసే కబుర్లు చెపితే ప్రజలు నమ్మరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఆయన కుటు-ంబ సభ్యులు కట్టు-కున్న ప్యాలెస్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు నివసించే బంగ్లాల మీద పెట్టిన ఖర్చు, శ్రద్ధ పేదవారి ఇంటి మీద ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గత కేసీఆర్

# ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై మంత్రి దామోదర ఆరా

(మొదటి పేజీ తరువాయి)

ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. వారు రెండు రోజుల్లో పూర్తిగా కోలుకుంటారని చెప్పారు. ఈ ఘటనకు కారణమైన డైయట్‌ను పర్యవేక్షించే కాంట్రాక్టర్ పనితీరు సంతృప్తి కరంగా లేనందున అతని కాంట్రాక్టును రద్దు చేసినట్టు- మంత్రి తెలిపారు. ఇదే సమయంలో ఘటనపై సమగ్ర విచారణ కోసం ఒక ప్రత్యేక కమిటీని నియమిం చామని, కమిటీ నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఇక ఫుడ్ పాయిజన్ కారణంగా మరణించిన వ్యక్తి కరణ్‌కు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నట్లు- మంత్రి పేర్కొన్నారు. కరోనా వ్యాప్తి కోణంలో ఈ ఘటనపై ఆందోళన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో కలుషితాహారం ఘటనలో మంగళవారం ఒక రోగి మృతి చెందడంతో పాటు- 70 మంది అస్వస్థతకు గురయ్యారు. బుధవారం కూడా పలువురు రోగులు డయేరియా లక్షణాలతో బాధపడుతున్నారు. వీరిలో 18 మందిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కలుషితాహార ఘటనపై ఎర్రగడ్డ ఆసుపత్రిలో డీఎంఈ, డీఎంహెచ్‌వో, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నారు. తాగునీరు కలుషితమైందా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనకు కారణాలు తెలుసుకునేందుకు నమూనాలను పరీక్షలకు పంపారు.

# మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డి మృతి



/హైదరాబాద్,జూన్4: మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి కన్నుమూశారు. గుండెపోటుతో బుధవారం తుదిశ్వాస విడిచినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. గురువారం శామీర్‌పేటలో రంగారెడ్డి అంత్యక్రియ నిర్వహి ంచ నున్నారు. మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డికి ఆయన సన్నిహి తులు గాఉండేవారు.కాంగ్రెస్ పార్టీనుంచిఒకసారిఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు.

# సమాజంలో న్యాయవాద వృత్తికి ప్రత్యేక స్థానం ఉంది

### మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**శంకర్పల్లి :** సమాజంలో న్యాయవాద వృత్తికి ప్రత్యేక స్థానం ఉందని,ఆ దిశగా న్యాయం కోసం పరితపిస్తూ ముందుకెళ్లటం అభినందనీయమని మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాడు శంకర్ పల్లి లో సీనియర్ న్యాయవాది ఉపేందర్ రెడ్డి, జీతేందర్ రెడ్డి లు ఏర్పాటు చేసిన నూతన 'యూ జె'లా ఛాంబర్ ని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయ సేవలు అందేలా చొరవ చూపాలన్నరు. సమాజంలో న్యాయవాద వృత్తికి ఎంతో గౌరవం ఉందని అటు కక్షిదారునికి, ఇటు న్యాయ మూర్తులకు మధ్య ఉంటూ న్యాయం కోసం పనిచేయటం గొప్ప



విషయం అన్నారు. ఈ ప్రాంతంలో సీనియర్ లాయర్ గా ఉపేందర్ రెడ్డి అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవని, మరింతగా రాణించి పెరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ ఉపేందర్ రెడ్డి సోదరులను అభినందించారు. యువ న్యాయవాదిగా ఉపేందర్ రెడ్డి, జీతేందర్ రెడ్డి లకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ క్రిష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు మహేందర్ రెడ్డి, శారద, మాజీ జడ్పీటీసీ కె నారాయణ, మాజీ ఎంపీపీ నర్సింలు, మాజీ మార్కెట్ చైర్మన్లు ప్రకాష్ గుప్తా, మానిక్ రెడ్డి,పాపారావు, జిల్లా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు ఎం డి సలీమ్ పాషా, మాజీ సర్పంచ్ లు వెంకట్ రెడ్డి, శ్రీధర్, సురేష్, నరసింహా రెడ్డి, మానిక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్, పాండురంగ రెడ్డి, బాల కృష్ణ, ముకుంద రెడ్డి, కృష్ణ రెడ్డి, చేవెళ్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# మేడ్చల్ రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ వరమా శాపమా



### 6 సంవత్సరాలు గడుస్తున్న పూర్తికాని అండర్ బ్రిడ్జ్ పనులు బస్సు సౌకర్యం లేక నాలుగు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు

**మేడ్చల్** మేడ్చల్ మున్సిపాలిటీ లోని మేడ్చల్ రైల్వే అండర్ బ్రిడ్జి పనుల మొదలుపెట్టి ఇప్పటికి ఆరు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ రవాణా సౌకర్యం పూర్తిగా నిలిచిపోయింది రైల్వే బ్రిడ్జి పనుల వేగవంతంగా జరగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా స్కూల్ కి వెళ్లే వాళ్ళు కాలేజీకి వెళ్లే వాళ్ళు విద్యార్థిని విద్యార్థులు బస్సు మార్గాన్ని నమ్ముకుని ప్రయాణించే సామాన్యులు ఈ అండర్ బ్రిడ్జి పనులు పూర్తి కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రజల ఇబ్బందుల దృశ్య ఈరోజు మేడ్చల్ డిపో అసిస్టెంట్ మేనేజర్ రామారావుకి వినతి పత్రం అందజేసిన మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి డిపో మేనేజర్ రామారావు స్పందించి మేడ్చల్ రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణ పనులు పూర్తి అవ్వగానే బస్సు సౌకర్యం గత ముందు ఎన్ని బస్సులు ఉన్నాయో అదేవిధంగా యధావిధిగా ప్రారంభిస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమణారెడ్డి సుదర్శన్ రెడ్డి రఘుపతి రెడ్డి చంద్రయ్య గౌడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించిన కమిషనర్ నాగిరెడ్డి

### మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ

**మేడ్చల్ :** మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులతో కలిసి ముందస్తు సమావేశం నిర్వహించడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్నటువంటి ప్రతిష్టాత్మక కార్యక్రమం ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకే అనే నినాదంతో అర్హులైన ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇల్లు కట్టుకొని సొంతింటి కలని సాకారం చేసుకోవాలని మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ బట్టు నాగిరెడ్డి ఇందిరమ్మ లబ్ధిదారులకు వివరించడం జరిగింది ఇప్పుడు వచ్చిన వాళ్లే కాకుండా నెక్స్ట్ లిస్టులో వచ్చే ప్రతి ఒక్కరు కూడా ఇందిరమ్మ ఇల్లు కట్టుకొని సంతోషంగా ఉండాలని ఆయన



పేర్కొన్నారు లబ్ధిదారులు ఏమైనా సమస్యలు ఉంటే కమిషనర్ నాగిరెడ్డి ని కలిసి తమ సమస్యలు చెప్పుకోవాలని తక్షణమే దానికి సంబంధించిన సమస్యలు పరిష్కరిస్తారని ఆయన చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వేముల శ్రీనివాస్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నరసింహారెడ్డి,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ఎస్యుఐ అధ్యక్షులు గుండా శ్రీధర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కనకాల నాగభూషణం గోమారం బాల్రెడ్డి నడికొప్పు రంజిత్ గార్దాస్ నరేందర్ కాలేరు శ్రీకాంత్ రఘుపతి రెడ్డి చంద్రయ్య గౌడ్ అనిల్ కుమార్ పత్తి శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మున్సిపల్ సిబ్బంది హౌసింగ్ కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ద్వితీయ వార్షికోత్సవం సిద్ధమైన

### శంకర్పల్లి అయ్యప్ప స్వామి ఆలయం

**శంకర్పల్లి** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం నుంచి ఆదివారం వరకు నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప సేవా సమితి సభ్యులు తెలిపారు. తపోవనం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సద్గురు సచ్చిదానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. మొదటిరోజు జూన్ 6 శుక్రవారం గణపతి పూజ, పుణ్యహవచనం, అఖండ దీపారాధన, పంచగవ్య మేలణం, రక్షాబంధనం, అంకురార్పణం, ధ్వజారోహణం, గౌరీ పూజ, సర్వతోభద్ర మండల వాస్తు యోగిని నవగ్రహ క్షేత్రపా లక దేవతారాధన, రాకమచర్ల భజన మండలి భజన, తీర్థ ప్రసాదం, అన్నదానం జరుగుతాయి. రెండవ రోజు జూన్ 7 శనివారం రోజు న గణపతి పూజ, అవాహిత దేవతారాధన, అగ్నిమధనం, రుద్రహెూమం, పురుషసూక్త, శ్రీ సూక్త, మూలమంత్ర హెూమాలు, శతకలశస్థాపన, చతుర్వేద పఠనం, సాయంత్రం 4 గంటలకు హనుమాన్ దేవాలయం నుంచి అయ్యప్ప దేవాలయం



వరకు విగ్రహ ఊరేగింపు నిర్వహి స్తారు. మూడవరోజు జూన్ 8 ఆదివారం రోజు న గణపతి పూజ, అవాహిత దేవతా హెూమాలు, శత కలశాభిషేకం, పూర్ణాహుతి, చక్రతీర్థం, కలశ ఉద్వాసనం, తీర్థ ప్రసాదం, అన్నదానం, సాయంత్రం 5:30 గంటలకు దివ్యపదు నెట్టాంబడి పూజ, శ్రీ విపంచిశర్మ సంగీత విభావరి ఉంటాయాని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ సాత ఆత్మలింగం, జూలకంటి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాదం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించున్నట్టు తెలిపారు

# బిఆర్ఎస్ యువ నాయకుడు పొన్నాల శ్రీనివాసరెడ్డి ఇంటికి తేనేటి విందుకు హాజరైన



### - మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు
### - 109 భూ బాధితులకు అండగా ఉంటానని హామీ



**గుమ్మడిదల,** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ యువ నాయకుడు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి తమ్ముడు మధుసూదన్ రెడ్డి వివాహం సందర్భంగా నిర్వహించిన తేనేటి విందుకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గుమ్మడిదల సర్వే నెంబర్ 109 భూముల బాధితులు హరీష్ రావును కలిసి తమ సమస్యలు వినిపించారు. దీనిపై స్పందించిన హరీష్ రావు, భూ సమస్య పరిష్కారానికి తన పూర్తి సహకారం అందిస్తానని, బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ వేడుకలునర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, వెంకటేశం గౌడ్, నరసింహారెడ్డి, నరేందర్ రెడ్డి, కుమార్ గౌడ్, రాజశేఖర్, వెంకటేష్, మొగులయ్య, మంద భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, మల్లేష్ గౌడ్, సత్తయ్య, సత్యనారాయణ, సూర్యనారాయణ, బాల్ రెడ్డి, మహేష్, జైపాల్ రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టం 2009 అమలు చేయాలని దామరచర్ల మండల తాసిల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి

### తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ధీరావత్ శ్రీను నాయక్...

**దామరచర్ల :04 జూన్ ( న్యూస్ : 9 )** ప్రైవేట్ మరియు కార్పొరేటు పాఠశాలలో ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఉచితంగా 25 శాతం సీట్లను విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ధీరావత్ శీను నాయక్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. అలాగే బుధవారం నల్లగొండ జిల్లా దామరచర్ల మండల తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధీరావత్ శీను నాయక్ మాట్లాడుతూ 93వ,రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగంలో చేర్చిన ఆర్టికల్15(5) ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రిజర్వేషన్ అమలు చేయాలని స్పష్టమైన



మార్గదర్శకాలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్దిష్టమైన తగిన చర్యలు లేకపోవడం వలన దళిత గిరిజన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈ సందర్భంగా అన్నారు.ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలు ప్రభుత్వాల నుంచి అనుమతి పొంది ప్రజల యొక్క వనరులను ఉపయోగించుకుని ధనార్జన ధ్యేయంగా కోట్లాది రూపాయల లాభాలను గడుస్తున్నాయేతప్పా సమాజ అభివృద్ధికి మాత్రం శూన్యమని సమాజశ్రేయసు కొరకు దాఖలాలు ఎక్కడ కనబడం లేదని అన్నారు. జార?ండ్,మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ఈ చట్టం ద్వారా అమలు జరుగుతున్నా మన రాష్ట్రంలో మాత్రం ఎక్కడ అమలైన దాఖలాలు కనపడడం లేదని కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు,లేని పక్షంలో పేద ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు,విద్యార్థి సంఘాలతో పాటుగా వివిధ కుల సంఘాల నాయకులతో నాయకులతో పెద్ద ఎత్తున చైతన్యం కార్యక్రమాలు తీసుకొని చట్టాన్ని అమలు అయ్యేంతవరకు మా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, తరుణ్,లక్ష్మణ్,రమేష్,సైదా తోపాటుగా పాల్గొనడం జరిగింది.

# ఆత్మహత్య చేసుకున్న సర్దార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**కూకట్ పల్లీ జూన్ 3**
బోరబండ డివిజన్ బీర్ ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్దార్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సందర్భంగా వారి కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించిన కూకట్ పల్లీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని. భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనితీరు ఉందని తాను కట్టుకున్న చిన్న ఇల్లును కూడా కూల్చేసి నానారకాలుగా ఇబ్బంది పెట్టడం వల్ల తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న సర్దార్. ఇప్పుడు వారి కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పే రోజు త్వరలోనే ఉందని.. దయచేసి ఎవరూ



కూడా ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని ధైర్యంగా ఉండాలని ప్రజలకు సూచించారు.. బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఏనాడు కూడా ప్రజల్ని ఇబ్బంది పెట్టిన దాఖలాలు లేవని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో భయపడవద్దని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమములో మేడ్చల్ మైనారిటీ సెల్ అధ్యక్షులు యండి గౌసుద్దీన్, సత్యం, ఐలయ్య, వీరారెడ్డి, అబ్దుల్ రహీమ్, నూర్, అమీద్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధికి ఎంపీ వంశీకృష్ణ కృషి

**కూకట్ పల్లీ జూన్ 3**
బోరబండ డివిజన్ బీర్ ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్దార్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సందర్భంగా వారి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించిన కూకట్ పల్లీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని. భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనితీరు ఉందని తాను కట్టుకున్న చిన్న ఇల్లును కూడా కూల్చేసి నానారకాలుగా ఇబ్బంది



పెట్టడం వల్ల తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న సర్దార్. ఇప్పుడు వారి కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పే రోజు త్వరలోనే ఉందని.. దయచేసి ఎవరూ కూడా ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని ధైర్యంగా ఉండాలని ప్రజలకు సూచించారు.. బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఏనాడు కూడా ప్రజల్ని ఇబ్బంది పెట్టిన దాఖలాలు లేవని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో భయపడవద్దని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమములో మేడ్చల్ మైనారిటీ సెల్ అధ్యక్షులు యండి గౌసుద్దీన్, సత్యం, ఐలయ్య, వీరారెడ్డి, అబ్దుల్ రహీమ్, నూర్, అమీద్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పాలనలో పేదలకు రక్షణ లేదు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**ఎర్రగడ్డ, జూన్ 4 :** రాక్షసుల మాదిరి ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పే రోజు త్వరలోనే వస్తుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బోరబండలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సర్దార్ కుటుంబాన్ని బుధవారం ఆయన పరామర్శించారు. మైనార్టీ సెల్ అధ్యక్షుడు గౌసుద్దీన్‌తో కలిసి కృష్ణారావు సర్దార్ కుటుంబానికి ధైర్యం చెప్పారు. పార్టీకి సర్దార్ చేసిన సేవలను బీఆర్ఎస్ ఎన్నటికీ మర్చిపోదని పేర్కొన్నారు. అదే విధంగా సర్దార్ కుటుంబానికి అన్యాయం చేసిన వాళ్ళను వదిలి పెట్టె ప్రసక్తి లేదని కృష్ణారావు స్పష్టం చేశారు.అరెస్టు చేయని పోలీసులు..సర్దార్ ఆత్మహత్య వెనుక బోరబండ డివిజన్ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ వేధింపులు ప్రధాన కారణమని..



కానీ బాబాను పోలీసులు ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదు.. పైగా ఆయన ఇంటి చుట్టూ బారికేడ్లు, పోలీసు భద్రత ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే మాధవరం. అధికారాన్ని అడ్డం పెట్టుకుని బల్దియా అధికారులతో బీఆర్ఎస్ నాయకుల ఇండ్లను కూల్చేయించటం కాంగ్రెస్ నాయకులు పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. 50 గజాల్లో పేద వాడు ఇల్లు కడుతుంటే బల్దియా అధికారులు అక్కడ వాలుతున్నారు.. అదే అయ్యప్ప సొసైటీలో 10-15 ఫ్లోర్‌లను అనుమతి లేకుండా నిర్మిస్తుంటే అధికారులకు కనపడదు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. అత్యుత్సాహం ప్రదర్శించే అధికారులు అప్పుడు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కృష్ణారావు వెంట గౌసుద్దీన్‌తో పాటు సత్యం, ఐలయ్య, వీరారెడ్డి, అబ్దుల్ రహీమ్, నూర్, హమీద్, రఫీక్ తదితరులు ఉన్నారు.

# పశు వైద్యశాలలో పశు సంవర్ధక శాఖ సంచాలకులు ఆకస్మిక తనిఖీలు

**సుల్తాన్ బజార్, జూన్ 4 :** పశు వైద్యానికి అవసరమయ్యే మందుల కొరత రానివ్వకుండా, ఉన్న మందులను సక్రమంగా వినియోగించుకోవాలని తెలంగాణ పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ బి గోపి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం యాచారం పశు వైద్యశాలను రంగారెడ్డి జిల్లా పశు వైద్యాధికారి డా. బాబు భేరితో కలిసి ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా



ఆయన పశు వైద్యశాలలో ఉన్నటువంటి మందులను పరిశీలించడంతో పాటు రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పశు వైద్యానికి అవసరమైన మందుల కొరత రాకుండా, ఉన్నటువంటి మందులను సక్రమంగా వినియోగించుకోవాలని ఆదేశించారు. కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి పశు అభివృద్ధికి కృషి చేయవలసిందిగా ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న పశు వైద్య సిబ్బంది అందరూ సమయానికి వచ్చి తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని లేనిచో వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జేడీ (జగదీష్ కుసుమ) చిరకాల వాంఛ మల్లంపల్లి మండలం

**మంత్రి సీతక్క నీ కలిసిన కుసుమ జగదీష్ సతీమణి రమదేవి**



**ములుగు ప్రతినిధి జూన్ 04** ములుగు జిల్లా నూతన మల్లంపల్లి మండలానికి మాజీ జెడ్పీ చైర్మన్ దివంగత నేత కుసుమ జగదీష్ కృషి గుర్తింపుగా జేడీ మల్లంపల్లి మండలంగా ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ ,స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ను కుసుమ రమాదేవి మర్యాద పూర్వకం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శాలువతో సన్మానించారు.కుసుమ జగదీష్ తల్లిదండ్రులను ఆదినారాయణ సులోచన నిన్నటి రోజున మంత్రి సీతక్క ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా దివంగత నేత కుసుమ జగదీష్ సతీమణి రమాదేవి మాట్లాడుతూ...మాజీ జెడ్పీ చైర్మన్ దివంగత నేత కుసుమ జగదీష్ ఉన్న ఊరు కన్నతల్లి లాంటింది అని చెప్పే వారు.మల్లంపల్లి మండలం కోసం ఎన్నో ప్రయత్నాలు చేశారు.వారు మన మధ్యలో లేకపోయినా మంత్రి సీతక్క వారి సేవలను గుర్తించి జేడీ మల్లంపల్లి అని నామకరణం చేయడం సీతక్క గొప్ప హృదయాన్ని బట్టి సంతోషి స్తున్నాను వారికి మా కుటుంబం తరుపున కృత్జ్ఞతలు తెలిపారు.రాజకీయాలు పక్కన పెట్టి ప్రజల కొరకు ఆలోచన చేసే నేత మన సీతక్క అని మరొక్క మారు ఈ నిర్ణయం ద్వారా మనకు అర్థం అవుతుంది అన్నారు.జేడీ మల్లంపల్లి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు .నూతన మల్లంపల్లి మండలం అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు.కుసుమ జగదీష్ కుమారు డు కుసుమ వెంకట సత్య దేవ్ , కుమార్తె కుసుమ హరిచందన, కుటుంబ సభ్యులు ఉన్నారు.

# మేడారం అడవుల్లో కొనసాగుతున్న ప్లాస్టిక్ నిర్మూలన

**ఏటూరునాగారం అభయారణ్యంలో గత రెండు రోజులుగా ప్లాస్టిక్ సేకరణ.**
**ఫారెస్ట్ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్.**





**ములుగు ప్రతినిధి జూన్ 04** ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 సందర్భంగా, ఏటూర్ నాగారం రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ మేడారం అడవుల్లో ప్లాస్టిక్ నివారణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి మాట్లాడుతూ,అడవుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను, విసిరివేయవద్దని సూచించారు.బుధవారం టన్నుల కొద్ది ప్లాస్టిక్ చెత్త,నివారణ చర్యలను కొనసాగిస్తూ,ఆటవీ శాఖ 80 మంది,సిబ్బంది, గురువారం జరగబోయే ప్రపంచ పర్యావరణదినోత్సవానికి,స్వచ్ఛదనం..ఆటవీ పచ్చదనం అనేలా చర్యలు తీసుకుంటామని,ప్లాస్టిక్ నిషేధించెందుకు,కఠిన నిబంధనలు అమలు చేస్తున్నామని,అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, బెస్ క్యాంప్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప రిజర్వాయర్‌లోని ఇంటెక్‌వెల్

**పాలంపేటలోని నీటి శుద్ధి కర్మాగారాన్ని సందర్శన**
**పాలంపేట ,వెంకటాపూర్ గ్రామాల్లో కేంద్ర బృందం పర్యటన**
**జెజెఎం కేంద్ర నోడల్ అధికారి ప్రీతుల్ కుమార్**



**వెంకటాపూర్ ప్రతినిధి జూన్ 04** రామప్ప రిజర్వాయర్ లోని ఇంటెక్‌వెల్ పాలంపేటలోని నీటి శుద్ధి కర్మాగారాన్ని బుధవారం జెజెఎం కేంద్ర నోడల్ అధికారి ప్రీతుల్ కుమార్ సందర్శించారు. ప్లాంట్‌లో జరుగుతున్న శుద్ధి ప్రక్రియలు నివాస ప్రాంతాలకు శుద్ధి చేసిన తాగునీటిని సరఫరా చేయడంపై నోడల్ అధికారి సంతృప్తి వ్యక్తం చేశారు.వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామం వెంకటాపూర్ గ్రామాల్లో కేంద్ర బృందం పర్యటన పర్యటించారు.పాలంపేట గ్రామంలో నీటి శుద్ధి కర్మాగారం, రామప్ప ఇంటెక్ వెల్, కమ్యూనిటీ టాయిలెట్లు, ఉద్యానవన తోటలను పరిశీలించారు.వెంకటాపూర్ గ్రామంలో వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలను పరిశీలించారు. వారి వెంట వెంకటాపూర్ ఎంపీడీవో మూడు రాజు ఈజీఎస్ ఏపీవో నారగాని సునీత, పిసి జనగాం సురేష్, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయం ను సందర్శించిన కేంద్ర మంత్రిత్వ శాఖ, ఐ అండ్ బి, జాయింట్ సెక్రటరీ ప్రీథుల్ కుమార్



**ములుగు ప్రతినిధి జూన్ 04** మండలం లోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని బుధవారం కేంద్ర మంత్రిత్వ శాఖ, ఐ అండ్ బి, జాయింట్ సెక్రటరీ ప్రీథుల్ కుమార్ సందర్శించారు. వారికి ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్ లు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టత, చరిత్రను టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ వివరించారు వారి వెంట డిపివో దేవరాజ్, ఇరిగేషన్ డీఈ రవిందర్, ఆర్ డబ్లు ఎస్ ఎస్ ఈ మల్లేశం, ఇరిగేషన్ ఏఈ జయంతి, ఎంపిడివో రాజు, తదితరులు ఉన్నారుద

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, కుటుంబానికి కొండంత ధీమా

**వరంగల్ డివిజనల్ మేనేజర్ బండి వినయ్,**



**ములుగు ప్రతినిధి జూన్ 04** శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకోవడం వల్ల కుటుంబానికి కొండంత ధీమ ఉంటుందని డివిజనల్ మేనేజర్ బండి వినయ్ అన్నారు. బుధవారం ములుగు జిల్లా నల్లగుంట గ్రామానికి చెందిన పెట్టెం తిరుపతి మూడు నెలల క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో 16,352 రూపాయల పాలసీ కట్టాడు, ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించడంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు వారి యొక్క భార్య నామిని పెట్టెం పద్మ కి 3 లక్షల 5000 వేల రూపాయల చెక్కును మేనేజర్ కోసాని ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబం పాలసీలను కలిగి ఉండడంతో కుటుంబ సభ్యులకు అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు కుటుంబానికి భరోసాను కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటర్స్ భూక్యా సురేష్ , కుందారపు మధుకర్, పాలాది మహేశ్వరి, డివో జరుపుల రాజు, అన్నం నారాయణ, బయ్య కుమార్, పోరిక రజిత, బెల్లం కవిత,ఆలోతు కిషన్,అజ్మీర్ అశోక్, సేల్స్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 5వ స్టాండర్డ్ డైజేషన్ అనుసరించి కమిటీ సమావేశం

**5వ స్టాండర్డ్ డైజేషన్ అనుసరించి కమిటీ సమావేశం స్థలం రిషికేస్ డెహ్రాడూన్ ఉత్తరాంచల్ (ఉత్తరఖండ్) రాష్ట్రం, సమావేశంలో బొగ్గు గని కార్మికుల సమస్యల పైన సుదీర్ఘంగా చర్చించి పలు ఆమోదయోగ్యమైన అంశాలను ఆమోదించిన కోలిండియా యాజమాన్యం. యాదగిరి సత్తయ్య మీడియా ప్రతినిధి మరియు స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులుద**



**4న్యూస్ నైన్ గోదావరిఖని న్యూస్** 1. సంస్థ నుండి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సెటిలింగ్ అలవెన్స్ రూ.12000 నుండి రూ.20000 వేల వరకు చెల్లించడానికి అంగీకరించిన యాజమాన్యం.2. మెడికల్ అటెండెన్స్ రూల్స్ నియమ నిబంధనలను సవరించి తద్వారా అనారోగ్యంగా ఉన్న కార్మికుని హైయర్ సెంటర్ రిఫరల్ చేసినచో అటెండెంట్ (సహాయకుడు)కి కూడా ట్రాన్స్ పోర్ట్ అలవెన్స్, ప్రయాణభత్యము చెల్లించడానికి అంగీకారం కుదిరింది.3. మజ్దూర్ అనే డెసిగ్నేషన్ ఉన్న, జాబ్ డిస్క్రిప్షన్ నా మెన్ క్లాచర్ లో అసిస్టెంట్ అనే డెసిగ్నేషన్, ఉదాహరణకు కోల్ షాంప్లింగ్ మజ్దూర్, స్టోర్ ఇష్యూ మజ్దూర్, సర్వే మజ్దూర్ డెసిగ్నేషన్ మారుస్తూ అసిస్టెంట్ గా ఆదేశాలు జారీ చేయుటకు ఒప్పందం కుదిరింది.4. బొగ్గు గనులు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులు, డిపార్ట్ మెంట్ లలో రాపిడ్ గ్రావిటీ ఫిల్టరేషన్ ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించుటకు ఒప్పందం కుదిరింది.5. వినికిడి (చేవిటి, %ణదీనూ%) లోపంతో బాధపడుతున్న ఉద్యోగికి రూ.40వేలు చెల్లించడానికి ఒప్పందం కుదిరింది.6. బొగ్గు గనులలో యూనియన్ ద్వారా నామినేట్ చేయబడిన మహిళా ప్రతినిధిని మహిళా సాధికారికత కమిటీకి నామినేట్ చేయాలని బంధం కుదిరింది. 7. భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులు, డిపార్ట్ మెంట్ లలో పనిచేయుచున్న కార్మికులకు, మహిళా కార్మికులకు మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఒప్పందం కుదిరింది.8. నేషనల్ కోల్ వేజ్ అగ్రిమెంట్ కేటగిరి-%×% నుండి కేటగిరి. కార్మికులకు ఎంపికకు బదులు పదోన్నతి ప్రయోజనాలు కల్పించాలని చేసిన డిమాండ్ మేరకు త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం. 9. సర్వీస్ లింకుడ్ ప్రమోషన్ గడువు తేదీ నుండి అండర్ గ్రౌండ్ కార్మికులకు 7సంవత్సరాలు, సర్ఫేస్ కార్మికులకు 8సంవత్సరాలు పదోన్నతి కల్పించడం కాలపరిమితిపై తదుపరి సమావేశంలో నిర్ణయం తీసుకుందామని తెలిపినారు. 10. సంస్థలో పనిచేస్తున్న ఫోర్ మెన్ లకు 1993 నుండి నోషనల్ సీనియార్టీ పదోన్నతి కల్పించాలని చర్చించడం తదుపరి సమావేశంలో నిర్ణయం తీసుకుంటారని తెలిపినారు. 11. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగికి పరిమిత సర్టిఫికెట్ కలిగి ఉన్న, నేషనల్ సీనియారిటీ గురించి చర్చించడం సానుకూలంగా స్పందించిన యాజమాన్యం.12. పదవి విరమణ పొందిన బొగ్గు గని కార్మికుల సవరించిన పెన్షన్ మరియు మెమోరండంలో పొందుపరిచిన అంశాలను తదుపరి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని తెలిపినారు. ఈ సమావేశానికి అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ నుండి స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులు సుధీర్ గురుడే, మజ్రాల్ హక్ అన్సారి, సింగరేణి నుండి యాదగిరి సత్తయ్య మరియు ఇతర కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయండి.





**సీఎం రేవంత్ రెడ్డికి నర్సంపేట ఆర్టీసీ డిపో జేఏసీ విజ్ఞప్తి...**
**నర్సంపేట ఆర్టీసీ డిపో జేఏసీ చైర్మన్ కె.రంగయ్య, వైస్ చైర్మన్ గొలనకొండ వేణు...**

**నర్సంపేట, జూన్ 04,( న్యూస్ 9 ):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జూన్ 5 గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగు మంత్రివర్గ సమావేశంలో "ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం" చేస్తూ కీలక ప్రకటన చేయాలని ఆర్టీసీ నర్సంపేట డిపో జేఏసీ చైర్మన్ కె.రంగయ్య, వైస్ చైర్మన్ గొలనకొండ వేణు సీఎం రేవంత్ రెడ్డికి బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో తొలిసారి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రావాలని 40 వేల మంది యావత్ ఆర్టీసీ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు సహా విశేష కృషి చేశామని, గెలుపులో భాగస్వామ్యం అయ్యామని వారు గుర్తు చేశారు. ఆర్టీసీ ప్రభుత్వ విలీనం అయితే తమ జీవితంలో అద్భుతం జరుగుతుందని కార్మికులు ప్రతి రోజు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని, ఆర్టీసీ కార్మికుల ఆత్మగౌరవం అయినటువంటి ప్రభుత్వ విలీనం అడుగు దూరంలో ఆగిందని, దాన్ని కేబినెట్ సమావేశంలో "విలీనం అమలు తేదీ" ని సగర్వంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించి కార్మికుల జీవితాలలో వెలుగు నింపాలని వారు కోరారు. మహిళా ప్రయాణీకుల కోసం ఉచిత మహాలక్ష్మి పథకం విజయవంతం కావడానికి, ప్రభుత్వానికి ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లు మంచి పేరు తీసుకువచ్చారని తెలిపారు. పూర్తి స్థాయిలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తే ప్రభుత్వంపై ఒక్క రూపాయి కూడా అదనపు భారం పడదని, ప్రతి నెల మహాలక్ష్మి డబ్బులతోనే ట్రెజరరీ నుండి జీతాలు సులభంగా ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం చెల్లించవచ్చని వారు అన్నారు. విలీనంతో పాటు రెండు పీఆర్సీలు 2021, 2025 ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రకటిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికులు, కుటుంబ సభ్యులందరం జీవితాంతం ఋణపడి ఉంటామని రంగయ్య, వేణు తెలిపారు.

# జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం అభినందనీయం..

## - జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్



జర్నలిస్టు యూనియన్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పడమటింటి నగేష్ ... చల్ల గురుగుల రాజువర్ధన్ ఆధ్వర్యంలో యూనియన్లకు అతీతంగా 25 వేల రూపాయలు సేకరించడం

**ములుగు ప్రతినిధి జూన్ 04** యూనియన్లకు అతీతంగా ఇటీవల మృతి చెందిన నిరుపేద జర్నలిస్ట్ శంకర్ కుటుంబానికి ఆర్థిక సాయం సేకరించి ఇవ్వడం అభినందనీ యమని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు.ఇటీవల ములుగు జిల్లా కేంద్రంలో జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందిన తోగరి శంకర్ కుటుంబానికి తోటి జర్నలిస్టులు చేసిన 25 వేల రూపాయల సాయాన్ని బుధవారం నాడు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. తొగరి శంకర్ గుండెపోటుతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న వెంటనే వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలంటూ వివిధ ప్రచార మాధ్యమాల్లో మీడియా గ్రూపుల్లో తెలంగాణ స్టేట్ జరిగింది.ఈ మొత్తాన్ని పోస్టల్ బాండ్ రూపంలో జర్నలిస్ట్ శంకర్ కుమార్తె సహస్రకు జిల్లా కలెక్టర్ అందజేశారు.ఇంత మంచి కార్యక్రమానికి ముందుండి విరాళాలను సేకరించిన పడమటింటి నగేష్ చల్లగురుగుల రాజువర్ధన్.. సంఘ రంజిత్ లను కలెక్టర్ అభినందించారు. తమ వంతు సహాయంగా శంకర్ కుటుంబానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వీలైనంత సాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. బాధితులు జయశంకర్ భూపాల పల్లి జిల్లాకు చెందినవారు కావడంతో అక్కడి అధికారులతో సంప్రదింపులు జరిపి సాయం అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి.. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు పడమటింటి నగేష్. జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజువర్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘ రంజిత్ , చల్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరు పేదలకు ఆర్థిక భరోసా నిస్తుంది

**బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జూన్ 04, :** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరు పేదలకు ఆర్థిక భరోసా నిస్తుందని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గాజుల రామారం డివిజన్ భవానీ నగర్ వై.నర్సమ్మ (50), చింతల్ ద్వారక నగర్ కు చెందిన బింగి ఆంజనేయులు (62), కొంపల్లి మున్సిపాలిటీకి చెందిన సి.శ్వేత (21) ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు వై.నర్సమ్మ, బింగి ఆంజనేయులు, సి.శ్వేతలకు రూ.6.10 లక్షలను మంజూరు చేయించి బుధవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బాధితులకు ఎమ్మెల్యే ఎల్ఓసి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఎం సహాయ నిధి నిరుపేద ప్రజల పాలిటా వరమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, గోపాల కృష్ణ, ప్రతాప్ రెడ్డి, వై.పాండు, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.


# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడుతుంది

**బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జూన్ 04,** :నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడుతుందని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్ కాలనీలో సుమారు నాలుగు లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో భద్రత మరింత పటిష్టమవుతుందన్నారు. గతంలో ఎస్. ఎన్.డి.పి నిధుల ద్వారా గోదావరి హోమ్స్ నందు మురుగు నీరు ప్రవాహ సమస్యను పరిష్కరించగలిగామని, రానున్న రోజుల్లో గోదావరి హోమ్స్ కాలనీలోని పార్కుతో పాటు సీసీ రోడ్డు పనులను చేపట్టి కాలనీని మోడల్ కాలనీగా అభివృద్ధి పరుస్తామని అన్నారు. మీరు గెలిపించిన ఎమ్మెల్యేగా రానున్న రోజుల్లో కాలనీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ సీఐ విజయ్ వర్ధన్, సబ్ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, కోశాధికారి కె.రామా చారి, సంయుక్త కార్యదర్శి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు ఎస్.వెంకటేశం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శేఖర్, ఎల్లా గౌడ్, రాముడు యాదవ్, శ్రీకాంత్, కుంట వేణు, చక్రవర్తి, శంకర్, విజయ్ హరీష్, కాలే గణేష్, బాల మల్లేష్, కుమార్, ఆటో బలరాం, మహిళా నాయకురాలు పద్మా, అరుణా రెడ్డి, కృష్ణవేణి,

## 2 వేల కోట్ల స్కామ్‌లో సిసోడియా, సత్యేంద్రకు ఏసీబీ సమన్లు




**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైయిన్‌లకు ఇవాళ ఢిల్లీకి చెందిన అవినీతి నిరోధక శాఖ సమన్లు( జారీ చేసింది. ప్రభుత్వ స్కూళ్లలో క్లాస్‌రూమ్‌ల నిర్మాణాల్లో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. జూన్ 6వ తేదీన జైయిన్, జూన్ 9వ తేదీన సిసోడియా హాజరుకావాలని ఏసీబీ తన సమన్లలో పేర్కొన్నది. ఏప్రిల్ 30వ తేదీన ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా సమన్లు ఇచ్చారు. తరగతి గదుల నిర్మాణంలోసుమారు రెండు వేల కోట్ల స్కామ్ జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. దాదాపు 12 వేల క్లాస్‌రూమ్‌ల నిర్మాణం కోసం ఆ కుంభకోణం జరిగినట్లు అంచనా వేస్తున్నారు.గత ఆప్ ప్రభుత్వ సమయంలో.. ఆర్థిక, విద్యా శాఖలు మంత్రి సిసోడియా వద్దే ఉన్నాయి. సత్యేంద్ర జైయిన్ వద్ద పబ్లిక్ వర్క్స్‌తో పాటు ఇతర శాఖలు ఉన్నాయి. అయితే తరగతి గదుల నిర్మాణంలో అక్రమాలు జరిగినట్లు సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ తన రిపోర్టులో పేరొక్నన్నది. ఆ ప్రాజెక్టులో అనేక లోపాలు ఉన్నట్లు సీవీసీ చీఫ్ టెక్నికల్ ఎగ్జామినర్ తెలిపారు. మూడేళ్ల నుంచి ఆ రిపోర్టుపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఏసీబీ సంయుక్త కార్యదర్శి మదుర్ వర్మ తెలిపారు. అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 17ఏ ప్రకారం రిపోర్టును సేకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వర్మ వెల్లడించారు.బీజేపీ నేతల కపిల్ మిశ్ర, హరీశ్ ఖురానా, నీలకంఠ బక్షి. 2019లో ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఢిల్లీలోని మూడు జోన్లలో జరుగుతున్న క్లాస్‌రూమ్‌ల నిర్మాణాల్లో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. 5 లక్షల ఖర్చుతో నిర్మించాల్సిన గదులకు.. సుమారు 25 లక్షలు ఖర్చు చేసినట్లు రిపోర్టు ద్వారా తెలిసింది. ఈ అక్రమాలపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతున్నది.

# జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు.. ఆపరేషన్ సిందూర్‌పై చర్చ

**పహల్గాం** ఉగ్రదాడి, ఆ తర్వాత చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కు సంబంధించిన విషయాలపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో చర్చించాలని విపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలను ఖరారు చేసింది.జులై 21 నుంచి ఆగస్టు 12వ తేదీ వరకూ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నిర్వహించనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రిజిజు బుధవారం ప్రకటించారు. ఈ సమావేశాల్లో పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై చర్చించనున్నట్లు తెలిసింది. అంతేకాదు 23 రోజుల పాటూ జరిగే ఈ సమావేశాల్లో కీలకమైన బిల్లులను కూడా కేంద్రం ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. జాతీయ భద్రత, ఆర్థిక స్థితిగతులపై కూడా చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.ప్రధానికి ఎంపీల లేఖ..పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాక్ వైమానిక స్థావరాలను తుత్తునియలు చేసింది. మన ఆర్మీ విజయం ముంగిట ఉందనగా.. కేంద్రంలోని మోదీ సర్కారు



కాల్పుల విరమణకు అంగీకరించింది. దీంతో ఈ వ్యవహారంపై యావత్తు జాతి జనుల్లో ఎన్నో ప్రశ్నలు మిగిలే ఉన్నాయి. దీనిపై ప్రధాని మోదీ సహా ప్రభుత్వ పెద్దలు ఎవ్వరూ నోరుమెదపడం లేదు. దీంతో పహల్గాం ఉగ్రదాడి ఘటన, అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ప్రతిపక్షానికి చెందిన 16 పార్టీల ప్రతినిధులు ప్రధాని నరేంద్రమోదీకి మంగళవారం లేఖ రాశారు. ఈ లేఖపై లోక్‌సభకు చెందిన 200 మందికి పైగా విపక్ష ఎంపీలు సంతకాలు చేశారు.వేటిపై చర్చకు పట్టుబట్టా రంటే?పహల్గాం ఉగ్రదాడి, ఆ తర్వాత చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన విషయాలపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో చర్చించాలని విపక్ష పార్టీల నేతలు మంగళవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత్-పాక్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై కూడా ఈ సందర్భంగా చర్చించాలని పట్టుబట్టారు. సరిహద్దు గ్రామాల్లో పాక్ రేంజర్లు జరిపిన షెల్లింగ్‌లో ప్రాణాలు విడి చిన పౌరుల గురించి కూడా చర్చించాలని గుర్తు చేశారు. పహ ల్గాం ఉగ్రదాడి తదనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విషయ ంలో తమ ప్రతిపక్ష పార్టీలన్నీ ప్రభుత్వానికి మద్దతునిచ్చాయన్న విపక్ష నేతలు.. తమ డిమాండ్ మేరకు కేంద్రం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఆపరేషన్ సిందూర్.. కూలిన 9 పాకిస్థానీ యుద్ధ విమానాలు

**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు భారీ నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఓ రిపోర్టు ప్రకారం ఆ దేశ వైమానిక దళానికి చెందిన ఆరు యుద్ధ విమానాలు నేలకూలాయి. దీంతో పాటు రెండు హై వాల్యూ సర్వియలెన్స్ ఎయిర్‌క్రాఫ్ట్, పది ఆర్మ్ డ్రోన్లు, ఒకటి సీ-130 హెరిక్యూల్స్ ట్రాన్స్‌పోర్టు విమానం ధ్వంసమైనట్లు తెలుస్తోంది. పెహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ వైమానిక, సైనిక దళానికి భారీగా నష్టం జరిగినట్లు అంచనా వేశారు. పాకిస్థాన్‌లోని పంజాబ్‌తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతంలో జరిగిన వైమానిక దాడుల్లో పాకిస్థాన్ వైమానికి దళానికి చెందిన విమానాలు నేలకూలినట్లు రిపోర్టు ద్వారా తెలుస్తోంది.రేడార్ ట్రాకింగ్, థర్మల్ సిగ్నేచర్ ద్వారా పాక్ విమానాలు కూలిన విషయాన్ని కన్ఫర్మ్ చేసినట్లు రక్షణ వర్గాలు పేర్కొంటున్నాయి. భారతీయ మిస్సైల్ వ్యవస్థలు ఆ సిగ్నల్స్ అందుకున్నట్లు తెలుస్తోంది. పేల్చివేత తర్వాత పాక్




విమానాలకు చెందిన ట్రాకింగ్ సమాచారం లభ్యంకావడం లేదన్నారు. నాలుగు రోజులు జరిగిన సమరంలో.. హై వాల్యూ నిఘా ఎయిర్‌క్రాఫ్ట్ కూల్చివేత కీలకమైందని పేర్కొన్నారు. 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆ వ్యవస్థను లాంగ్ రేంజ్ మిస్సైల్ సుదర్శన్‌తో చిత్తు చేసినట్లు చెప్పారు.స్వీడన్ దేశానికి చెందిన ఎయిర్‌బార్న్ ఎర్లీ వార్నింగ్ అండ్ కంట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్ ను కూల్చినట్లు రిపోర్టు ద్వారా తెలుస్తోంది. పాకిస్థాన్‌లోని బోలారి ఎయిర్‌బేస్‌లో ఆ సిస్టమ్ ఉన్నది. ఎయిర్ టు సర్ఫేస్ క్రూయిజ్ మిస్సైల్ దాడి ద్వారా దాన్ని నాశనం చేశారు. ఎయిర్‌క్రాఫ్ట్ హ్యాంగర్ హౌజింగ్ ధ్వంసానికి చెందిన శాటిలైట్ చిత్రాలను రిలీజ్ చేశారు.మరో ఆపరేషన్‌లో సీ-130 హెర్క్యూల్స్ విమానాన్ని కూల్చేశారు. పాకిస్తానీ పంజాబ్‌పై జరిగిన డ్రోన్ దాడిలో ఆ విమానం కూలింది. సీ-130ని లాజిస్టికల్ సపోర్టు కోసం వినియోగిస్తారు. ముల్తాన్ వద్ద ఆపరేట్ చేస్తున్న దాన్ని డ్రోన్ దాడితో కూల్చేశారు. రఫేల్, సుఖోయ్ 30 ద్వారా చైనాకు చెందిన వింగ్ లూంగ్ సిరీస్ డ్రోన్లను నేలకూల్చారు. సింగిల్ స్ట్రయిక్‌లో యూసీఏవీలను పేల్చినట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సింధూర్‌కు కౌంటర్‌గా ఆపరేషన్ బుయాన్ ఉన్ మార్సూస్‌ను పాకిస్థాన్ నిర్వహించింది. అయితే భారత్ అంచనా వేసిన దాని కన్నా అదనంగా మరో ఏడు ప్రాంతాల్లో పాక్‌కు నష్టం జరిగినట్లు ఆపరేషన్ బుయాన్ రిపోర్టు ద్వారా స్పష్టమైంది.

## స్టీల్, అల్యూమినియంపై 50 శాతం సుంకాలు.. ఉత్తర్వులపై సంతకాలు చేసిన ట్రంప్

**అమెరికా** రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరతీసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే స్టీల్, అల్యూమినియంపై దిగుమతి సుంకాన్ని 25 శాతం నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ఇటీవలే ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులపై ట్రంప్ తాజాగా సంతకాలు చేశారు. టారిఫ్‌లు అమెరికా కాలమానం ప్రకారం.. బుధవారం తెల్లవారుజామున 12:01 గంటల నుంచి అమల్లోకి వచ్చాయి. యూకేతో వాణిజ్య ఒప్పందం అమలులో ఉన్న నేపథ్యంలో వారికి మాత్రం టారిఫ్‌లు 25 శాతంగానే ఉండనున్నాయి.కాగా, స్టీల్, అల్యూమినియంపై దిగుమతి సుంకాన్ని 25 శాతం నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ట్రంప్ గత వారం ప్రకటించిన విషయం తెలిసిందే. స్వదేశీ స్టీల్ పరిశ్రమను బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. తమ ప్రభుత్వం నిర్ణయం వల్ల స్థానిక స్టీల్ పరిశ్రమకు ఊతం వస్తుందని, జాతీయ సరఫరా పెరుగుతుందని,



దీంతో చైనాపై ఆధారపడే సందర్భాలు తగ్గుతాయని ట్రంప్ పేర్కొన్నారు.అమెరికా స్టీల్ పరిశ్రమ అభివృద్ధి కోసం 14 బిలియన్ల డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్లు చెప్పారు. జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అయితే ఆ డీల్‌కు చెందిన తుది నిర్ణయం ఇంకా తీసుకోవాల్సి ఉందన్నారు. స్టీల్ పరిశ్రమలో ఇక నుంచి ఉద్యోగులు తీసివేత ఉండదని, ఔట్ సోర్సింగ్ కూడా ఉండదన్నారు. ప్రతి స్టీల్ పరిశ్రమ కార్మికుడికి 5 వేల డాలర్ల బోనస్ అదనంగా వస్తుందని పెన్సిల్వేనియాలోని పిట్స్‌బర్గ్‌లోజరిగినర్యాలీలోట్రంప్‌చెప్పుకొచ్చారు.

## ప్రమాదకర ఫంగస్ స్మగ్లింగ్.. అమెరికాలో ఇద్దరు చైనా శాస్త్రవేత్తలు అరెస్టు

**న్యూయార్క్:** ప్రమాదకరమైన బయోలాజికల్ ప్యాథోజన్‌ను స్మగ్లింగ్ చేస్తున్న ఇద్దరు చైనీయులను అమెరికా అరెస్టు చేసింది. పరిశోధన కోసం ఆ ప్యాథోజన్ స్మగ్లింగ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. వ్యవసాయ ఉగ్రవాద ఆయుధంగా ఆ బయోలాజికల్ ప్యాథోజన్‌ను వాడేందుకు ప్రయత్నాలు జరిగినట్లు అమెరికా ఆరోపించింది. వ్యాధికారక ఆ ఫంగస్ శాస్త్రీయ నామం పుసేరియం గ్రామినేరియం. శాస్త్రీయ పరంగా దీన్ని ఆగ్రో టెర్రరిజం వెపన్‌గా వినియోగిస్తారని అమెరికా న్యాయ శాఖ చెప్పింది. వివిధ రకాల పంటలు ఆ ఫంగస్ సోకితే చనిపోతాయి. దీంతో భారీ స్థాయిలో ఆర్థిక నష్టం వాటిల్లుతుంది. దీని వల్ల బిలియన్లలో నష్టం జరిగే అవకాశాలు ఉన్నట్లు అమెరికా న్యాయశాఖ పేర్కొన్నది.పుసేరియం గ్రామినేరరియం వల్ల పంటలకు నష్టమే కాదు.. ఆ ఆహారం తిన్న మనుషులకు రకరకాల వ్యాధులు సోకే అవకాశాలు ఉన్నాయి. వాంతులు, లివర్ డ్యామేజ్ కావొచ్చు. మనుషులతో పాటు జంతువుల్లో.. ప్రత్యుత్పత్తి సమస్యలు కలిగే అవకాశాలు ఉన్నాయి.



బయోలాజికల్ ఫంగస్ వెపన్‌ను స్మగ్లింగ్ చేసిన కేసులో 33 ఏళ్ల యున్కింగ్ జియాన్, 34 ఏళ్ల జుయాంగ్ లియూలను అరెస్టు చేశారు. వారిపై కుట్ర, స్మగ్లింగ్ కేసు నమోదు చేశారు. తప్పుడు ప్రకటనలు చేశారని, వీసా ఫ్రాడ్ కేసు కూడా వాళ్లపై బుక్ చేసినట్లు మిచిగన్ జిల్లా జడ్జి పేర్కొన్నారు.ఫంగస్ స్మగ్లింగ్‌పై ఎఫ్‌బీఐ కేసు నమోదు చేసింది. డెట్రాయిట్ ఎయిర్‌పోర్టు ద్వారా ఆ స్మగ్లింగ్ చేశారు. మిచిగన్ యూనివర్సిటీ ల్యాబ్‌లో పరీక్షల కోసం ఆ రూట్లో స్మగ్లింగ్ చేసినట్లు తెలుస్తోంది. ఆ ల్యాబ్‌లో లియూ గర్ల్‌ఫ్రెండ్ జియాన్ గతంలో పనిచేసింది. పుసేరియం గ్రామినేరియం ఫంగస్ వల్ల గోధుమ, బార్లీ, మొక్కజొన్న, వరి పంటలకు వ్యాధులు సోకే అవకాశం ఉంటుంది. గతంలో జియాన్‌కు చైనీస్ ప్రభుత్వం ఫండింగ్ ఇచ్చింది. చైనాలో ఇదే వ్యాధికారక ప్యాథోజన్‌పై పరీక్షలు చేపట్టిందామె. చైనీస్ కమ్యూనిస్టు పార్టీతో ఆమెకు సంబంధాలు ఉన్నట్లు కూడా తెలుస్తోంది.ఆ జంట ప్రవర్తించిన తీరు ప్రజల భద్రతకు ముప్పుగా ఉన్నట్లు ఎఫ్‌బీఐ డెట్రాయిల్ ఫీల్డ్ ఆఫీసు ఇంచార్జ్ చెవోరియా గిబ్సన్ తెలిపారు. ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాశ్ పటేల్ కూడా దీనిపై స్పందించారు. అమెరికా సంస్థలపై చైనా తన పరిశోధకుల్ని పంపిస్తున్నదని ఆరోపించారు. అమెరికాలో ఆహార సరఫరా వ్యవస్థను దెబ్బతీసే ప్రయత్నం చైనా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎఫ్‌బీఐతో పాటు అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ఈ కేసులో సంయుక్త విచారణ చేపడుతున్నాయి

## ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు అస్వస్థత

**విజయనగరం జిల్లా** వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యానారాయణ బుధవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమంలో భాగంగా ఆయన విజయనగరం జిల్లా చీపురుపల్లిలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఆ సమయంలో ఆయన మాట్లాడుతూ.. ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. దీంతో కార్యకర్తలు ఆయన్ని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.ఆంజనేయపురం నుంచి స్థానిక మూడురోడ్ల కూడలి వరకు నిర్వహించిన ర్యాలీలో బొత్స పాల్గొన్నారు. ఎండవేడి ఎక్కువగా ఉండటంతో ఆయన వడదెబ్బకు గురైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయనకు ఆసుపత్రిలో చికిత్స జరుగుతోందని పార్టీ కార్యకర్తలు చెబుతున్నారు. బొత్స



ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగానే ఉందని, వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని సమాచారం. కాగా, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పిలుపు మేరకు ఆ పార్టీ నేతలు ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినం పేరుతో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్న విషయం తెలిసిందే.

## పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే రేవంత్‌రెడ్డిని అడ్డుకుంటాం : గుంటి మధుసూదన్ రెడ్డి


**యాదాద్రి భువనగిరి, జూన్ 04 :** సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే తుర్కపల్లి మండల పర్యటనకు వచ్చే సీఎం రేవంత్‌రెడ్డిని అడ్డుకుంటామని రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుర్కపల్లి మండలంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసేందుకు అవకాశం కల్పించాలని, లేకుంటే రేవంత్ రెడ్డిని అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. సభా స్థలం వద్ద నిరసన కార్యక్రమాలు ఉంటాయని, రహదారులను నిర్బందిస్తామని తెలిపారు.రాష్ట్రంలో గ్రామ



పంచాయతీ పెండింగ్ బిల్లుల విషయంపై ముఖ్యమంత్రిని అనేకసార్లు కలిసి విన్నవించగా బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చి నేటికీ నెరవేర్చపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికీ దాదాపు రూ.1000 కోట్ల పెండింగ్ బిల్లులు ఉన్నట్లు వెల్లడించారు. ఇటీవల బిల్లులు ఇచ్చినట్టుగా తప్పుడు ప్రకటన చేసి సర్పంచులను అయోమయానికి గురి చేసినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర జేఏసీ నాయకులు వీరబోయిన గణేశ్, మహేందర్‌రెడ్డి, చోల్లేరు బీరప్ప, మదనపల్లి మాజీ సర్పంచ్ పందరి, పారుపల్లి మాజీ సర్పంచ్ స్వరూప, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## జోగులాంబ జిల్లాలో ఉద్రిక్తత.. ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ రైతుల ఆందోళన

**జోగులాంబ గద్వాల జిల్లా** లో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళన చేపట్టారు. గుట్టుచప్పుడు కాకుండా పనులు ప్రారంభించేందుకు కంపెనీ ప్రయత్నించడంతో మళ్లీ రైతులు ఆందోళన బాటపట్టారు. ఈ క్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు ఫ్యాక్టరీ వ్యతిరేక ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే ఫ్యాక్టరీ పనులను అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గాయత్రి ఇథనాల్ కంపెనీకి చెందిన కార్లు, టెంట్లను రైతులు ధ్వంసం చేశారు. పరిశ్రమకు చెందిన టెంట్లు, కంటైనర్ డబ్బాలకు రైతులు నిప్పు పెట్టారు.కంపెనీ నిర్మాణ పనులు చేయిస్తున్న కూలీలను రైతులు తరిమికొట్టారు. ఆందోళన చేస్తున్న రైతులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. రైతులు ఆందోళన చేపట్టనున్నారన్న



సమాచారం ముందస్తుగా పోలీసులు సంఘటనా స్థలం పోలీసులు మోహరించినా.. రైతులు భారీ సంఖ్యలో ఉండడంతో వారిని పోలీసులు నిలువరించలేకపోయారు. కంపెనీకి చెందిన స్థలంలో ఉన్న వాహనాలను సైతం రైతులు ధ్వంసం చేశారు. మూడు నెలల కిందట కంపెనీ ఉండదని చెప్పిన యాజమాన్యం.. మళ్లీ పనులు మొదలుపెట్టేందుకు ఉపక్రమించడంతో పది గ్రామాల రైతుల ఆందోళన చేపట్టారు.

## సచివాలయంలో క్యాబినెట్ సబ్ కమిటీతో ఉద్యోగ సంఘాల భేటీ.

**హైదరాబాద్ :** ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీతో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు భేటీ అయ్యారు. కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లతో సెక్రటేరియట్ 6వ ఫ్లోర్ లో ఉద్యోగ జేఏసీ నేతలు భేటీ అయ్యారు. ఇటీవలే క్యాబినెట్ సబ్ కమిటీకి ఉద్యోగుల డిమాండ్లపై రిపోర్ట్ ఇచ్చిన ఐఏఎస్ నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణ భాస్కర్లు కూడా సమావేశంలో పాల్గొన్నారు రేపు క్యాబినెట్‌లో ఉద్యోగ సమస్యలు, పెండింగ్ డీఏలు, ఇతర బకాయిలపై నిర్ణయం తీసుకుంటామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెల్సిందే. ఉద్యోగుల పదవి విరమణ వయస్సు మరో ఏడాది పెంచుతారానీ ఉద్యోగ వర్గాల్లో చర్చ



జరుగుతోంది. పెండింగ్ డీఏలు, ఇతర డిమాండ్లపై కూడా భట్టి నేతృత్వంలోని కమిటీతో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు చర్చించనున్నారు. కేబినెట్ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించి ఏ ఏ అంశాలపై చర్చకు వస్తుందన్నదానిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉన్నది. ఉద్యోగ సంఘాలు ఇటీవల ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెల్సిందే. ఉద్యోగ సంఘాల అల్టిమేటంతో దిగివచ్చిన ముఖ్యమంత్రి కేబినెట్‌లో చర్చించి ఉద్యోగులకు సంబంధించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇదిలా ఉండగా కొత్తగా ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును ఒక ఏడాది పెంచాలని ప్రభుత్వం యోచిస్తున్నది. ఉద్యోగ సంఘాలతో జరుగుతున్న మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో దీనిపై కూడా ప్రధానంగా చర్చించే అవకాశం ఉన్నది.

## కుండను శుభ్రం చేద్దామిలా.



ఒకప్పుడు మట్టికుండను సామాన్యుడి ఫ్రిజ్ అనేవాళ్లు! కానీ, ఇప్పుడు సామాన్యుడి కంటే సంపన్నులే మట్టి పాత్రల్ని ఎక్కువగా ఇష్టపడుతున్నారు. మట్టికుండకు మళ్లీ ఆదరణ పెరగడం బాగానే ఉంది. కానీ, వాడే వాళ్లు ఆశించే ఆరోగ్య ప్రయోజనాలు పొందాలంటే కొన్ని జాగ్రత్తలు కూడా పాటించాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. మట్టికుండను కొన్న తర్వాత బాగా కుండలో పోసిన నీళ్లు 24 గంటల కంటే ఎక్కువగా నిల్వ ఉంటే తాగకూడదు. తప్పకుండా ఆ నీటిని పారబోసి కుండను శుభ్రంగా కడగాలి. నిల్వనీటిలో పెరిగే బ్యాక్టీరియా, ఆల్గే (నాచు వంటి సూక్ష్మజీవులు) కుండకు కూడా అంటుకుని ఉంటాయి. అవి పోయేందుకు గంద్ర ఉప్పుతో రుద్దాలి. కడిగేందుకు సాఫ్ట్‌గా ఉండే పీచు, గోరువెచ్చని నీటిని వాడాలి. ఇలా చేయడం వల్ల నీటిలో ఉండే రసాయనాలను మట్టికుండ గ్రహిస్తుంది. నీళ్లు స్వచ్ఛంగా ఉంటాయి. అలాగే వారానికి ఒకసారి నిమ్మరసంతో ఉప్పు లేదా బేకింగ్ సోడా కలిపి కడిగితే కుండలో ఉండే బ్యాక్టీరియా, ఆల్గేని పూర్తిగా తొలగించవచ్చు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ముంబై ఎయిర్‌పోర్ట్‌లో షాకింగ్ ఘటన.. డ్రైవర్లు, సిబ్బంది మధ్య తీవ్రమైన ఘర్షణ



**ముంబై** జాతీయ, అంతర్జాతీయ ప్రయాణికు లతో నిత్యం రద్దీగా ఉండే ముంబై ఎయిర్‌పోర్ట్ లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. అక్కడ కారు డ్రైవర్లు, ఎయిర్‌పోర్ట్ సిబ్బంది మధ్య తీవ్రమైన ఘర్షణ చోటు చేసుకుంది. ఒకరినొకరు రోడ్డుపై పడేసి మరీ కొట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. విమానాశ్రయంలోని పార్కింగ్ స్థలం వద్ద వాహనాలు నిలిపే విషయంలో క్రిస్టల్ సెక్యూరిటీ సిబ్బంది పలువురు డ్రైవర్లకు మధ్య మాటల యుద్ధం సాగింది. మాటా మాటా పెరగడంతో అది కాస్తా ఘర్షణకు దారి తీసింది. ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు తీవ్రంగా కొట్టుకున్నారు. కాలర్లు పట్టుకుని, రోడ్డుపై పడేసి పిడిగుద్దులు గుద్దుకున్నారు. ఈ ఘర్షణతో ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలో కొద్దిసేపు గందరగోళ వాతావరణం నెలకొంది. ఈ ఘర్షణ తీవ్రరూపం దాల్చడంతో అక్కడే విధుల్లో ఉన్న సీఐఎస్ఎఫ్ అధికారులు జోక్యం చేసుకున్నారు. ఇరువరాలను శాంతింపజేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ గొడవ కారణంగా విమానాశ్రయ కార్యకలాపాలకు స్వల్ప అంతరాయం కలిగింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. మరోవైపు ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా తదుపరి చర్యలుతీసుకుంటామనిపోలీసులువెల్లడించార

## ఘోర రోడ్డు ప్రమాదం.. వ్యాన్‌ను ఢీ కొట్టిన ట్రక్కు.. తొమ్మిది మంది దుర్మరణం



**మధ్య ప్రదేశ్** రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఝబువా జిల్లాలో సిమెంట్ లోడ్‌తో వెళ్తున్న ట్రైలర్ ట్రక్కు ఓ వ్యానును బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు .పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెఘ్‌నగర్ సమీపంలో బుధవారం తెల్లవారు జామున 2:30 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుం బానికి చెందిన కొందరు వివాహ కార్యక్రమాన్ని ముగించుకొని తమ గ్రామానికి వ్యాన్‌లో వెళుతున్నారు. అదే సమయంలో సిమెంట్ లోడ్‌తో వెళ్తున్న ట్రైలర్ ట్రక్కు.. సంజేలి రైల్వే క్రాసింగ్ వద్ద తాత్కాలిక రహదారి గుండా నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి దాటుతుండగా అదుపు తప్పింది. పక్కన వెళ్తున్న వ్యాన్‌పైకి దూసుకెళ్లింది ఈ ప్రమాదంలో వ్యాన్‌లోని తొమ్మిది మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు ఝబువా పోలీసు సూపరింటెండెంట్ పద్మవిలోచన్ శుక్లా తెలిపారు. మరో ఇద్దరు గాయపడినట్లు చెప్పారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తీసుకెళ్లారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## కొత్తగా మరో 276 మందికి కరోనా పాజిటివ్.. 44కి పెరిగిన మృతుల సంఖ్య



**న్యూఢిల్లీ:** దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. కొత్తగా ఇవాళ దాదాపు 300 మందికి పాజిటివ్‌గా తేలింది. దీంతో దేశంలో కరోనా వైరస్ యాక్టివ్ కేసుల సంఖ్య 4,300 దాటింది.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం.. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకూ 276 కొత్త కేసులు వెలుగు చూశాయి. దీంతో ఇప్పటి వరకూ కొవిడ్ బారిన పడిన వారి సంఖ్య 4,302కి పెరిగింది. అత్యధికంగా కేరళ రాష్ట్రంలో 1,373 కేసులు పాజిటివ్‌గా ఉన్నాయి. ఆ తర్వాత మహారాష్ట్రలో 510, గుజరాత్‌లో 461, ఢిల్లీలో 457, పశ్చిమ బెంగాల్‌లో 432, కర్ణాటకలో 324, తమిళనాడులో 216, ఉత్తర ప్రదేశ్‌లో 201 కేసులు పాజిటివ్‌గా ఉన్నాయి.గత 24 గంటల్లో ఏడు మరణాలు సంభవించాయి. మహారాష్ట్రలో నాలుగు, ఢిల్లీ, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పున కొవిడ్ తో మరణించారు. దీంతో ఈ ఏడాది ఇప్పటి వరకూ కరోనా వైరస్ కారణంగా మరణించిన వారి సంఖ్య 44కి పెరిగింది. ఇక ఈ ఏడాది ఇప్పటి వరకూ 3,281 మంది డిశ్చార్జ్ అయ్యారు.

## భూభారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం : ఎమ్మెల్యే మధుసూదన్ రెడి



**భూత్పూర్ :** భూభారతిద్వారా భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకోవచ్చని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కరివెన గ్రామంలో నిర్వహించిన భూభారతి సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడారు. భూభారతిలో స్థానికంగా తహసీల్ కార్యాలయంలోనే సమస్యలు పరిష్కారమయ్యే విధంగా ఉన్నాయని వెల్లడించారు. భూ సమస్యలకు సంబంధించి ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసినట్లు తెలిపారు. రైతు భరోసా ద్వారా రైతులను ఆదుకుంటున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్ట పరిహారంగా ఎకరాకు రూ.10 వేలను త్వరలోనే చెక్కుల రూపంలో పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిషన్, ఆర్ఐ వెంకటేష్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్, మాజీ ఎంపీపీ కదిరే శేఖర్ రెడ్డి, నాయకులు మాధవరెడ్డి, కృష్ణారెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పేరుకే 'చేయూత'.. కాంగ్రెస్ పాలనలో కొత్త పెన్షన్లకు మోక్షం లేదు.. !



**కరీంనగర్ కలెక్టరేట్, జూన్ 4:** అధికారమే ధ్యేయంగా అలవి కానీ హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ, వాటిని అమలు చేయకుండా తప్పించుకునే ధోరణి ప్రదర్శిస్తున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారంలోకి రాగానే తూచ తప్పకుండా ఎన్నికల మేనిఫెస్టో ప్రకారమే సంక్షేమం సాగుతుందని ప్రకటించిన అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఆ ప్రకటనను విస్మరించాడనే విమర్శలు వస్తున్నాయి.కాంగ్రెస్ పార్టీకి పెట్టని కోటలా ఉంటున్న వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలను కూడా పట్టించుకోకపోవటం పట్ల ఆయా వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నది. ఇచ్చిన మాట అటకెక్కించిన రాష్ట్ర ప్రభుత్వం ఓట్లేసిన ప్రజలను మోసం చేస్తున్నదనే ఆవేదన వెలిబుచ్చుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై ముఖ్యంగా ఫించన్ దారులు, వృద్ధులు, వికలాంగులు మనోవేదనకు గురవుతుండగా.. తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే ప్రస్తుత పెన్షన్ రెండింతలు చేస్తామంటూ మేనిఫెస్టో ద్వారా ప్రకటించటంతో ఆశపడి మద్దతిస్తే, ఏడాదిన్నర గడుస్తున్నా పెన్షన్ పెంపుపై స్పందన లేదని వాపోతున్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వమే తమకు అండగా నిలిచిందని..తమను మభ్యపెట్టి ఓట్లేయించుకున్న స్థానిక నాయకులను ప్రశ్నిస్తే, మొండిచేయి చూపుతున్నారంటూ ధ్వజమెత్తుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వమే తమకు అండగా నిలిచిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆపన్నులను ఆదుకునే క్రమంలో రూ.2,016 కు పింఛన్లు పెంచి, తమను ఆదరించాడని కొనియాడుతున్నారు. ప్రస్తుతమున్న ఫించన్ రెట్టింపు చేసి చేయూత పేరిట రూ.4 వేల చొప్పున ఇంట్లో ఇద్దరికి ఇస్తామని నమ్మించిన కాంగ్రెస్ పార్టీ, కేసీఆర్ పంపిణీ చేసిన మొత్తాన్నే అందజేస్తున్నది. ఇచ్చిన హామీలపై ఎప్పటికప్పుడు మభ్యపెడుతుండగా, ఈ నెలలోనైనా తమ పింఛన్ పెరిగిందా అంటూ అధికారులను దైన్యంగా వేడుకోవటం పరిపాటిగా మారింది.జిల్లాలో ప్రస్తుతం 1,35,881 మంది వివిధ రకాల పెన్షన్లు పొందుతున్నారు. వీరిలో 53,791 మంది వృద్ధులు, 37,221 మంది వితంతువులు, 2,706 చేనేత, 3,680 మంది గీత, 9,546 మంది బీడీ కార్మికులు, 3,427 మంది ఒంటరి మహిళలు, 54 మంది బీడీ టేకేదార్లు, 2003 మంది ఏఆర్టీ, 538 మంది ఫైలేరియా, 118 మంది డయాలసిస్ పేషెంట్లు, 22,797 మంది వికలాంగులు ఉన్నారు. వీరందరికి ప్రస్తుతం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్ మాత్రమే అందుతున్నది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం సంక్షేమ రంగంలో దేశంలో మొదటి స్థానంలో ఉన్నది.కేసీఆర్ హయాంలో సామాజిక బాధ్యతగా పింఛన్ల పంపిణీ.. అన్ని వర్గాల ప్రజలకు సంతృప్తికరంగా సంక్షేమ ఫలాలు అందేలా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయనడంలో సందేహం లేదు. ప్రధానంగా కేసీఆర్ హయాంలో పింఛన్ల పంపిణీని సామాజిక బాధ్యతగా తీసుకొని దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనంతగా ఇక్కడ అమలు చేశారు. ఏ దిక్కులేని వారందరినీ పింఛన్ల పరిధిలోకి తీసుకొచ్చి కేసీఆర్ కొండంత అండగా నిలిచారు. పెరుగుతున్న ధరలతో పెన్షన్ దారులు పడుతున్న ఇబ్బందులు గమనించి, కేసీఆర్ 2018 శాసనసభ ఎన్నికల సమయంలో ఆసరా పెన్షన్లు పెంచాలని నిర్ణయించారు.దివ్యాంగులకు రూ.3,016, ఇతర పెన్షన్ దారులకు రూ.2,016 చొప్పున పింఛను అమలు చేశారు. అంతేకాకుండా గతంలో 65 ఏళ్ళు ఉన్నవారికి ఇచ్చే వృద్ధాప్య పెన్షన్ 57 ఏళ్లకు కుదించి అమలు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానించగా, ఏడాదిన్నరలో 10 వేలకు పైగా కొత్త దరఖాస్తులు వచ్చాయి. వారు కూడా పెన్షన్ల మంజూరు కోసం వేచిచూస్తున్నారు. ఇప్పటివరకు వీటిపై ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో పెన్షనార్థుల్లో నైరాశ్యం అలుముకుంటున్నది.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ధ్యాన మందిరాన్ని కొనసాగించాలి : ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల రూరల్ జూన్ 4 :** అందరి సహకారంతో ఐకమత్యంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ధ్యాన మందిరాన్ని కొనసాగించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వీధిలో నిర్మించిన ఆధ్యాత్మిక ధ్యాన మందిరంలో ధార్మిక కార్యక్రమాలను ఐకమత్యంగా అందరి సహాయ సహకారాలతో కొనసాగించాలన్నారు. ధ్యాన మందిరం పనులు చివరి దశకు చేరుకున్నసందర్భంగా కొద్ది రోజుల్లో పూర్తికానున్న నేపథ్యంలోమంచి రోజులను పురస్కరించుకొని పుణ్య వచన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు.తాను ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఈ వీధి కుటుంబ సభ్యునిగా తనకెంతో ఆనందంగా ఉందని బ్రాహ్మణుల్లో చాలా మంది నిరుపేదలు ఉన్నారని వారు కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ధ్యాన మందిరం ఎంతగానో ఉపయోగంగా ఉంటుందని.. నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు అంతేకాకుండా ధ్యాన మందిరం ఈశాన్య భాగంలో ప్రాచీనమైన ఇంటి నిర్మాణం శిధిలావస్థకు చేరుతుందని వెంటనే దాని తొలగించి రాబోయే వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా నిర్మాణం తొలగింపుకై కలెక్టర్కు సమాచారం అందించి మున్సిపల్ సిబ్బంది ఎండోమెంట్ అధికారులకు తెలియజేసి శిధిలా వస్థ శిధిలాలను తొలగించాలని సూచించారు.ఈ సందర్భంగా నిర్వహించిన వైదిక క్రతువులో పాల్గొని బ్రాహ్మణ ఆశీర్వాదాన్ని పొందారు. మున్ముందు ధ్యాన మందిరానికి కావాల్సిన అవస్థాపన సౌకర్యాల కోసం తన వంతు కృషి చేస్తానని.. బ్రాహ్మణ బంధువులు అందరు దాతల సహకారంతో ధ్యాన మందిర అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల శ్రీనివాస్, మోతె ఉమాకాంత్ శర్మ, మందిరం భారవి శర్మ, మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, చంద్రశేఖర్, శ్రీధర్ గణపతి, పార్థసారథి శర్మ, వేణుగోపాల్, శ్రీనివాస్, కార్తీక్, కిరణ్, ఈవో సురేందర్, వార్డ్ నాయకులు అనుమల రఘు, భాస్కర్ శర్మ, రాజేందర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న గ్రామంలో వాతావరణాన్నీ అంచనాకట్టగల కొత్త మాన్‌సూన్ మోడల్..



మీ పరిసరాల్లో కురిసే భారీ వర్షాన్ని , మీకు కేవలం కొన్ని కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉన్న మీ స్నేహితుడి పరిసరాల్లో ఉన్న తేలికపాటి వర్షాన్ని కచ్చితంగా అంచనా వేయగలిగితే ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోండి. ఒక జిల్లాలోని ఓ ప్రాంతంలో కుండపోత వర్షం కురుస్తుందని అంచనా కట్టే సూపర్ పవర్ మీకు ఉంటే ఎలా ఉంటుందో ఒకసారి ఊహకు తెచ్చుకోండి. అదీ ఓ 10 రోజుల ముందుగానే చెప్పగలిగితే ఎలా ఉంటుందో ఆలోచించండి. ఆ.. అది సాధ్యమయ్యే పని కాదులే అనుకుంటున్నారా..?కానీ అలా కచ్చితమైన అంచనా కట్టడం ఇప్పుడు సాధ్యమే. భారతీయ శాస్త్రవేత్తలు 'భారత్ ఫోర్‌కాస్టింగ్ సిస్టమ్' అని పిలువబడే సూపర్-డిటెయిల్డ్ కంప్యూటర్ మోడల్‌ను అభివృద్ధి చేశారు. దాంతో ఊహలకే పరిమితమైన ఈ అంచనా సామర్థ్యం ఇప్పుడు వాస్తవ రూపం దాల్చింది. అంతేకాదు 10 రోజులు ముందుగానే చిన్న వర్షపు మేఘాలను చూడటంలోనైనా, భారీ వర్షాన్ని అంచనా కట్టడంలో అయినా ఈ బీఎఫ్ఎస్ వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. వాస్తవానికి ఈ కొత్త అంచనా వ్యవస్థ అంతర్జాతీయ వాతావరణ మోడలింగ్ వ్యవస్థల కంటే మెరుగైనదిగా ఉంటుంది.ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీశాస్త్రవేత్తల బృందం అభివృద్ధి చేసిన హై-రిజల్యూషన్ %దీఖీ% మోడలింగ్ వ్యవస్థ ప్రతి 6.5 కిలోమీటర్ల పరిధిలో వాతావరణం ఎలా ఉంటుందో అంచనా వేయగలదు, నిర్ధారణ చేయగలదు. అంటే ఈ వ్యవస్థ చిన్నపట్టణాల నుంచి గ్రామాల వరకు వాతావరణ మార్పులను చాలా సూక్ష్మంగా అంచనా వేయగలదు. ఈ 6.5 కిలోమీటర్ల రిజల్యూషన్ మోడల్ ప్రస్తుతం ఉన్న 12 కిలోమీటర్ల రిజల్యూషన్ మోడల్ కంటే చాలా సూక్ష్మ స్థాయిలో వాతావరణ నమూనాలను చూడగలుగుతుంది. అంచనా వేయగలుగుతుంది.సాంకేతికంగా హై-రిజల్యూషన్ గ్లోబల్ ఫోర్‌కాస్టింగ్ మోడల్ అని పిలువబడే యునైటెడ్ స్టేట్స్ సహ బహుళ దేశాలు ఉపయోగించే సంఖ్యా వాతావరణ అంచనా నమూనా అయిన ప్రస్తుత హై-ఎండ్ గ్లోబల్ ఫోర్‌కాస్టింగ్ సిస్టమ్ ) తో పోల్చబడింది. మార్చిలో ప్రతిష్ఠాత్మక యూరోపియన్ జియోసైన్సెస్ యూనియన్‌లో తమ 'హై-రిజల్యూషన్ గ్లోబల్ ఫోర్‌కాస్ట్ మోడల్' అనే వర్క్‌ను వాతావరణ పరిశోధకులు ప్రచురించారు. వాతావరణ వైపరీత్యాలను ముందే అంచనా వేయగలిగే ఈ వ్యవస్థ ప్రజలకు చాలా ముఖ్యమైనది.పరిశోధనలో భాగంగా వాతావరణ శాస్త్రవేత్తలు జూన్ 2022 నుంచి సెప్టెంబర్ 2022 వరకు ప్రతిరోజూ % మోడల్‌ను అమలు చేశారు. వారి కొత్త మోడల్ గత సంఘటనలను ఎలా అంచనా వేసిందో చూడటానికి వారు చారిత్రక డేటాను ఉపయోగించారు. రాబోయే రుతుపవన వర్షాలను 10 రోజుల ముందుగానే ఈ మోడల్ అంచనా వేయగలదని, వరదలకు సిద్ధం కావడానికి తగినంత సమయం ఉంటుందని ఈ పరిశోధనలో వెల్లడైంది.ఇప్పటివరకు వాతావరణ పరిశోధకులు పెద్ద ప్రాంతాల్లో మాత్రమే రుతుపవన మేఘాల కదలికలు, గాలి నమూనాలను కచ్చితంగా అంచనా వేయగలిగారు. నిర్దిష్ట ప్రాంతాలలో లేదా ప్రదేశాలలో పడే వర్షాన్ని కచ్చితంగా అంచనా వేయడం కష్టంగా ఉండేది. నిర్దిష్ట ప్రదేశాలలో రోజువారీ లేదా వారంవారం వాతావరణ మార్పును వారు అంచనా వేయలేకపోయారు. ఇటీవల ప్రారంభమైన వ్యవస్థతో పరిశోధకులు ఇప్పుడు ఒక నిర్దిష్ట గ్రామంలో, చిన్న పట్టణంలో కుండపోత వర్షం పడుతుందా.. లేదంటే తేలికపాటి చినుకులు పడుతాయా అని కచ్చితంగా అంచనా వేయగలుగుతారు.

## శంకుస్థాపనలేనా.. పనులు పూర్తి అవుతాయా ? : కర్రె వెంకటయ్య



**యాదగిరిగుట్ట, జూన్ 04 :** శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకుంటారా లేక పనులను పూర్తి చేస్తారా అని బీఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణాధ్యక్షుడు పాపట్ల నరహరి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాల్వపల్లి, కొలనుపాక బ్రిడ్జి పనులు కమీషన్ల కోసం శంకుస్థాపనలు చేస్తున్నారని ఆరోపించారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో వారు మాట్లాడారు. పారుపల్లి బ్రిడ్జి ఎందుకు పూర్తి చేయడం లేదన్నారు. స్వచ్ఛంద సంస్థతో యాదగిరిగుట్ట పట్టణంలో డంపింగ్ యార్డు పూర్తైనా ఎందుకు వాడటం లేదన్నారు. యాదగిరిగుట్ట కొండపైకి వెళ్లేందుకు నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనులు ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో కొండకింద నిర్మించిన నిత్య అన్నదాన భవనం ఎందుకు ప్రారంభించడం లేదన్నారు.విశ్వ సుందరీమణులకు రూ.36 లక్షలు కేటాయించిన ఆలయ అధికారులు భక్తులకు అన్నదాన భవనాన్ని ఎందుకు ప్రారంభించడం లేదని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో మున్సిపల్ భవనానికి శంకుస్థాపన చేసినప్పటికి ఇప్పటి వరకు పునాది కూడ తీయలేదన్నారు. గత ప్రభుత్వం ఇప్పటికే దుకాణ సముధాయం నిర్మాణం చేసిందన్నారు. భూ నిర్వాసితులకు దుకాణాలను వెంటనే అప్పగించాలన్నారు. శోభయమానంగా ఉండాల్సిన యాదగిరి క్షేత్రంలో వ్యాపారం చేస్తున్నారన్నారు. దీనికి అధికారులు, ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.మెడికల్ కళాశాల ఎక్కడ నిర్మాణం చేస్తున్నారో స్పష్టత లేదన్నారు. గత ప్రభుత్వం పనులకు శంకుస్థాపన చేసినా ఇంకా పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. వంద పడకల ఆస్పత్రి ఊసే లేదన్నారు. మెడికల్ కళాశాల తరగతులను భువనగిరిలో ఎందుకు నిర్వహిస్తున్నారన్నారు. త్వరితగతిన మెడికల్ కళాశాలను వెంటనే మల్లాపురంలో నిర్మాణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేరబోయిన సత్యనారాయణ, అరే శ్రీధర్, దండబోయిన వీరేశం, కొన్యాల నరసింహారెడ్డి, షారాజీ రాజేశ్ యాదవ్, పబ్బల రాజు, ఆకుల శేఖర్ పాల్గొన్నారు.

## బాలయోగం 'పెద్దలకు మాత్రమే'

తంజలి యోగసూత్రాల్లో ఉన్న ఆసనాలు 'పెద్దలకు మాత్రమే' అని ముద్ర పడిపోయింది. కానీ, మొక్కగా ఉన్నప్పుడే ఎరువు దిట్టంగా పడితే.. అది బలంగా పెరుగుతుంది. చిన్న వయసులోనే యోగ సాధన అలవాటు చేస్తే పిల్లలకు ఆరోగ్య యోగం పడుతుంది. ప్రత్యేకమైన ఆసనాలు వేయడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుంది. వారు శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారు. కాబట్టి, పిల్లల జీవనశైలిలో యోగాను భాగం చేయండి. బడులు తెరిచే సమయం ఆసన్నమవుతుంది. అంతకుముందే.. మీ పిల్లల యోగాభ్యాసానికి అంకురార్పణ చేయండి.సాధారణంగానే పిల్లలు చురుగ్గా ఉంటారు. వారికి ప్రత్యేకంగా యోగా, వ్యాయామం లాంటివి అవసరంలేదని చాలామంది భావిస్తుంటారు. అయితే, ఇదంతా నిన్నటి మాట. నేటితరం పిల్లలంతా చదువులు మొదలుకొని ఆటపాటలన్నిటికీ ఆన్‌లైన్‌పైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. మైదానంలో ఆటలకు దూరమవుతున్నారు. ఫలితంగా.. అధిక బరువు, ఊబకాయం లాంటి సమస్యల బారిన పడుతున్నారు. ఇక ఆన్‌లైన్ గేమ్స్‌తో ఏకాగ్రత కోల్పోతున్నారు. మరికొందరు పిల్లలు అతిచురుకుగా తయారవుతున్నారు. శక్తికి మించిన పనులు చేస్తూ.. లేనిపోని సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. దీన్నే వైద్య పరిభాషలో బాధపడుతున్నారు. ఇక చదువుల ఒత్తిడి.. కాలుష్యంతో శ్వాసకోశ సమస్యలు.. రోగ నిరోధక శక్తి తగ్గడం.. ఎత్తు తక్కువగా ఉండటం.. ఇలా ఎన్నెన్నో సమస్యలతో సతమతం అవుతున్నారు. వీటన్నిటికీ 'యోగా' చక్కని పరిష్కారం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, పిల్లలకు యోగాను అలవాటు చేస్తే.. వారి శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని అంటున్నారు. పిల్లల కోసం..తాడాసనం: పిల్లల్లో నాడీ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఫలితంగా.. వారిలో ఏకాగ్రత పెరుగుతుంది. మానసిక స్థిరత్వం మెరుగుపడుతుంది. పిల్లలు ఎత్తు పెరిగేందుకూ సాయపడుతుంది.

# కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే నోటీసులు..
# రేవంత్ సర్కారుపై కవిత ఫైర్..



**హైదరాబాద్** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో తెలంగాణ జాగృతి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ధర్నాలో కవిత పాల్గొని మాట్లాడారు. రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారని ఆరోపించారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని.. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ గారు చేసిన తప్పా ? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలబెట్టడం తప్పా? అంటూ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ కాళేశ్వరం అంటూ విమర్శించారు. ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని.. ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల మేర టన్నెల్ ఉందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తిపోసిన మట్టితో దాదాపు 300 పిరమిడ్లు కట్టవచ్చునని.. కాళేశ్వరంలో వాడిన స్టీల్‌తో వంద ఈఫిల్ టవర్లు కట్టవచ్చన్నారు. కాళేశ్వరంలో పోసిన కాంక్రీట్‌తో 50 బూర్జు ఖలీఫాలు కట్టవచ్చునని తెలిపారు. అంత భారీ ప్రాజెక్టు కాళేశ్వరమని.. ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుందన్నారు. 40 టీఎంసీలతో హైదరాబాద్‌కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరమని.. మన పరిశ్రమలకు 16 టీఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు కాళేశ్వరమని.. 90 మీటర్ల అడుగున ఉండే నీళ్లను 600 మీటర్లపైకి.. ఎత్తిపోసే ప్రాజెక్టు కేసీఆర్‌దేనన్నారు. గట్టి గుండె కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టును నిర్మించారని.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదన్నారు.తెలంగాణ సస్యశ్యామలం కావాలని కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరమని.. దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్‌ని బద్నాం చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తూ 90 శాతం పనులను మెఘా కృష్ణారెడ్డి కంపెనీకి ఇచ్చారని.. మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పొలాలను ఎండబెడుతోందని.. కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌస్ పనులు చేసిన మెఘా కృష్ణారెడ్డిని కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం రేవంత్ రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పనిచేస్తోందని మండిపడ్డారు. 90 శాతం పంప్‌హౌస్‌ల పనులు చేసిన కాంట్రాక్టర్‌ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పౌరుషాన్ని చూపించాల్సిన సమయం వచ్చిందని.. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదంటూ నిలదీశారు. తెలంగాణ నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయడం లేదని.. గోదావరి పెన్నా అనుసంధానం పేరిట నీళు తరలింపును తక్షణమే అడ్డుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. చంద్రబాబు ఎన్డీఏలో ఉన్నందున జల దోపిడి చేసినా రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రశ్నించడం లేదన్నారు.ఎనిమిది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమీ తేవడం లేదన్నారు. బీజేపీలో ఉన్న ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమన్నారు. బకనచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను ఈటల రాజేందర్ తీసుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల రాజేందర్ తీసుకోవాలన్నారు. గోదావరి నీటిలో వెయ్యి టీఎంసీల హక్కును సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మంచిర్యాల, రామగుండం ప్రాంతంలో ధర్నాకు వస్తున్న జాగృతి కార్యకర్తలను అరెస్టు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎందుకు ఇంత భయపడుతున్నది? ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమన్నారు. హైదరాబాద్ లో ధర్నా చేయనివ్వకపోతేజిల్లాల్లో,గల్లీల్లో ధర్నా చేస్తామని హెచ్చరించారు.

## చౌటుప్పల్‌లో రోడ్డు ప్రమాదం ఇద్దరు దుర్మరణం



**యాదాద్రి భువనగిరి జిల్లా** ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చౌటుప్పల్ మండలం కైతపురం వద్ద హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై లారీని వెనుక నుంచి ప్రైవేట్ బస్సు ఢీకొట్టింది. ట్రావెల్ బస్సు బ్రేక్ డౌన్ కావడంతో ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు డ్రైవర్ తో పాటు ఓ ప్రయాణికురాలు మృతి చెందింది. మరో 20 మంది ప్రయాణికులు గాయపడ్డారు. తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. బస్సు విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న సమయంలో ఘటన జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుల పూర్తి వివరాలు తెలియరాలేదు. ప్రమాదంపై జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిపోయింది.పోలీసులుట్రాఫిక్‌ని క్రమబద్ధీకరించారు.

## వృద్ధ రైతు పట్ల ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా..?
## కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్‌రావు ఫైర్




**హైదరాబాద్ :** సమస్య చెప్పుకునేందుకు తహశీల్దార్ కార్యాలయంకు వెళ్లిన వృద్ధ రైతు పట్ల ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? అని నిలదీస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇదేనా మీరు చెబుతున్న ప్రజా పాలన అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. సీఎం ఆదేశాలతో ఇంత అత్యుత్సాహం ప్రదర్శించడం పోలీసులకు అవసరమా? అని ప్రశ్నించారు.నాడు లగచర్ల లంబాడి రైతన్నల చేతులకు బేడీలు వేశారు? నేడు ఖానాపూర్ లో వృద్ధ రైతు మెడలు పట్టి గెంటేశారు? ఎద్దేడ్చిన ఎవుసం, రైతేడ్చిన రాజ్యం బాగుపడదన్న సంగతి మరిచిపోయి ఇంత క్రూరంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. రైతుపై చేయి వేసిన పోలీసుపై వెంటనే తెలంగాణ డీజీపీ చర్యలు తీసుకోవాలని, బేషరతుగా యావత్ తెలంగాణ రైతు లోకానికి కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్‌చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## వైద్యం వికటించి బాలింత మృతి.. న్యాయం చేయాలంటూ
## ఆసుపత్రి ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన



**నాగర్ కర్నూల్:** జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి ( కాన్పు కోసం వచ్చిన మహిళ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామానికి చెందిన వనజ (25) అనే మహిళ రెండవ కాన్పు కోసం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి మంగళవారం వచ్చింది.ఆమెను పరీక్షించిన వైద్యులు ఆపరేషన్ చేయగా మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి పరిస్థితి విషమించడంతో హుటాహుటినా హైదరాబాద్‌కు తరలించగా ఆసుపత్రి వద్ద వనజ మృతి చెందింది. దీంతో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు, బంధువులు వైద్యుల నిర్లక్ష్యం వల్లే బాలింత మృతి చెందిందని ఆరోపిస్తూ స్థానిక ఆసుపత్రి ఎదుట, ప్రధాన రహదారి అంబేద్కర్ కూడలి వద్దధర్నాకు దిగారు. మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలంటూ డిమాండ్ చేశారు. దీంతో ఇరువైపుల వాహనాలు నిలిచిపోయాయి. చివరకు పోలీసుల జోక్యం చేసుకుని బాధితులకు న్యాయం చేస్తామని నచ్చజెప్పడంతో ఆందోళనను విరమించారు.

## తెలంగాణ టెట్ ఎగ్జామ్స్ షెడ్యూల్ విడుదల




**హైదరాబాద్ :** ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) 2025 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్ జరగనున్నాయి. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సిబిటీ ) పద్ధతిలో ఈ పరీక్షలను నిర్వహిస్తారు. రోజూ రెండు సెషన్లలో ఉ.9 గంటల నుంచి 11:30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. జూన్ 9 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని విద్యాశాఖ తెలిపింది. ఈసారి టెట్‌కు 1,83,653 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పూర్తి ఎగ్జామ్ షెడ్యూల్ కోసం టెట్ వెబ్‌సైట్‌ను సందర్శించొచ్చు.

## బక్రీద్ రోజున వీరికి బడి బాట నుంచి మినహాయింపు




**హైదరాబాద్ :** బక్రీద్ పండుగ సందర్భంగా ఈనెల 7వ తేదీన ముస్లిం టీచర్లకు బడిబాట కార్యక్రమం నుంచి మినహాయింపునిస్తూ పాఠశాల విద్యాశాఖ బుధవారం ఉత్తర్వులు విడుదల చేసింది. ఉపాధ్యాయ సంఘాల వినతి పత్రం మేరకు ఈనెల ఏడో తారీఖు బడిబాట నుంచి ముస్లిం ఉపాధ్యాయులకు మినహాయింపునిచ్చింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌ఈవీనరసింహారెడ్డిఆదేశాలుజారీచేశారు.

## హుజురాబాద్ ఏరియా ఆస్పత్రి
## సమస్యలపై కలెక్టర్ పమేలా సత్పతి ఆరా

**హుజురాబాద్ రూరల్, జూన్ 04 :** హుజురాబాద్ పట్టణంలోని ఏరియా ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ఆస్పత్రిలోని అన్ని వార్డులను పరిశీలించారు. . అనంతరం వైద్యసిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతిరోజు ఎన్ని ఓపీలు చూస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు.ఆస్పత్రికి వచ్చిన రోగులకు అందుబాటులో వైద్యులు ఉండి చికిత్సలు నిర్వహించాలని చెప్పారు. ఆస్పత్రి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. వైద్యుల కొరత, మంచినీటి సమస్యతోపాటు మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తలేరని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.. స్పందించిన కలెక్టర్ చెత్తను ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డ్ కు తరలించాలని కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు.మంచినీటి సమస్య, వైద్యుల కొరతను త్వరలోనే తీరుస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారి చంద్రశేఖర్. ఏరియా ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి నారాయణరెడ్డి, వైద్యులు తదితరులు ఉన్నారు.

## ఈశాన్య రాష్ట్రాల్లో వరదల బీభత్సం.. 43 మంది దుర్మరణం..!



**అసోం** ఈశాన్య రాష్ట్రాల్లో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. అసోం లో బ్రహ్మపుత్ర, బరాక్ సహా 15కుపైగా చిన్నా పెద్ద నదులు ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. దాంతో పలు రాష్ట్రాలు వరద గుప్పిట్లో ఉన్నాయి. దాదాపు 7లక్షల మంది జనం ప్రభావితమయ్యారు. వర్షాలకు పెద్ద ఎత్తున ఇండ్లు ధ్వంసమయ్యాయి. వేలాది మంది ప్రజలు సహాయ శిబిరాల్లో ఆశ్రయం పొందుతున్నారు. ఇప్పటి వరకు 43 మంది ప్రాణాలు కోల్పోయారు. అసోం, మేఘాలయలో భారీ విధ్వంసం నెలకొంది. రెండు రాష్ట్రాల్లో వరద పరిస్థితి తీవ్రంగా ఉన్నది. అసోంలోని 21 జిల్లాలు వరదల్లో చిక్కుకున్నాయి. 6.32 లక్షలకుపైగా ప్రజలు ప్రభావితమయ్యారు. 11 జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.రోడ్డు, రైలు, ఫెర్రీ సేవలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. నైరుతి రుతుపవనాల ప్రభావంతో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. సిక్కింలో కొండచరియలు విరిగిపడిన కారణంగా చిక్కుకున్న 34 మందిని రెండు %వీఱ-17 ఎ%5 హెలికాప్టర్లలో సమీపంలోని పాక్యోంగ్ విమానాశ్రయానికి తరలించారు. ఇప్పటివరకు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో చిక్కుకున్న 1,700 మందిని తరలించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. సిక్కింలోని లాచెన్ నగరంలోని ఛతెన్ వద్ద ఉన్న ఆర్మీ క్యాంప్‌పై కొండచరియలు విరిగిపడగా.. ఆరుగురు సైనికులు గల్లంతయ్యారు. వారి కోసం గాలింపు ముమ్మరం చేశారు. జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం కి చెందిన 23 మంది సభ్యుల బృందం రెస్క్యూ ఆపరేషన్ చేపడుతున్నది.అదే సమయంలో తీస్తా నదిలో వాహనంతో పాటు కొట్టుకుపోయిన ఎనిమిది మంది కోసం గాలిస్తున్నారు. మేఘాలయలో ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది ఇండోర్‌కు చెందిన పర్యాటకుడి కోసం గాలిస్తున్నది. రాజా రఘువంశీ (29) తూర్పు ఖాసీ హిల్స్ సోహ్రాలో చనిపోగా.. ఆయన భార్య సోనమ్ ఆచూకీ దొరకలేదు. ఆమె ఆచూకీ కోసం 17 మంది సభ్యుల ఎన్‌డీఆర్ఎఫ్ బృందం అన్వేషిస్తున్నది. గత 10 రోజుల్లో కుండపోత వర్షాలతో 552 కొండచరియలు విరిగిపడ్డ ఘటనలు నమోదయ్యాయి. ఇందులో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. కొండచరియలు విరిగిపడడంతో 152 ఇండ్లు దెబ్బతిన్నాయి. అసోంలోని బాధిత ప్రజల కోసం 165 సహాయ శిబిరాలు, 157 సహాయ పంపిణీ కేంద్రాలు నడుస్తున్నాయి.31,212 మంది సహాయ శిబిరాల్లో ఆశ్రయం పొందుతున్నారు. మరో వైపు మణిపూర్‌లో వరదలు పోటెత్తుతుండగా.. 1.64లక్షల మంది ప్రభావితమయ్యారు. 35,143 ఇండ్లు దెబ్బతిన్నాయి. అసోం, సిక్కిం ముఖ్యమంత్రులు, మణిపూర్ గవర్నర్‌తో వరద పరిస్థితులపై ప్రధాని సమీక్షించారు. సాధ్యమైనంత వరకు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. సమాచారం మేరకు.. ఈశాన్య రాష్ట్రాల్లో వరదలు, కొండచరియలు విరిగిపడటం కారణంగా అస్సాంలో 17 మంది, అరుణాచల్‌లో 11 మంది, మేఘాలయలో ఆరుగురు, మిజోరాంలో ఐదుగురు, సిక్కింలో ముగ్గురు, త్రిపురలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఇక బిహార్‌లోని సివాల్ జిల్లాలో భారీ వర్షానికి ఏడుగురు మృతి చెందారు

## ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం వద్దంటూ వాహనాల ధ్వంసం.. పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్తత



**అలంపూర్:** మానవ మనగడకు నిప్పు పెట్టే ఇథనాల్ కంపెనీ మాకొద్దని కంపెనీ చుట్టుపక్కల గ్రామాల రైతులు ఊరు వాడ , ఆడ, మగ కర్ర పట్టి కదిలింది. గుంపులుగా దండు కదిలి అక్రమ నిర్మాణాలను అడ్డుకున్నారు.జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ మాకొద్దు అంటూ మహిళా రైతులు నినాదాలు చేస్తూ కంపెనీ ప్రదేశానికి వెళ్లి అడ్డుకున్నారు. వీరికి సంఘీభావంగా మూడు వేల మంది రైతులు ఆందోళనలో పాల్గొని కంపెనీ ఏర్పాటు చేసిన తాత్కాలిక కంటైనర్లు, వాహనాలను ధ్వంసం చేశారు. కొన్నింటికి నిప్పు పెట్టారు. మోహరించిన పోలీసులు కంట్రోల్ చేయలేక పోయారు. దీంతో పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.ఇథనాల్ ఫ్యాక్టరీ పేరుతో తమ భూములను కొనుగోలు చేసి రియల్ ఎస్టేట్, వాణిజ్య వ్యాపారాల కోసం భారీ మొత్తంలో పొలాలు కొనుగోలు చేస్తుండడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఫ్యాక్టరీ యాజమాన్యానికి వత్తాసు పలకడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. కాగా రైతులకు మద్దతు తెలిపిన ప్రజా సంఘాల నాయకులను, రైతు సంఘం నాయకులను ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయించడం దారుణమని రైతులు పేర్కొన్నారు.ఇథనాల్ కంపెనీ నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లోనే అడ్డుకుంటామని రైతులు తీవ్రంగా హెచ్చరించారు. గతంలో కంపెనీ నిర్మాణానికి వ్యతిరేకంగా రిలే నిరాహారదీక్షలు దీక్షలు చేపట్టిన సమయంలో దీక్ష శిబిరాన్ని సందర్శించి ఇచ్చిన హామీలను ఆయా రాజకీయ పార్టీల నాయకులు విస్మరించారని ఆరోపించారు.

## నూతన వ్యవసాయ పద్ధతులపై రైతులు దృష్టి సారించాలి : డాక్టర్ వి.మానస



**మోతె, జూన్ 04 :** రైతుల స్థిరాభివృద్ధికి దోహదపడేలా వికసిత కృషి శిక్షణ నూతన వ్యవసాయ పద్ధతులపై దృష్టి సాధించాలని భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ వి.మానస, కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ అన్నారు. మోతె మండలంలోని సిరికొండ గ్రామంలో బుధవారం రైతులకు సాగులో నూతన సాంకేతిక వినియోగం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు రాపిడ్ మిని సాయిల్ టెస్టు కిట్ ద్వారా మట్టిని పరీక్షించి పోషక లభ్యతను వివరించారు. రసాయన ఎరువులపై ఖర్చు తగ్గించి, సేంద్రీయ వ్యవసాయం వైపునకు రైతులు మళ్లాలన్నారు. పంట మార్పిడి ఆవశ్యకత, వేసవి దుక్కులు వల్ల కలిగే లాభాలు, సమగ్ర వ్యవసాయ విధానాల ద్వారా అధిక దిగుబడి పొందవచ్చునని తెలిపారు. కేవీకే నందు లభించే వివిధ కూరగాయలు, పండ్ల మొక్కల గురించి వివరించారు.వివిధ రకాల జీవన ఎరువులు వాడటం వల్ల ఉపయోగం, చెరువు మట్టి తోలడం వల్ల ఉపయోగాలు, పచ్చిరొట్ట పంట ఆవశ్యకత అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వరి, పత్తి, ఇత పంటల విత్తన ఎంపికలో మెళకువలు, కొనుగోలు సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు. వరి సాగులో వెదజల్లే పద్ధతి ద్వారా పెట్టుబడి తగ్గించి దిగుబడి పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త రామకృష్ణబాబు, అరుణ, ఝాన్సీ, రైతులు పాల్గొన్నారు.


## పైసా వసూల్ నగలు!నోస్టాల్జియా ఎప్పుడూ బాగుంటుంది.

అప్పుడలా ఉండేది, అప్పట్లో ఇలా చేసేవాళ్లం అంటూ చెప్పుకొనే కబుర్లు ఎంతో బాగుంటాయి. మరి ఫ్యాషన్‌కీ నోస్టాల్జియా గుర్తొచ్చిందేమో%ొ% పాతకాలం నాణేలతో నగలు రూపొందించి, మనతో అప్పటి జ్ఞాపకాలు కలబోసుకునే ప్రయత్నం చేస్తున్నది. ఒక్క పైస, రెండు పైసలు, ఐదు పైసలు, పది పైసలు, పావలా%ొ% ఇలా మన దగ్గర కొన్నేళ్ల క్రితం వరకూ రకరకాల నాణేలు చలామణిలో ఉండేవి. తర్వాత తర్వాత అవి కనుమరుగై పోయాయి. వాటిని ఈ కొత్త జువెలరీ ట్రెండు మళ్లీ తెరమీదికి తెస్తున్నది.పైసా నుంచి పావలా దాకా రకరకాల నాణేలను పోగేసి వాటిని చెవిపోగులు, కమ్మలు, లాకెట్లు, గొలుసులుగా తీర్చిదిద్దుతున్నారు. పాత రూపాయి బిళ్లల్నీ ఇందులో చేరుస్తున్నారు.నోస్టాల్జియా ఎప్పుడూ బాగుంటుంది. అప్పుడలా ఉండేది, అప్పట్లో ఇలా చేసేవాళ్లం అంటూ చెప్పుకొనే కబుర్లు ఎంతో బాగుంటాయి. మరి ఫ్యాషన్‌కీ నోస్టాల్జియా గుర్తొచ్చిందేమో... పాతకాలం నాణేలతో నగలు రూపొందించి, మనతో అప్పటి జ్ఞాపకాలు కలబోసుకునే ప్రయత్నం చేస్తున్నది. వీటిలో అచ్చంగా నాణేన్నే ఉంచి చేసేవి కొన్నయితే, దాని చుట్టూ నగలకుండే నగిషీలు అద్ది వస్తున్నవి మరికొన్ని. ఎలా పెట్టుకున్నా సరే, చూడగానే చటుక్కున పాతస్మృతుల్ని తట్టి లేపే ఇవి కొత్త క్రేజ్‌గా మారుతున్నాయి. మరి వీటితో మీరూ కనెక్ట్ అయ్యారా?!

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మరోమారు కోరలు చాస్తోన్న కరోనా

ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్... మళ్లీ మెల్లగా విజృంభిస్తోంది. దేశవ్యాప్తంగా కరోనా కేసులు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే దేశంలో నాలుగువేల కేసులు నమోదైనట్లు సమచారం. అలాగే మరణాలుకూడా నమోదవుతున్నాయి. ఇది అంత డేంజర్ కాదంటున్నా తీవ్రతను తక్కువ చేయడా నికి లేదు. అలాగే తెలుగు రాష్ట్రాల్లోనూ కరోనా కలకలం మొదలైంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో అత్యధికంగా ఎన్‌బి.1.8.1, ఎల్‌ఎఫ్.7 వేరియంట్లు వున్నట్లు నిపుణులు గుర్తించారు. అయితే, గతంలో మాదిరిగా ఆక్సిజన్ లెవల్స్ పడిపోవడం, ఆయాసం, నీరసించిపోవడం వంటి లక్షణాలు ఇప్పుడు లేవు. ఈ వేరియంట్లు- అంత ప్రమాదకరమైనవి కావని, అయినప్పటికీ... అప్రమత్తంగా వుండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, కొత్తగా వచ్చే ఈ కరోనా తీవ్రమైనదో, సాధారణమైనదో... ఇప్పుడే చెప్పలేము. మున్ముందు దీని తీవ్రత తెలియనుంది. పేదరికం, వాతావరణ కాలుష్యం వంటి అనేక రుగ్మతలు మానవాళిని చుట్టుముట్టి, ఊపిరి సలపనివ్వని విపత్కర పరిస్థితిలో 'మళ్లీ కరోనా' మహమ్మారి కోరలు చాస్తోంది. సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించినా కరోనా మానవాళిని వణికించింది. ఇది మన సామాజిక, ఆర్థిక వ్యవస్థలను, వైద్య రంగాన్ని సవాల్ చేసిందంటే అతిశయోక్తి కాదు. కరోనా మళ్లీ వచ్చిందని ఆందోళన పడేకంటే, గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో పాటు, అప్రమత్తత, జాగ్రత్త, పరిశుభ్రత అనే ఆయుధాలతో దీన్ని ఎదుర్కోవాలి. పరిశుభ్రత, పరిసరలాల శుభ్రత వంటివి ప్రధాన ఆయుధంగా గుర్తించాలి. గత కోవిడ్ సమయంలో వ్యాక్సిన్‌ల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వున్నాయని ఆస్ట్రాజెనెకాయే ఒప్పుకోవడంతో, కోవిషీల్డ్ వ్యాక్సిన్ వేయించుకున్న వారు కేసులు వేసిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీలు, ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజాధనం దోచేశారనే వార్తలూ వచ్చాయి. ఈ క్రమంలో మళ్లీ కరోనా విజృంభిస్తోందన్న వార్తలు



ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత రెండు వేవ్‌లలో సాగిన మహోత్పాతం పీడకలగా వెంటాడు తున్న తరుణంలో... రోగ విస్తృతి, ప్రభావం, నివారణ వంటి విషయంలో ప్రభుత్వాలు ఎలాంటి దాపరికం లేకుండా ప్రజలకు భరోసా యివ్వాల్సి ఉంది. అలాగే ప్రజలను అప్రమత్తం చేయల్సిన అవసరం ఉంది. రెండు వేవ్‌ల నుంచి పొందిన గుణపాఠం.. ఒక అనుభవంగా తీసుకుని ప్రజలు మసులకుంటే మంచిది. మళ్లీ కరోనా వచ్చిందని భయపడేకంటే... అప్రమత్తంగా ఉండి ముందుకు సాగాలి. ఎందుకంటే వైరస్‌లు వస్తూ పోతుంటాయి. మనం జాగ్రత్తలు తీసుకుంటూ జీవత గమ్యాన్ని సాగించాల్సి ఉంది.ఒకానొక కాలంలో ప్రాణాంతకమైన వ్యాధిగా పరిగణింపబడి, ఎన్నో ప్రాణాలను బలితీసుకున్న కలరా నిర్మూలన జ్ఞాపకాలను తన మూలాల్లో నిలుపుకొని, సజీవ చిత్రంగా మన ముందు నిలిచిన చార్మినార్ లాగే, రెండు వేవ్‌లలోనూ ప్రాణాలను బలిగొన్న కరోనా జ్ఞాపకాలు ఇంకా మెదలుతూనే వున్నాయి. జీవితంలో ఎదురయ్యే ప్రతి విపత్తూ... మనం ఎలా స్పందించామనే దానిపైనే ఆధారపడి వుంటుంది. ప్రగతికి నూతన వారధి నిర్మిస్తూ, అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్న మనిషి... కరోనాకు చరమగీతం పాడటంలోనూ అప్రమత్తుడేనని నిరూపించాల్సిన సమయం ఇది. కరోనా ప్రభావం ఎంతకాలం ఉంటుందన్న దానికి సమాధానం లేకుండా పోయింది. ప్రపంచవ్యాప్తంగా వైరస్ వ్యాప్తి మళ్లీ పెరగడం ఆందోళన కలిగింస్తోంది. కొత్త వేరియంట్ విజృంభణతో మళ్లీ ఆంక్షల దిశగా పయనిస్తామా అన్న ఆందోళన కలుగుతోంది. కరోనా తీవ్ర రూపం దాల్చి, మరోమారు ప్రపంచం స్తంభిస్తే ఉత్పత్తి పడిపోవడం, వస్తు వినియోగం పెరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా భారత్ లాంటి దేశాలు అతలా కుతలం అవుతాయ.

ఇది కూడా మన ఆర్థిక వ్యవస్థకు భారంగానే చూడాలి. గత రెండు వేవ్‌లలో వ్యాపార, వాణిజ్యాలు మొత్తం దెబ్బతిన్నాయి. చిరు వ్యాపారులు ఆదాయం లేక చితికి పోయారు. ప్రజలు ఇళ్లకే పరిమితం కావడం ఇష్టం లేక ..గత్యంతరం లేక యధావిధిగా తమ జీవనాధారం కోసం పనుల్లో దిగక తప్పని పరిస్థితిని చూశాం. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు స్వారీ చేస్తున్నాయి. కరోనా ప్రభావం ఉపాధి, ఉద్యోగుల పనిగంటలు, వేతనాల కోతలకు దారితీయవచ్చని ఇప్పటికే అనుభవంలోకి వచ్చింది. కరోనా నేపథ్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి ప్రవేశించిన సందర్భాన్ని చూశాం. సెకండ్ వేవ్ సృష్టించిన విపత్తును తలచుకుంటేనే జనం వణికి పోతున్నారు. ఆక్సిజన్ లేమి, వైద్య సదుపాయాల కొరత, అరకొర టీకాలు ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా చేశాయి. ప్రతిరోజూ లక్షల్లో పాజిటివ్ కేసులు, వేలల్లో మరణాలు జనాన్ని వణికించాయి. తాజా వేరియంట్ అంత ప్రమాదకారి కాదని ఒకవైపు..జాగ్రత్తగా ఉండాలని మరోవైపు వస్తున్న హెచ్చరికల మధ్య ప్రజల జీవితాలను భయాందోళనలోకి నెడుతోంది. కోవిడ్‌తో కుటుంబాలకు కుటుంబాలనే పోగొట్టుకున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు. మూడవ ముప్పు పొంచి ఉందంటూ వెలువడుతున్న సంకేతాల నేపథ్యంలో తాజా కరోనా వ్యాప్తి ఆందోలన కలిగించేదే. పోషకాహారం విషయంలోనూ, ఆకలి సమస్యలోనూ మన దేశం ఎక్కడో అట్టడుగున ఉందని ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ సంస్థలు కుండబద్దలు కొట్టాయి. కోట్లాది మంది ఆకలితో అలమటిస్తున్న వేళ వారిలో ఇమ్యూనిటీని ఆశించడం వంచనే అవుతుంది. వ్యాక్సిన్ రెండు డోసులూ తీసుకున్న వారిలో సైతం ఈ కొత్త రకం వైరస్‌ను నిరోధించే శక్తి ఎంత ఉంటుందనేది ప్రశ్నార్థకమని నిపుణులు అంటున్నారు. అయితే గతంలో తీసుకున్న ముందు జాగ్రత్తలే ఇప్పుడు కూడా తీసుకుంటే మంచిది. మాస్కులు ధరించడం, దూరం పాటించడం, పరిశుభ్రతకు పెద్దపీట వేయడం వంటివి ఎల్లవేళలలా అవసరమని

## కెసిఆర్ పాలన నాటి అభివృద్ధి ఏదీ..?

- మాజీమంత్రి వేముల విమర్శలు

**నిజామబాద్,జూన్4:** గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ నాటి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్లలె ప్రగతికార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని మాజీ మంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. దేశానికి ఆదర్శంగా కెసిఆర్ కార్యక్రమాలు ఉన్నాయని అన్నారు. విద్యుత్, వ్యవసాయ రంగాలను అభివృద్ధి చేసిన ఘనత దేశంలో కెసిఆర్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత గ్రామాలను అభివృద్ధి బాట పట్టించేందుకే సీఎం కేసీఆర్ పల్లెప్రగతికి రూపకల్పన చేశారన్నారు. కాళేశ్వరంతో గోదావరి జలాలను మళ్లిస్తే ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. దీనికితోడు కెసిఆర్‌పై విచారణకు పూనుకోవడం సరికాదన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రధాని మోదీ.. తెలంగాణకు చేసిందేమిలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. పల్లె, పట్టణాల్లో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి జరిగిన అభివృద్ధిని చూస్తే ప్రధాని మోదీ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి చేసిందేమీ లేదని అన్నారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచారని, అది చూసి ఓర్వలేకే ఇప్పుడుకాంగ్రెస్ కూడా నిందలు మోపుతోందని అన్నారు. తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలతో, ఆ పార్టీ నేతలతో రాష్ట్రానికి ఒరిగింది శూన్యమని మండిపడ్డారు.14 ఏండ్ల సుదీర్ఘ పోరాటంచేసి తెలంగాణ సాధించిన కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా, అన్ని రంగాల్లో దిక్సూచిలా నిలిపారని ఎమ్మెల్యే వేములప్రశాంత్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ ఆనాడు తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట నడిచారని తెలిపారు. ఎందరో యువకులు తెలంగాణ కోసం ఆత్మబలిదానాలు చేసుకున్నారని పేర్కొన్నారు. ఉద్యోగులు సమైక్యపాలకులకు ఎదురొడ్డి ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. తెలంగాణ సిద్ధించాక కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకుని జనరంజక పాలన అందించారన్నారు. రైతుబంధు, మిషన్‌భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబీమా లాంటి పథకాలను మీరు కూడా అమలు చేయండి అంటూ కేంద్రం, ఇతర రాష్ట్రాలకు సూచించే స్థాయికి తెలంగాణను కేసీఆర్ ముందుకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటిని సమపాళ్లలో తీసుకెళ్లారని తెలిపారు. ఏ రాష్ట్రం అయినా అభివృద్ధి చెందింది అనడానికి మూడు కొలమానాలు ముఖ్యమని, అవి తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ పెరుగుదల, విద్యుత్ వినియోగం అని చెప్పారు. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో చేసింది శూన్యమనిఅన్నారునిత్యంకెసిఆర్‌నుతిట్టి పోయడానికే సమయం కేటాయిస్తున్నారని మండిపడ్డారు.



## బాలు స్వరం వినని లోగిలి లేదేమో



- తెలుగువారింట నిత్యం ఆయన స్వరాలే
- జయంతి సందర్భంగా నివాళి

**నెల్లూరు,జూన్4:** గానగంధర్వుడి గళం వినిపించని రోజు...మనం ఆయన పాటలు పాడుకోని ఉదయం ఉండదేమో. నిత్యం సంకీర్తనలా బాలసుబ్రమణ్యం మన జీవితంలో చెరగని ముద్రవేశారు. 1946, జూన్ 4న నెల్లూరు జిల్లా కోనేటమ్మ పేట గ్రామంలో సాంబమూర్తి, శకుంతలమ్మ దంపతులకు రెండో సంతానంగా జన్మించారు. ఇంజనీర్ కావాలనుకున్నారు. కానీ తండ్రి కోరిక మేరకు గాయకుడయ్యారు. ఎస్పీ బాలు తండ్రి సాంబమూర్తి హరికథా కళాకారుడు. ఆయన భక్తిరస నాటకాలూ ప్రదర్శిస్తూండేవారు. అలా బాలుకి చిన్ననాటి నుంచే సంగీతం మీద ఆసక్తి.. అనురక్తి పెరిగాయి. దీంతో ఆయనకి తండ్రే తొలి గురువు అయ్యారు. ఐదేళ్ల వయసులో భక్త రామదాసుః నాటకంలో తండ్రితో కలిసి బాలు నటించారు. అలా మొదలైన బాలు సీంగీత ప్రయాణం అప్రతిహతంగా సాగింది. కరోనా మహమ్మారి రాకతో బాలు అనంత లోకాలకు వెళ్లారు. బాలు జయంతి సందర్భగా ఆయనను స్మరించుకోవడం ఓ మంచి అవకాశం. వెండితెర తెలుగు పాటపై ఆయనది చెరగని ముద్ర. ఐదు దశాబ్దాలకు పైగా 40 వేల పైచిలుకు పాటలు పాడిన బాలూ మనందరి ఇంటి వెలుగయ్యారు. ఘంటసాల మాస్టార్ తరవాత ఇంతగా ప్రాచుర్యం పొందింది బాలు మాత్రమే. .. ప్రతినిత్య ప్రవాహంగా.. అనేక భాషల్లో...అనేక యాసల్లో.. బాలు గానామృతం మార్మోగుతూనే ఉంది. శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం.. ఎస్.పి.బాలు.. భౌతికంగా దూరమైనా ... అమరంగా.. ఆ పాత మధురంగా... ఆ గాన గంధర్వం.. అలరిస్తూనే ఉంటుంది. ఆయన గాత్రం నిత్య యవ్వనంతో చివరివరకూ తొణికిసలాడుతూనే ఉంది.. అన్ని రకాల పాటలు పాడగలగడం ఆయనకున్న ప్రత్యేకత. 50 వసంతాలుగా వేలాది పాటలను తన స్వరంలో మాధుర్యాన్ని చిలికించి పలికించారు. అదే ఆయనకు తిరుగులేని అవార్డు. బాలసుబ్రహ్మణ్యం గాయకుడి మాత్రమే కాదు.. నటుడిగా, డబ్బింగ్ కళాకారుడిగా.. బహుముఖ ప్రజ్ఞాశాలి.. ఆయన భౌతికంగా దూరమైనా.. ఆయన స్వరం ఎప్పటికీ సజీవంగా నిత్యం అలరారుతోంది. ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం తెలుగు సినీ సంగీతంలో ఓ ఆణిముత్యం. ఘంటసాల తరువాత అంత స్థాయిలో పేరొందిన ఏకైక గాయకుడు బాలు. కథా నాయకుల గొంతుకు తగినట్లు- తన గాత్రం వారి స్వరంలో పాడడం ఆయనకున్న టాలెంట్. చాలామంది నటులకు ఆయన వారి హావభావాలకు, నటనా శైలులకు అనుగుణంగా పాటలు పాడి జీవం పోశారు. ఘంటసాల అతి చిన్న వయసులో మరణించడంతో తెలుగు సినిమా పాటలకు లోటు ఏర్పడింది. ఆ ఖాళీని ఎస్పీ బాలు పూడ్చారు. ఆయన తన గళంతో పాత్రలకు ప్రాణం పోశారు. బాలు సినీ జీవితం ఃశంకరాభరణంః సినిమాతో పూర్తిగా మారిపోయింది. అప్పటివరకు మాస్ గీతాలకే పరిమితమైన బాలు.. ఈ సినిమాలో సాంప్రదాయ సంగీతాన్ని సైతం అద్భుతంగా పాడగలరని నిరూపించుకున్నారు. సంగీత పండితుల ప్రశంసలను పొందారు. ఆయన పాటలు పాడడమే కాదు... పాటలకు బాణీలు కట్టేవారు. పాత్రలకు డబ్బింగ్ చెప్పారు. కెమేరా ముందుకొచ్చి నటించారు. మంచి కథలకు నిర్మాతయ్యారు. ప్రతిభావంతులైన కొత్తతరం గాయనీ గాయకులను వెలికితీసి, మెరుగుపెట్టి మట్టిలోని మాణిక్యాలను వెలుగులోకి తెచ్చారు. అందుకే, భారతీయ సినీ నేపథ్య గాయకుల్లో బాలూది ఓ ప్రత్యేక చరిత్ర.

## వైపరీత్యాల సుడిలో ఈశాన్య రాష్ట్రాలు

సాధారణంగా జూన్ 1 నాటికి కేరళలో నైరుతి పవనాలు ప్రవేశిస్తాయని, జూన్ 5 నాటికి ఈశాన్య రాష్ట్రాలకు చేరుకుంటాయని అనుకున్నారు. కానీ కేరళలో రుతుపవనాలు ముందుగానే ప్రవేశించాయి. రైతులంతా నైరుతికి స్వాగతం పలికారు. కానీ కేరళ నుంచి రుతుపవనాలు ఉధృతంగా ప్రవేశించి తదుపరి ఉత్తర దిశగా పయనించి అపార విధ్వంసాన్ని సృష్టించాయి. రుతుపవనాల్లో ఇది అరేబియా సముద్ర విభాగం. కేరళలో ప్రారంభమైన ఒకటి రెండు రోజుల తరువాత కొన్ని సార్లు ఏకకాలంలో బంగాళాఖాతం విభాగం రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవుల నుంచి ఈశాన్య రాష్ట్రాల్లో తరచుగా ప్రవేశించడం జరుగుతుంది.అయితే ఈ తూర్పు ప్రారంభం వరదలకు, కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతోంది. సాధారణంగా జూన్‌లో వర్షపాతం ఎక్కువగా ఉంటుందని అనుకుంటారే తప్ప



వరదల బీభత్సం ముంచుకొస్తుందని అనుకోరు. వాతావరణ విభాగం కూడా సాధారణం కన్నా తక్కువగానే వర్షపాతం ఈశాన్య రాష్ట్రాల్లో ఉంటుందని అంచనా వేసింది. కానీ రుతుపవనాల ప్రాథమిక స్థాయి దేశంలోని మిగతా రాష్ట్రాల కన్నా ఈశాన్య రాష్ట్రాల్లోనే ఎక్కువగా కనిపించింది. ఎందుకు ఈ విధంగా జరుగుతోంది? ఏడాది పొడుగునా నీటికి కరువై, ఒక్కసారి ఈ విధంగా కుంభవృష్టి కురుస్తుండడం ఒక సవాలుగా మారింది. అయితే అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్య కాలంలో కూడా ఈశాన్య రాష్ట్రాల్లో చిన్నపాటి రుతుపవనాల వంటి వాతావరణం కనిపించింది. ఏడాది పొడుగునా ఈశాన్య రాష్ట్రాల దుర్భలత్వాన్ని అంచనా వేసి ఒక ప్రణాళికను రూపొందించడం అవసరం. చారిత్రకంగా దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి అంతగా జరగలేదు.భౌగోళిక పరిస్థితులు ఒక సవాలుగా నిలవడం ఒక కారణం. బాధిత రాష్ట్రాలనన్నిటినీ కలుపుకుని కేంద్రం క్రమబద్ధమైన సమీక్ష నిర్వహించాలి. ఏటేటా వరదలు, కొండచరియలు విరిగిపడడం వంటి వైపరీత్యాలతో అపార ప్రాణనష్టం జరగకుండా, అలాగే విధ్వంసం సంభవించకుండా నివారించడానికి స్థిరమైన దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించడం తప్పనిసరి.

# గ్రామ సభలో రీ సర్వే కార్యక్రమం లో పాల్గొన్న ఆదోని సబ్ కలెక్టర్



**ఆదోని :**గోనెగండ్ల మండలం గంజిహళ్లి గ్రామం లో ఆంధ్ర ప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ గ్రామ సభ కార్య క్రమంలో పాల్గొని గ్రామ ప్రజల కు రీ సర్వే పై అవగాహన కల్పించి అనంతరం గ్రామ రైతుల నుండి వినతులు స్వీకరించిన ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ కుమార స్వామి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాస రాజు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ శిరీష, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# రైతు భరోసా కేంద్రంలో వేరుశనగ కాయలు పరిశీలించిన రైతు సంఘం వ్యవసాయ కార్యదర్శిలు



**అనంతపురం 04:**సింగన మల మండలం సింగనమల మండలం లోని రైతు భరోసా కేంద్రంలో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యం లోవేరుశనగ కాయలు పరిశీలన చేశామని తెలిపారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామల లో రైతు భరోసా కేంద్రాల్లో వేరుశనగ కాయలు రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని రైతులకు నాణ్యమైన విత్తన వేరుశనక్కాయలు అందించాలని రైతులకు 90% సబ్సిడీతో వేరుశెనక్కాయలు అందించాలని వరి. కంది.జొన్న. అలసంద.ఉలవ. రైతులకు 90% సబ్సిడీతో అందించాలని. వేరు శనక్కాయలు ఒక్కొక్క రైతుకు ఐదు బ్యాగులు అందించే విధంగా చూడాలని. డిమాండ్ చేశారు నాసిరకం కాకుండా వేరు శనగకాయలు బ్యాగులలో కల్తీ రకాల వేరుశెనక్కాయలు ఉన్నాయని అలాకాకుండా నాణ్యమైన వేరుశనక్కాయలు అందించాలని కోరుతూ రైతులకు జిప్సం జింకు సబ్సిడీతో అందుబాటులో ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎర్రి స్వామి కొండారెడ్డి సుంకన్న శ్రీనివాసులు నాగేంద్ర కుల్లాయప్ప ఓబిరెడ్డి శ్రీనివాసులు ఆంజనేయులు రామాంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది

# సంక్రాంతి పండుగను తలపించిన ముగ్గులు పోటీలు పండుగ వాతావరణం తెచ్చిన కూటమి ప్రభుత్వం





**అనంతపురం 04:**జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన ఉమ్మడి అనం తపురము జిల్లా అధ్యక్షులు అహుడా చైర్మన్ టి సి వరుణ్ ఆధ్వర్యంలోనారాయణపురం పంచాయతీ ఎ ఎస్ ఆర్ నగర్ లో ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి ఆడపడుచుల రంగవల్లీలకు ముఖ్య అతిథులుగా విచ్చేసి బహుమతులు అందజేసిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ జనసేన అనంతపురం జిల్లా అధ్యక్షులు అహుడా చైర్మన్ టి.సి.వరుణ్ కూటమి ప్రభుత్వంలో సుభిక్షంగా ఉన్నామంటూ మహిళలు హర్షం.మొదటి బహుమతి శ్రీదేవికి 10,000 రెండవ బహుమతి ఉమామహేశ్వరి కి 8,000మూడవ బహుమతి భవిష్య కి 5,000 నాలుగవ బహుమతి శ్రీవిద్య కి. 3,000 ఐదోవ బహుమతి మనీషాకి 2,000 అదేవిధంగా 101 మంది మహిళలకు బహుమతులు అందజేశారు ఎన్డిఎ ప్రభుత్వంలో సుభిక్షంగా ఉన్నామంటూ మహిళలు హర్షం ఈ కార్యక్రమంలో జిల్లా నగర కమిటీ సభ్యులు మహిళా నాయకురాలు వీరమహిళలు, జనసైనికులు కూటమి పార్టీ నేతలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు

# అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో నేతల సంబరాలు





**అనంతపురం :04**ప్రజా పరిపాలనకు ఏడాది పూర్తైన సందర్భంగా సంబరాలు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనలతో పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులుజై చంద్రబాబు, జై నారా లోకేష్, జై దగ్గుపాటి నినాదాలతో మారుమోగిన అర్బన్ టిడిపి కార్యాలయం కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్న నాయకులువైసీపీ దుష్టపాలనకు చరమగీతం పాడిన రోజు టీడీపీ నాయకులుఏడాది కాలంలో ఎన్నో హామీలు నెరవేర్చిన ప్రభుత్వం ఇదిఏడాది పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్న నాయకులు ఆనందం వ్యక్తం చేశారు

# వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి కి కృతజ్ఞతలు తెలిపిన మైనార్టీ నాయకుడు అబ్దుల్లా



**ఆలూరు ప్రతినిధి: 04** ఆలూరు లో వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి కి హొళగుంద మండల మైనర్టీ సెల్ అధ్యక్షులు అవకాశం ఇచ్చినందుకు వైస్ జగన్ మోహన్ రెడ్డి కి మరియు ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి కి ఘనంగా సన్మానించిన హొళగుంద మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల మరియు మండల కన్వీనర్ షఫీ ఉల్లా,జిల్లా ఉపాధ్యక్షులు యస్ కె గిరి, రాష్ట్ర మైనార్టీ సభ్యులు ఇమ్రాన్, కో కన్వీనర్ లక్షమన్న,తదితరులు పాల్గొన్నారు.

# భూమాతను కాపాడుకుంటేనే మానవజాతి మనుగడ

**(05 జూన్ "ప్రపంచ పర్యావరణ దినోత్సవం" సందర్భంగా)**

ఐరాస నిర్వహించే అతి పెద్ద కార్యక్రమాల్లో ఒకటైన పర్యావరణ పరిరక్షణ యజ్ఞాన్ని 1973 నుంచి "యూఎన్ ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్ (ఐరాస పర్యావరణ కార్యక్రమం)"ను నిరంతరం నిర్వహించడం కొనసాగుతూ వస్తున్నది. పర్యావరణ ఆరోగ్యమే సకల జీవకోటిని సౌభాగ్యమని తెలుసుకొని మన జీవనశైలిని 'హరిత ఆలోచన'ల వైపు మళ్లిస్తేనే మనకు, భవిష్యత్తు తరాలకు ఆరోగ్య గొడుగులు పడతాయని తెలుసుకుందాం. పర్యావరణ కాలుష్యానికి ప్రధాన కారణాలుగా అనాలోచిత సాగు పద్ధతులు, మైనింగ్, ఆటోమొబాల్ ఉద్గారాలు, శిలాజ ఇంధనాల ఉద్గారాలు, అటవీ కార్చిచ్చులు, రేడియోధార్మిక పదార్థాలు, మురుగు నీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు, పారిశ్రామికీకరణ, రవాణా, పట్టణీకరణ, భూతాపం, అడవుల నరికి వేత, నిర్మాణ రంగం లాంటి అవాంఛనీయ అంశాలు నిలుస్తున్నాయి. పర్యావరణ కాలుష్యం ఫలితంగా మానవాళి/ప్రాణికోటి అనారోగ్యాలు, జీవ వైవిధ్యానికి విఘాతాలు, వాతావరణ మార్పులు, ఆర్థిక ప్రతికూలతలు, సామాజిక ప్రభావాలు లాంటి పలు దుష్ప్రభాలు కలుగుతున్నాయి. వివిధ రకాల కాలుష్యాల్లో గాలి, నేల, నీటి, శబ్ద, రేడియోధార్మిక, దుమ్ము, ఉష్ణ, విష వాయు, సముద్ర, కాంతి కాలుష్యాలు ప్రధానమైనవని మనకు తెలుసు.

**ప్లాస్టిక్ కాలుష్యానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం:**

05 జూన్ 2025న ప్రపంచవ్యాప్తంగా మానవాళి ఘనంగా నిర్వహించుకునే "ప్రపంచ పర్యావరణ దినోత్సవం (వరల్డ్ ఎన్విరాన్‌మెంటల్ డే)" నిర్వహించుకునే వేళ 2025 ఇతివృత్తంగా "ప్లాస్టిక్ కాలుష్య వ్యతిరేక పోరాటం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. నేల, జల కాలుష్యాలకు ప్రధాన ప్రమాదకర కారణంగా నిలుస్తున్న ప్లాస్టిక్ కాలుష్యంతో భూమాత ఊపిరి పీల్చడం కష్టంగా తోస్తున్నది. ప్లాస్టిక్ కాలుష్య కోరల్ని పెకిలించడానికి రీయూజ్, రీసైకిల్, రెఫ్యూజ్, రెడ్యూస్, రీథింక్ అనే నినాదాలకు కార్యరూపం దాల్చడం మాత్రమే మన ముందున్న ఉత్తమ కర్తవ్యం. ప్లాస్టిక్ కాలుష్య దుష్ప్రభావంతో వాతావరణ ప్రతికూల మార్పులు, నేల/ప్రకృతి/జల/జీవ వైవిధ్య సంక్షోభాలు, వ్యర్థాల కాలుష్యం లాంటి ప్రమాదకర సమస్యలు ప్రాణికోటి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 11 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు భూమాతను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. నేడు ధరణిలో నెలకొన్న జల నెలవులు, నేలలు ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషితం కావడం జరుగుతోంది. నేల లేదా జలాల్లోకి చేరిన ప్లాస్టిక్ జీవ విచ్ఛిన్నం లేదా డీగ్రేడేషన్ కావడానికి వంద ఏండ్లు కూడా పట్టవచ్చని నిపుణులు హెచ్చరించడం గమనార్హం.

**మన ఏకైక భూమాతను కాపాడుకునే మార్గాలు:**

ఒక పర్యావరణవేత్తకో, పర్యావరణ పరిరక్షణ సంస్థకో సంబంధించిన అంశం కాదని, ఒక రోజు మాత్రమే పాటించే విషయం కాదు ప్రపంచ పర్యావరణ దినోత్సవం అని అందరూ తెలుసుకోవాలి. మన జీవన విధానంలో ప్రతి క్షణం పర్యావరణ హితం కోరుతూ జీవన పయనం కొనసాగించాలి. పర్యావరణ కాలుష్యానికి కారణం కాకుండా చూసుకోవడంతో పాటు పౌర సమాజంలో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచడం మన కనీస కర్తవ్యం. విద్యార్థులు, పాలసీ మేకర్స్, తల్లితండ్రులు, పౌర సమాజం కలిసి పర్యావరణాన్ని కాపాడే మహాయజ్ఞంలో భాగం కావాలి. మొక్కలు నాటడం, నాటిన మొక్కలను కాపాడడం, కార్చిచ్చులను నివారించడం, అడవుల నరికివేతను అరికట్టడం, వ్యర్థాలను తగ్గించడం, ప్రజలను చైతన్య పరచడం, హరిత ఆలోచనలకు రూపం ఇవ్వడం, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకోవడం లాంటి పలు చర్యలను ప్రతి ఒక్క పౌరుడు తీసుకోవాలి.మనదైన ఏకైక భూమాతకు హరిత చీరలు కట్టి, వాతావరణ పరిశుభ్రతను పాటించి, జల వనరులను వ్యర్థాల నుంచి రక్షించి, మన ఏకైక భూగృహాన్ని కాపాడుకుందాం. మనమనుడకు కారణమైన ధరణిని మనసుల్లో పెట్టుకొని చూసుకుందాం. మనకు మేలు చేస్తున్న పర్యావరణానికి కీడు తలపెట్టవద్దు. అన్నీ తెలుగు మన కోతిని మనమే తవ్వుకోవద్దు. మనం కూర్చున్న కొమ్మను మనమే నరుక్కోవద్దు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఎంపీగా బండి సంజయ్ ఏడాది ప్రోగ్రెస్ రిపోర్ట్....

**తొలి ఏడాది బండి సంజయ్ సక్సెస్**
**వివిధ విద్యా సంస్థల, ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు చేయించిన సంజయ్**
**ఒక్కో మండలానికి రూ.2 కోట్ల ఉపాధి నిధులతో రోడ్ల నిర్మాణం**
**రెండు వారాల్లో కరీంనగర్ జగిత్యాల విస్తరణ పనులకు టెండర్ ప్రక్రియ ప్రారంభం**
**రూ.5 కోట్ల సీఎస్సార్ నిధులతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య పరికరాల అందజేత**
**సర్కార్ బడుల్లో టెన్త్ క్లాస్ చదివే అమ్మాయిలుకు 6 వేల సైకిళ్ల పంపిణీకి రంగం సిద్ధం**
**కేంద్ర మంత్రిగా బిజీగా ఉంటూ...పార్లమెంట్ ప్రజలకు నిత్యం అందుబాటులో...**
**పిలిస్తే పలికే నేత బండి సంజయ్...**

**కరీంనగర్** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రెండోసారి కరీంనగర్ ఎంపీగా ఎన్నికై రేపటికి (జూన్ 4) సరిగ్గా ఏడాది కాలం పూర్తయింది. రెండోసారి ఎంపీగా ఎన్నికైన తరువాత బండి సంజయ్ కుమార్ ప్రధానమంత్రి నరేంద్రమోదీ మంత్రివర్గంలో చోటు దక్కింది. గత ఏడాది జూన్ 9న కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన బండి సంజయ్ ఒకవైపు హోంశాఖలో తనకు అప్పగించిన పనుల్లో బిజీబిజీగా ఉంటూనే తనకు రాజకీయ జన్మనిచ్చి రెండుసార్లు ఎంపీగా అవకాశం కల్పించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేశారనే అంశంపై ప్రజల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది. మంత్రిగా తనకు వచ్చిన అవకాశాన్ని నియోజకవర్గ అభివృద్ధి కోసం వినియోగించడంలో బండి సంజయ్ కుమార్ చాలా మేరకు సక్సెస్ అయ్యారు. పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తొలిఏడాదిలోనే వేల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించగలిగారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కరీంనగర్ జగిత్యాల జాతీయ రహదారి విస్తరణ పనులకు మరో రెండు వారాల్లో టెండర్ ప్రక్రియను ప్రారంభించి...అతి త్వరలోనే విస్తరణ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. రూ.2 వేల కోట్లకుపైగా నిధులను జాతీయ రహదారి విస్తరణ పనులకు ఖర్చు చేయనున్నారు. అట్లాగే జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రతి మండలానికి రూ.2 కోట్ల నిధులను ఖర్చు చేసి ఆయా మండలాల పరిధిలోని గ్రామాల్లో రోడ్లను నిర్మించారు. సగటున ఒక్కో గ్రామానికి రూ.5 లక్షల రూపాయలు అంతర్గత రోడ్లకు ఖర్చు చేశారు. ఆధునీకరణ పనుల్లో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం రూ.33 కోట్లకుపైగా ఖర్చు చేసి అద్భుతంగా తీర్చిదిద్దారు. ఇటీవలే కరీంనగర్ రైల్వే స్టేషన్ ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ గా ప్రారంభించిన విషయం తెలిసిందే.పలుమార్లు సంబంధిత కేంద్ర మంత్రి, అధికారులను కలవడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు తెప్పించి ఆయా స్కూళ్ల మంజూరు చేయించారు. అతి త్వరలోనే ఈ రెండు ప్రాంతాల్లో నవోదయ స్కూళ్లు ఏర్పాటు కాబోతున్నాయి. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో టెక్నికల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినప్పటికీ అవి ఇంకా కార్యరూపం దాల్చలేదు. దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకునే అవకాశముంది. దీంతోపాటు వేములవాడ, కొండగట్టు, ఇల్లందకుంట ప్రసిద్ధ ఆలయాలను టూరిజం సర్క్యూట్ గా మార్చాలని బండి సంజయ్ పలు ప్రతిపాదలను కేంద్రానికి పంపారు. అందులో భాగంగా సాక్సి (SACSI) పథకం కింద ఆయా ఆధ్యాత్మిక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసింది. అతి త్వరలోనే దీనిపై విధాన నిర్ణయం వెలువడనుంది. అట్లాగే శాత వాహన వర్సిటీ పరిధిలో లా కళాశాల మంజూరు చేయించడం లోనూ బండి సంజయ్ సక్సెస్ అయ్యారు. బండి సంజయ్ ఒత్తిడితో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు కేంద్ర కార్మిక శాఖ సుముఖత వ్యక్తం చేసింది. అతి త్వరలోనే కరీంనగర్ లో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కానుందని బండి సంజయ్ ఇటీవలే ప్రకటించిన విషయం విదితమే. కరీంనగర్ ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న డంప్ యార్డ్ సమస్యకు పరిష్కారం చూపడం లోనూ బండి సంజయ్ సక్సెస్ అయ్యారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కు కరీంనగర్ కు రప్పించి ఆ సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడంతోపాటు తగిన నిధులను కూడా మంజూరు చేయించేందుకు క్రుషి చేస్తు న్నారు.ఇగ సీఎస్సార్ నిధులను రాబట్టి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు బండి సంజయ్ శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఈ ఏడాది రూ.5 కోట్ల నిధులను రాబట్టి వేములవాడ, హుస్నాబాద్, హుజూ రాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రులకు అత్యాధునిక వైద్య పరికరాలను అందించారు. వీటి ద్వారా పేదలకు ఆయా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య పరీక్షలు అందుబాటులోకి వచ్చాయి. అట్లాగే ఈ ఏడాది 10వ తరగతి చదివే 6 వేల మంది బాలికలకు ప్రత్యేకంగా సైకిళ్లను అందించేందుకు సిద్ధమయ్యారు. డ్రాపవుట్స్ తగ్గించడంతోపాటు 10వ తరగతి చదివే అమ్మాయి లు స్పెషల్ క్లాస్ లకు హాజరై ఆలస్యమైనా ఇంటికి వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకే ఈ సైకిళ్లను అందించనున్నారు.అందుకోసం ఎంత ఖర్చైనా వెనుకాడకుండా ప్రముఖ బ్రాండ్ కంపెనీ నుండి సైకిళ్లకు ఆర్డర్ ఇచ్చారు. అతి త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివే బాలికలం దరికీ ఆయా సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు ఎంపీ కార్యాల యం వెల్లడించింది.ఇగ కేంద్ర మంత్రిగా బిజీబిజీగా గడుపు తున్నప్పటికీ తనకు ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించిన కరీం నగర్ పార్లమెంట్ ప్రజలకు మాత్రం నిత్యం అందుబాటులో ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా వారానికి రెండు, మూడు రోజులు కరీంనగర్‌కు విచ్చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి క్రుషి చేస్తున్నారు.



# యోగాంధ్ర కాంపిటీషన్స్ విస్తృతంగా నిర్వహించాలి చౌక దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ వేగంగా చేపట్టాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

**అనంతపురం 04** అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం సాయంత్రం యోగాంధ్ర కార్యక్రమం, ప్రజా పంపిణీ వ్యవస్థ, హౌసింగ్, ఎన్‌ఆర్‌ఈజీఎస్, వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్,మండల అధికారులు,తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండలాల వారిగా యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేపట్టాలని, యోగా ట్రైనర్స్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలన్నారు. యోగాంధ్ర కాంపిటీషన్స్ విస్తృతంగా నిర్వహించాలని గ్రామ స్థాయిలో కాంపిటీషన్స్ పూర్తి చేయాలని ఆదేశించారు వచ్చే నాలుగు రోజులకు సంబంధించి కాంపిటీషన్స్ షెడ్యూల్ తయారుచేయాలని,మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు షెడ్యూల్ ప్రకారం మండల స్థాయి కాంపిటీషన్స్ నిర్వహించా లన్నారు. ఆయా మండలాల్లో గ్రామస్థాయి కాంపిటీషన్స్ ఎక్కడ బాగా చేయలేదో దృష్టి పెట్టి వాటిని పూర్తిచేయాలని యోగా ట్రైనర్స్ మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు ప్రతిరోజు కాంపిటీషన్స్ ని తనిఖీ చేయడం జరుగుతుందని ఇందుకు సిద్ధంగా ఉండాలని అధికారులని ఆదేశించారు ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా చౌక దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ ఇప్పటివరకు జిల్లాలో 51 శాతం పూర్తి అయిందని, సరుకుల పంపిణీని వేగ వంతం చేయాలన్నారు. జిల్లాలోని కంబదూరు మండలంలో 32. 93 శాతం మాత్రమే సరకుల పంపిణీ పూర్తయిందని, వెనుక బడిన మండలాలలో అత్యవసరాల పంపిణీలో వేగం పెంచాలన్నారు. జిల్లాలో 182 షాపులలో ఎలాంటి లావాదేవీలు జరగలేదని, మండల తహసిల్దార్లు,సీఎస్డీటీలు తనిఖీచేసి వాటిలో లావాదేవీలు జరిగేలా చూడాలన్నారు. రేషన్ సరుకుల పంపిణీ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమం అని, అన్ని చౌక దుకాణాలకు వెంటనే సరుకులు వెళ్లాలని, ప్రతినెలా ఒకటో తేదీ నాటికి ప్రతి చౌక దుకాణాలకు సరుకులు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. 65 సంవత్సరాలు పైబడిన వారు,వికలాంగులు,మంచానికి పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దనే సరుకులు అందించాలన్నారు. రేషన్ సరుకుల పంపిణీకి సంబంధించి గంటకొకసారి నివేదిక అందించాలని ఆదేశించారు. హౌసింగ్ పరిధిలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద వ్యక్తిగత సోక్ పిట్లు పూర్తి చేయడంపై శ్రద్ధ వహించాలని,డైలీ లేబర్ టర్నవుట్ మరింత పెంచాలన్నారు.జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉపాధి హామీ కింద 1.50 లక్షల మొక్కలు నాటాలన్నారు. జిల్లాలో 2,354 ఫారంపాండ్లు పూర్తి చేయడం జరగగా, వాటి పరిధిలో 37 వేల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ సంస్థలలో 100 మొక్కలు చొప్పున నాటేలా చూడాలని,ప్రతి మండలంలో 5,000 మొక్కలు నాటేలా కార్యచరణ ప్రణాళిక ఉండాలన్నారు.ప్లాంటేషన్ ముఖ్యమైన కార్యక్రమమని,ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజు ప్రోటోకాల్ పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు, హౌసింగ్ పిడి శైలజ,జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, డ్వామా పిడి సలీం భాష, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, జడ్పీ సీఈఓ రామసుబ్బయ్య, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డీఎస్ఓవెంకటేశ్వర్లు,జి.ఎస్.డబ్ల్యు,ఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్,డిఆర్డిఏపిడి శైలజ,ఆయుష్ అధికారులు డా.భాస్కర్, డా.లాల్యా నాయక్, యోగా గురువు కృష్ణవేణి, పాల్గొన్నారు.

# దళిత రామదాసు భూమిపై కన్నేసినరెడ్డి సామాజిక వర్గం సహకరించిన మండల ఎమ్మార్వో విఆర్ఓ ప్రభుత్వాధికారులు

**తాడిపత్రి నియోజకవర్గ 04**పెద్దవడుగూరు మండ లంలోని దిమ్మగుడి గ్రామంలో మాదిగ రామదాసు కు చెందిన సర్వేనెంబర్ 78 లో గత 32 సంవత్సరాలుగా గవర్నమెంట్ ల్యాండ్‌లో మామిడి చెట్టు నాటుకొని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు కానీ ఇప్పుడు కొంతమంది అగ్రకులాలకు చెందిన వ్యక్తులు బోర ప్రతాపరెడ్డి నరేంద్ర రెడ్డి వెంకట్రామిరెడ్డి లక్ష్మి నారాయణ రెడ్డి అను వారు ఈ భూమిపై కన్నీయేసి ఆన్లైన్ ద్వారా పేర్లు నమోదు చేసుకొని ఇది మా పొలం అంటూ మామిడి తోట ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తూ మాదిగ రామదాసు వారి కుటుంబ సభ్యులపై మాటల్లో చెప్పలేని భాష వాడుతూ ఒకానొక సందర్భంలో దౌర్జన్యం చేయడానికి ప్రయత్నించారు పెద్దవడుగూరు మండల విలేజ్ సర్వే రజిని ప్రైవేట్ సర్వే రవికుమార్ అగ్రవర్ణాలతో కుమ్మక్కై దళిత మాదిగ రామదాసు కుటుంబం పై మానసిక ఆర్థికంగా ఇబ్బందులు పెడుతూ నీవు చేతనైన పని చేసుకో పో ఈ భూమి అయితే మాది అవుతుంది గాని నువ్వు సచ్చినా కూడ వదలమని బెదిరించడం జరిగింది పెద్దవడుగూరు మండల తాసిల్దార్ దృష్టికి పోయినా కూడ అగ్రవర్ణాలకు వత్తాసు పలుకు తున్నారని మాదిగ రామదాసు కుటుంబ సభ్యుల ఆవేదన చెందారు ఒకానొక సందర్భంలో రామదాసు కుమారుడు బాలచంద్రుడు ప్రతాపరెడ్డి వెంకటరామిరెడ్డి లక్ష్మిరెడ్డి దగ్గర పోయి నీ కాళ్లు పట్టుకుంటాము మా భూమి మాకు ఇవ్వండి అని ప్రాధేయపడిన మిమ్మల్ని సంపన్న చంపుతాం కానీ భూమి వదిలే ప్రసక్తే లేదని ప్రతాప్ రెడ్డి పదేపదే బెదిరించడం జరిగింది దీనికి ప్రజా వేదికలో మాదిగ రామదాసు అర్జీ పెట్టడం జరిగింది. దానికి సంబంధించి ఈరోజు జిల్లా డిప్యూటీ కలెక్టర్ మండల తాసిల్దార్ వచ్చి కొంత టైం ఇచ్చి వెళ్లిపోవడం జరిగింది



# వెన్నుపోటు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అనంత బాబు ఫైర్



**అల్లూరు జిల్లా :05.** రంప చోడవరం డివిజన్ అడ్డతీగల మండలంలో వైఎస్ఆర్ సి పి పార్టీ మాజీ ఎమ్మెల్సీ అనంతబాబు మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి,మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి ఈ వెన్నుపోటు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం అయినప్పటికీ చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ పథకాలు ఏ ఒక్క సంక్షేమ పథకము ప్రజలకు ఇంతవరకు అమలు చేయలేదని పేద ప్రజల అభివృద్ధి ఎక్కడ ఇంతవరకు కనిపించలేదని ఈ వెన్నుపోటు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అనంత బాబు మాట్లాడటం జరిగినది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు హాజరైనారు

# సిపిఐ రాష్ట్ర పిలుపుమేరకు తాడిపత్రి తాసిల్దార్ కు రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన వాగ్దానం నిలుపుకోవాలని వినతి పత్రం



**తాడపత్రి 04** తాడిపత్రి పట్టణ సిపిఐ కార్యదర్శి చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ! ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుచెప్పిన వాగ్దానంలో ఒకటైన పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ప్రభుత్వం ద్వారా స్థలం ఇచ్చి ఇల్లు కట్టిస్తామని అలాగే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని అలాగే సంపద సృష్టించి ఆ సంపద ప్రజలకు పంచుతానని ప్రజలకు చంద్రబాబు నాయుడు గారు వాగ్దానం ఇవ్వడం జరిగినది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న చెప్పిన వాగ్దానాన్ని అమలు చేయకపోవడం దారుణంవెంటనే కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా పల్లెల్లో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు స్థలాన్ని ప్రభుత్వం వెంటనే ఇల్లు లేని నిరుపేదలకి ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.పట్టణ సహాయ కార్యదర్శి, శ్రీరాములు, సూరి, రమణ, నాగేంద్ర, సావిత్రమ్మ, అబ్రహం, పాతీమ, రత్నమయ్య, నాగార్జున, తదితరులు.

# యోగ ప్రతి మానవాళి దినచర్యలో భాగం కావాలి....

**ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్.**



**గంగవరం ప్రతినిధి: 05** రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో గంగవరం మండలం లో జరిగిన జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గం గౌరవ ఎమ్మెల్యే శిరీష భాస్కర్ గారు పాల్గొన్నారు యోగా వలన ప్రతి మానవాళికి ఎంతో ప్రయోజనం ఉంటుందని ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని ప్రతి ఒక్కరూ యోగ వలన కలిగే ప్రయోజనాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక యాప్ ద్వారా అవగాహన కల్పిస్తున్న కల్పిస్తున్నందున ప్రతి ఒక్కరూ యోగ పై అవగాహన తెచ్చుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని తెలియజేశారుఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ కే సింహాచలం మరియు నియోజ కవర్గ పరిధిలోగల అన్ని మండలాల మండల అధికారులు నాయకులు ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు

# షుగర్, గుండె జబ్బులు ఉన్నవారికి వరం ఈ పండ్లు.. కనిపిస్తే వదలకండి..!



ఆరోగ్యంగా ఉండేందుకు, శక్తితోపాటు పోషకాలు కూడా లభించేందుకు పండ్లను తినాలని వైద్యులు చెబుతుంటారు. పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. సీజనల్‌గా అందుబాటులో ఉండే పండ్లతోపాటు ఇతర అన్ని రకాల పండ్లను కూడా తరచూ తినాలని పోషకాహార నిపుణులు సైతం సూచిస్తుంటారు. అయితే చాలా మంది అనేక రకాల పండ్లను తింటుంటారు. కానీ పియర్స్ అని పిలవబడే ఈ పండ్లను చాలా తక్కువగా తింటారు. ఇవి మనకు ఫ్రూట్ స్టాల్స్‌తోపాటు సూపర్ మార్కెట్‌లలోనూ లభిస్తాయి. బాగా పండిన పియర్స్ పండ్లు పసుపు రంగులో ఉంటాయి. కొద్దిగా పండినవి ఆకుపచ్చ రంగులో ఉంటాయి. పియర్స్ పండ్లనే బేరి పండ్లు అని కూడా పిలుస్తారు. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.జీర్ణ వ్యవస్థకు..పియర్స్ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఒక మీడియం సైజ్ పియర్ పండును తినడం వల్ల సుమారుగా 6 గ్రాముల మేర ఫైబర్ పొందవచ్చు. ఈ పండ్లను ఫైబర్‌కు మంచి మూలంగా చెబుతారు.ఒక పియర్ పండును తినడం ద్వారా మనకు రోజుకు కావల్సిన ఫైబర్‌లో సుమారుగా 25 శాతం వరకు లభిస్తుంది. ఫైబర్ వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. పియర్ పండ్లు ప్రో బయోటిక్ ఆహారాల జాబితాకు చెందుతాయి. ఇవి జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను వృద్ధి చెందేలా చేస్తాయి. దీంతో జీర్ణ శక్తి పెరుగుతుంది. మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది.రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. బరువు తగ్గేందుకు..అధికంగా బరువు ఉన్నవారు పియర్స్ పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతో మేలు జరుగుతుందని డైటిషియన్లు చెబుతున్నారు. ఈ పండు ఒక్కదాన్ని తింటే చాలు కడుపు నిండిన భావన కలుగుతుంది.దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.బరువును నియంత్రణలో ఉంచుతుంది.పియర్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్, క్వర్సెటిన్, ఫినోలిక్ సమ్మేళనాలు, విటమిన్ సి అధికంగా ఉంటాయి ఇవి మన శరీరానికి హాని చేసే ఫ్రీ ర్యాడికల్స్ ను నిర్మూలి స్తాయి.దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ఫలితంగా గుండె జబ్బులు, క్యాన్సర్,నాడీ సంబంధ సమస్యలు రాకుండా సురక్షితంగా ఉండ వచ్చు.గుండె జబ్బులు రాకుండా..పియర్స్ పండ్లలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటా యి. ఇవి శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులను తగ్గిస్తాయి.దీంతో టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బులు రాకుండా నివారించవచ్చు. పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకునే శక్తి కూడా ఈ పండ్లకు ఉందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. పియర్స్ పండ్లను తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. పియర్స్ పండ్లలో ఉండే పొటాషియం శరీరంలోని రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పండ్లను వరంగానే చెప్పవచ్చు. రోజూ ఒక పియర్ పండును తింటుంటే బీపీ తగ్గుతుంది. స్ట్రోక్స్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గిపోతాయి.ఇలా పియర్స్ పండ్లను తినడం వల్ల అనేక అద్భుతమైన లాభాలను పొందవచ్చు.

# నాసిరకమైన వేరుశనగ అరికట్టి..నాణ్యమైన వేరుశెనగలు అందించాలి

**సబ్ కలెక్టర్ కార్యాల సూపర్డెంట్కి వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ,రైతు సంఘం నాయకులు**

**ఆదోని** ఖరీఫ్ సీజన్లో ప్రభుత్వం అందించే రాయితీ వేరుశనగలలో నాసిరకమైన వేరుశనగలు అరికట్టి నాణ్యమైన వేరుశనగలను 90శాతం రాయితీతో అందించాలని ఏపీ రైతు సంఘం,ఏపీ కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తిమ్మయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కల్లుబావి రాజు,నాయకులు మాదిరి ఎల్లప్ప, వడ్డే సత్యనారాయణ, కరెంట్ ఈరన్న, హొళగుంద మండల కార్యదర్శి మారెన్న పలువురు డిమాండ్ చేశారు.బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సూపర్డెంట్ కి వినతిపత్రం అందజేశారు.ఈ ఆందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తిమ్మయ్య మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలలో వేరుశనగను నిలువ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆస్పరి మండలం కళ్ళపారి గ్రామ రైతు భరోసా కేంద్రంలో నిలువచేసిన వేరుశనగ విత్తనాలు నాసిరకంగా ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత వేడుకబడిన పశ్చిమ ప్రాంతమైన ఆదోని డివిజన్ ఆ పత్తికొండ డివిజన్ కేంద్రాలలో దాదాపు 90 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం గడుపుతున్నారన్నారు. రుతుపవ నాల ప్రభావంతో తొలకరి వర్షానికి రైతులు పంటలు సాగు చేసేందుకు సిద్ధపడుతున్న తరుణంలో ప్రభుత్వం నాసిరకమైన వేరుశనగ విత్తనాలను సరాపార చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రైతు లేనిదే మనుగడ లేదన్న నేపాన్ని పాలకులు గుర్తు చేసుకోవాలని సూటిగా ప్రశ్నించారు. భారతదేశంలో



రైతే రాజు అంటున్నారు కానీ ఆ రైతుకు ఎక్కడ గౌరవం ఉందో నిరూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు. ఓటమి ప్రభుత్వమైన వ్యవసాయ రంగాన్ని కాపాడే రైతుల అభివృద్ధికి కృషి చేస్తారని ఆశించడం జరిగిందని, ఆదిలోనే అంశపాదం మాదిరిగా ఈ నాసిరకమైన విత్తనాలు ఇవ్వడం చూస్తే వ్యవసాయ రంగాన్ని కపట ప్రేమగా చూపుతున్నారని పానుకులపై విమర్శించారు. వ్యవసాయ రంగం పట్ల ప్రభుత్వం ఇదే దోరని అనుసరిస్తే సరైన గుణపాఠం తప్పదని హెచ్చరించారు

# చంద్రగిరిలో హెూరెత్తిన వైఎస్ఆర్‌సీపీ శ్రేణుల నిరసన..!

**-వందలాదిగా తరలి వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలు**
**-క్లాక్‌టవర్ నుంచి తహశీల్దారు కార్యాలయం వరకు భారీ ర్యాలీ**
**-ఓట్లు వేసిన ప్రజలకు వెన్నుపోట్లు పొడిచారంటూ మండిపాటు**
**- కూటమి ప్రభుత్వ మోసాలను ఎండగట్టిన మోహిత్ రెడ్డి**

**చంద్రగిరి** వైఎస్ఆర్‌సీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రగిరి నియోజకవర్గం కేంద్రంలో ఆ పార్టీ సమన్వకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలసి పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు. బుధవారం ఉదయం 10.30గంటలకు క్లాక్‌టవర్ వద్ద ప్రారంభమైన ర్యాలీ 12గంటలకు తహశీల్దారు కార్యాలయం వద్దకు చేరుకుంది. వెన్నుపోటు దినం నిసనకు పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు తరలిరావడంతో వీధులన్నీ వైఎస్ఆర్‌సీపీ జెండాలు పట్టుకున్న కార్యకర్తలతో నిండిపోయాయి. జగనన్న నాయకత్వం వర్ధిల్లాలి.. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.గత ఏడాది ఎన్నికలకు ముందు అబద్ధపు మాటలతో అడ్డగోలుగా ప్రచారం చేసి సూపర్ సిక్స్, సూపర్ సెవన్ అంటూ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేసుకుని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాది గడిచినా ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విమర్శించారు. బూటకపు మేనిఫెస్టోను తెచ్చి అధికారంలోకి వచ్చాక దానిని అమలు చేయడానికి ఆర్థిక పరిస్థితి బాగోలేదంటూ కబుర్లు చెప్పి మేనిఫెస్టోను మూల పడేశారన్నారు. ముఖ్యంగా మహిళా శక్తి పేరుతో ఆడపడుచులకు ఇచ్చిన హామీలను తల్లికి వందనం, ఆడబిడ్డ నీది, ఉచితబస్సు వంటి పథకాలను అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ఇస్తానని చెప్పిన చంద్రబాబు ఆ అక్క చెల్లెమ్మలకు వెన్నుపోటు పొడిచి తాను అధికారాన్ని అనుభవిస్తున్నారన్నారు. అలాగే చదువుకుంటున్న పిల్లలను మభ్యపెడుతూ ఎన్నికల సమయంలో నీకు 15వేలు..



నీకు 15వేలు.. మరి నీకు 18వేలు.. అంటూ మైకులు పగిలేలా ప్రచారం చేసిన కూటమి నేతలు ఆయా వర్గాల వారికి వెన్నుపోటు పొడిచారన్నారు.. ఉచిత గ్యాస్ సిలిండర్ అంటూ మధ్యతరగతి మహిళలను మోసం చేసి సిలిండర్ కొన్నాక డబ్బులు వేయకుండా వెన్నుపోటు పొడిచారన్నారు. ప్రభుత్వమే తప్పు చేసినా, సామాన్య ప్రజలకు అన్యాయం జరిగితే ప్రశ్నిస్తానన్న పవన్ కల్యాణ్ సామాన్యులకు ఇంత అన్యాయం జరుగుతుంటే ఎందుకు ప్రశ్నించలేదో చెప్పాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చకుండానే విజయోత్సవ సంబరాలు చేసుకోవడం చూస్తుంటే పవన్ కల్యాణ్ మాటలకు, చేతలకు పొంతనలేకుందన్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ నేతలపై దాడులు, దౌర్జన్యాలు, కేసులు అరెస్టులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రగిరిలో ఇసుక, మట్టి, లిక్కర్, భూ మాఫియాలు బరితెగించినా, స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని వారితో చేతులు కలిపి సహజవనరులను దోపిడీచేస్తున్నారని ఆరోపించారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా నాని ఏడాది పాలనలో అవినీతి, అక్రమాలు, ఆక్రమణలు, వైఎస్ఆర్‌సీపీ నాయకులపై దాడులు, దౌర్జన్యాలు, ఆస్తుల విధ్వంసాలతో సాగిందని, సామాన్య



ప్రజలకు కన్నీళ్లు, కష్టాలు తప్ప ఏటువంటి మేలు జరగలేదన్నారు. ఓట్లు వేసిన ప్రజలకు వెన్నుపోట్లు పొడవటం తప్ప ఏమీ చేయలేదని మండిపడ్డారు.

**పండుగలు వస్తున్నాయ్ సరే.. ఉచిత బస్సు ఏదీ...?**

మహిళలకు ఉచిత బస్సు కల్పిస్తానని మాట చెప్పిన కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ ఊసే ఎత్తలేదు. ఉగాది నుంచి ఉచిత బస్సుల అమలు చేస్తామని ఓ మంత్రి చెబుతాడు.. ఆ పండుగ అవగానే మరో మంత్రి మీడియా ముందుకు వచ్చి దీపావళి నుంచి వస్తుందంటారు.ఆ పండుగ పోతుంది..ఆ తరువాత మరొకరు వచ్చి సంక్రాంతికి తప్పకుండా అమలు చేస్తామని చెబుతారు..ఆపండుగా పోయింది.ఇలా పండుగలు వస్తున్నాయ్.. పోతున్నాయ్..మరి మహిళలకు ఉచిత బస్సు ఇప్పటికీ రాలేదు..అని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చమత్కారంతో విమర్శలు చేయడం పార్టీ నేతలు,కార్యకర్తలు అందరినీ ఆకట్టు కోగా ప్రజలను ఆలోచింప చేసింది. చివరగా చంద్రగిరి తహశీ ల్దారు శివరామసుబ్బయ్యకు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమం లో ఆరు మండలాల నుంచి వచ్చిన పార్టీ సీనియర్లు, ప్రజాప్రతినిధులు,అనుబంధ విభాగాల కమిటీ నేతలు, పంచాయ తీ పార్టీ నాయకులు,జగనన్న అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు

# ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కు వినతి పత్రం పాఠ్యపుస్తకాల దోపిడీని అరికట్టాలి పిడిఎస్యు ఎన్ఎస్‌యుఐ

**అనంతపురం 04:**ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో పాఠ్య పుస్తకాల విక్రయిస్తున్న పాఠశాలను సీజ్ చేయాలి పీ.డీ.ఎస్.యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ ఎన్.ఎస్.యు.ఐ జిల్లా కమిటీ సభ్యుడు అనిల్ మాట్లాడుతూ రాయదుర్గం పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నటువంటి పాఠశాలల పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని రాయదుర్గం ఎమ్మార్వో కీ వినతి పత్రం అందజేశారు రాయదుర్గం పట్టణంలో ప్రైవేట్ పాఠశాల వారు అక్రమ అడ్మిషన్లు చేపడుతున్నారని పాఠశాల ప్రారంభం కాకమునుపే మా యొక్క పాఠశాలలో అడ్మిషన్ చేసుకోవాలి అని విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు అదే విధంగా మరోవైపు రాయదుర్గం పట్టణంలో



కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ షూ టై బెల్ట్ లాంటివి మా యొక్క పాఠశాలలోనే కొనుగోలు చేసుకోవాలని విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ప్రవేట్ పాఠశాల వారు డిమాండ్ చేస్తున్నారు. పుస్తకాల ఒక్కొక్క సెట్టు 6000 నుంచి 7000 రూపాయల వరకు పాటు పుస్తకాలు విక్రయిస్తున్నారు అదే విధంగా ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాల వారు కూడా ఫ్లీజ్ స్ట్రక్చర్ నోటీసు బోర్డులో అతికించకుండా వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల పై తక్షణమే ప్రైవేట్ పాఠశాల ల గుర్తింపు రద్దు చేయాలని కోరారు, లేని పక్షంలో పాఠశాలలు ఎదుట మరియు ప్రభుత్వ కార్యాలయాలు ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పీడీ ఎస్ యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ పీడీ ఎస్ యు నాయకులు నాని, శ్రీకాంత్ ఎన్ ఎస్ యూ ఐ నాయకులు లోకేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ మున్సిపల్ డివిజన్ల డిలిమిటేషన్‌పై అనేక డౌట్స్ !

**ఇంటి నంబర్లు , హద్దుల పై స్పష్టత ఇవ్వాలి...**
**బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు...**

**కరీంనగర్:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో డివిజన్ల డిలిమిటేషన్ పై అనేక డౌట్స్ ఉన్నాయని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ నగరపాలక సంస్థ లో లోగోడ ఉన్న 60 డివిజన్లను 66 డివిజన్లుగా విభజిస్తూ రూపొందించిన ముసాయిదా పై అనేక సందేహాలు, అనుమానాలు ఉన్నాయని తెలిపారు. ఇంటి నెంబర్లు , హద్దుల విషయంలో ప్రస్తుతం రూపొందించిన ముసాదాలో ఇంటి నంబర్లు , హద్దులు ఏ ప్రాతిపదికన ఏర్పాటు చేశారో అర్థం కాకుండా గందరగోళంగా ఉందన్నారు. అందుకే మున్సిపల్ అధికారులు రూపొందించిన ముసాయిదా జాబితా పై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. డివిజన్ల విభజన మొదలుకొని, కొన్ని డివిజన్లో అత్యల్పంగా , మరికొన్ని డివిజన్లో అధికంగా ఓటర్లను ఎందుకు చూపెట్టారో వివరించాల్సిన అవసరం ఉందన్నారు . డివిజన్లో విభజన , ఓటర్ల సంఖ్య పై శాస్త్రీయంగా జరిగిందా అనే విషయంపై ప్రజలందరికీ అనుమానాలు ఉన్నాయని , దీన్ని నివృత్తి చేయాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపైనే ఉందన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి ప్రత్యేక చొరవ తీసుకొని నగర ప్రజలందరికీ ఉన్న అనుమానాలను నివృత్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# అచ్చం కాలిఫ్లవర్‌లా ఉండే ఇది మనకు చేసే మేలు ఏమిటో తెలుసా..? తప్పనిసరిగా తినాల్సిందే..!

చూసేందుకు అచ్చం కాలిఫ్లవర్ లా ఉంటుంది. ఆకుపచ్చని రంగులో ఉంటుంది. ఇప్పటికే మీకు అర్థమైపోయి ఉంటుంది, మేం దేని గురించి చెబుతున్నామో. అదేనండీ.. బ్రోకలీ. ఇది అచ్చం కాలిఫ్లవర్‌లాగే ఉంటుంది. కానీ పువ్వు మొత్తం ఆకుపచ్చని రంగులో ఉంటుంది. మనకు బ్రోకలీ అనేక చోట్ల లభిస్తుంది. దీని గురించి చాలా మందికి తెలియదు. కానీ ఇది అందించే ఆరోగ్య ప్రయోజనాలు అద్భుతమనే చెప్పాలి. బ్రోకలీని ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. అనేక పోషకాలు దీని ద్వారా మనకు లభిస్తాయి. బ్రోకలీ వల్ల పలు వ్యాధులను కూడా నయం చేసుకోవచ్చు. దీన్ని తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు, పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బ్రోకలీలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు చర్మాన్ని సంరక్షిస్తుంది. కేవలం ఒక కప్పు బ్రోకలీని ఉడకబెట్టి తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ సిలో 100 శాతం లభిస్తుంది.బరువు తగ్గేందుకు..బ్రోకలీలో ఉండే విటమిన్ కె గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం అవకుండా జాగ్రత్త పడవచ్చు. బ్రోకలీలో ఫోలేట్ విటమిన్ బి9 అధికంగా ఉంటుంది. ఇది గర్భిణీలకు ఎంతో మేలు చేస్తుంది. శిశువు ఎదుగుదల సరిగ్గా ఉండేలా చేస్తుంది. పుట్టుక లోపాలు రాకుండా చూస్తుంది. కణజాల మరమ్మత్తులకు సహాయ పడుతుంది. బ్రోకలీలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. షుగర్ లెవల్స్ తగ్గేలా చేస్తుంది. కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఇందులో ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. కండరాల పనితీరును మెరుగు పరుస్తుంది.రక్తహీనతకు..బ్రోకలీలో ఐరన్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది రక్తంలో ఆక్సిజన్ రవాణాకు సహాయం చేస్తుంది. రక్తహీనత రాకుండా చూస్తుంది. బ్రోకలీని తినడం వల్ల క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది ఎముకలు, దంతాలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుతుంది. కండరాల పనితీరు మెరుగు పడేలా చేస్తుంది. బ్రోకలీలో ఉండే మెగ్నిషియం నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్లూకోజ్ నియంత్రణకు సహాయం చేస్తుంది. బీపీని కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇవే కాకుండా బ్రోకలీలో విటమిన్లు ఎ, ఇ, బి6లతోపాటు ఫాస్ఫరస్, జింక్ కూడా అధికంగానే ఉంటాయి. బ్రోకలీలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులు తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు,డయాబెటిస్ రాకుండా అడ్డుకోవచ్చు.కంటి ఆరోగ్యానికి..బ్రోకలీలో ఉండే కెరోటినాయిడ్స్ కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ రాకుండా రక్షిస్తాయి. బ్రోకలీలో ఉండే విటమిన్ సి వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా బ్రోకలీతో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే దీన్ని ఉడకబెట్టి లేదా పెనంపై కాస్త నెయ్యి వేసి వేయించి తినవచ్చు. ఎంతో రుచిగా ఉంటుంది.

## చైనాలో ఆసియా కప్.. ట్రోఫీ విజేతకే వరల్డ్ కప్ బెర్తు..!



మహిళల ఆసియా కప్ హాకీ టోర్నమెంట్ షెడ్యూల్ విడుదలైంది. చైనాలోని హంగ్జౌ (%ఝఅస్త్రఓప్త్రశీబ%) వేదికగా సెప్టెంబర్ 5 నుంచి ఈ మెగా టోర్నీ షురూ కానుంది. 10 రోజుల పాటు జరగనున్న ఆసియా కప్‌లో మొత్తం 8 జట్లు టైటిల్ కోసం పోటీ పడనున్నాయి. గ్రూప్ బీలో చోటు దక్కించుకున్న భారత జట్టు తొలి పోరులో థాయ్‌లాండ్‌ను ఢీ కొట్టనుందని బుధవారం హాకీ ఇండియా వెల్లడించింది.గత ఎడిషన్‌లో కాంస్యం కొల్లగొట్టిన టీమిండియా ఈసారి పసిడిపై గురి పెట్టింది. మరో విషయం ఏంటంటే.. ఈ టోర్నీలో విజేతగా నిలిచిన జట్టు 2026 మహిళల ఎఫ్ఐహెచ్ వరల్డ్ కప్ పోటీలకు నేరుగా అర్హత సాధించనుంది. సో.. భారత జట్టు ఈ ఈవెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేయాలనే కసితో ఉంది.సెప్టెంబర్ 6న జపాన్‌తో..ఆసియా కప్ పోటీలకు అర్హత సాధించిన జట్లను గ్రూప్ ఏ, గ్రూప్ బీలుగా విభజించారు నిర్వాహకులు. పూల్ %-% ఏ లో చైనా, కొరియా, మలేషియా, చైనీస్ తైపీ జట్లకు చోటు దక్కింది. పూల్ %-% బీలో భారత్, జపాన్, సింగపూర్, థాయ్‌లాండ్ జట్లు ఉన్నాయి. తొలి మ్యాచ్‌లో భారత జట్టు థాయ్‌లాండ్‌తో తలపడనుంది. సెప్టెంబర్ 6న డిఫెండింగ్ ఛాంపియన్ జపాన్, సెప్టెంబర్ 8న సింగపూర్‌తో అమీతుమీ తేల్చుకోనుంది టీమిండియా. మహిళల ఆసియా కప్ హాకీ టోర్నమెంట్ షెడ్యూల్ విడుదలైంది. చైనాలోని హంగ్జౌ (%ఝఅస్త్రఓప్త్రశీబ%) వేదికగా సెప్టెంబర్ 5 నుంచి ఈ మెగా టోర్నీ షురూ కానుంది. 10 రోజుల పాటు జరగనున్న ఆసియా కప్‌లో మొత్తం 8 జట్లు టైటిల్ కోసం పోటీ పడనున్నాయి. గ్రూప్ బీలో చోటు దక్కించుకున్న భారత జట్టు తొలి పోరులో థాయ్‌లాండ్‌ను ఢీ కొట్టనుందని బుధవారం హాకీ ఇండియావెల్లడించింది.గత ఎడిషన్‌లో కాంస్యం కొల్లగొట్టిన టీమిండియా ఈసారి పసిడిపై గురి పెట్టింది. మరో విషయం ఏంటంటే.. ఈ టోర్నీలో విజేతగా నిలిచిన జట్టు 2026 మహిళల ఎఫ్ఐహెచ్ వరల్డ్ కప్ పోటీలకు నేరుగా అర్హత సాధించనుంది. సో.. భారత జట్టు ఈ ఈవెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేయాలనే కసితో ఉంది.సెప్టెంబర్ 6న జపాన్‌తో..ఆసియా కప్ పోటీలకు అర్హత సాధించిన జట్లను గ్రూప్ ఏ, గ్రూప్ బీలుగా విభజించారు నిర్వాహకులు. పూల్ %-% ఏ లో చైనా, కొరియా, మలేషియా, చైనీస్ తైపీ జట్లకు చోటు దక్కింది. పూల్ భారత్, జపాన్, సింగపూర్, థాయ్‌లాండ్ జట్లు ఉన్నాయి. తొలి మ్యాచ్‌లో భారత జట్టు థాయ్‌లాండ్‌తో తలపడనుంది. సెప్టెంబర్ 6న డిఫెండింగ్ ఛాంపియన్ జపాన్, సెప్టెంబర్ 8న సింగపూర్‌తోఅమీతుమీతేల్చుకోనుందిటీమిండియా.

## ఆర్సీబీ ఎఫెక్ట్.. కర్నాటకలో ఒక్క రోజే 157 కోట్ల మద్యం అమ్మకాలు



బెంగుళూరు: ఈ యేటి ఐపీఎల్‌ను బెంగుళూరు జట్టు గెలిచిన విషయం తెలిసిందే. ఫైనల్లో పంజాబ్‌పై ఆర్సీబీ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. అయితే ఆ సందర్భాన్ని కర్నాటక ప్రజలు తెగ ఎంజాయ్ చేశారు. మద్యం తాగే క్రికెట్ అభిమానులు అయితే.. ఫుల్ జోష్‌తో నిండిపోయారు. మంళవారం ఒక్క రోజే కర్నాటకలో అత్యధిక స్థాయిలో మద్యం అమ్ముడుపోయింది. లిక్కర్ సేల్స్ ద్వారా 157 కోట్లు ఆర్జించారు. జూన్ 3వ తేదీన ఒక్క రోజే సుమారు 1.48 లక్షల బీరు బాక్సులు అమ్ముడుపోయినట్లు తెలుస్తోంది. ఆ మద్యం అమ్మకాల ద్వారా సుమారు 30.66 కోట్ల ఆదాయం వచ్చింది. దీంతో పాటు ఇతర మద్యం బాటిళ్ల అమ్మకాలు కూడా జోరుగా సాగాయి. బీర్లు కాకుండా ఇతర బాటిళ్లను సుమారు 1.28 లక్షల బాక్సుల సీసాలు వినియోగించినట్లు తెలుస్తోంది. వాటి మొత్తం విలువ సుమారు 127.88 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు.గత ఏడాది ఇదే రోజున కర్నాటకలో కేవలం 0.36 లక్షల బీరు బాక్సులు మాత్రమే అమ్ముడుపోయాయి. అప్పుడు కేవలం 6.29 కోట్ల ఆదాయం వచ్చింది. ఈసారి జూన్ మూడవ తేదీన కేవలం బీర్ల అమ్మకాలతో సుమారు 30.66 కోట్ల ఆదాయం వచ్చింది. ఆల్కాహాల్ స్పిరిట్స్ సేల్ ద్వారా గత ఏడాది ఇదే రోజున 19.41 కోట్ల ఆదాయం వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం ఒక్క రోజే లిక్కర్ సేల్స్ ద్వారా సుమారు 157.94 కోట్లను ఆర్జించింది. గత ఏడాది జూన్ 3వ తేదీన అన్ని రకాల ఆదాయం మొత్తం కేవలం 25 కోట్లు మాత్రమే. అంటే ఈసారి ఒక్క రోజే 132.24 కోట్ల ఆదాయాన్ని అధికంగా ఆర్జించినట్లు తెలుస్తోంది.

## ఐపీఎల్ విజేత ఆర్‌సీబీకి దక్కిన ప్రైజ్‌మనీ ఎంత..? ఎవరిని ఏ అవార్డులు వరించాయంటే..?



ఐపీఎల్ 18వ సీజన్ విజేతగా రాయల్ చాలెంజర్స్ బెంగళూరు గెలిచింది. పంజాబ్ కింగ్స్‌పై ఆరు పరుగులు తేడాతో విజయం సాధించి తొలిసారి కప్‌ను గెలిచింది. రజత్ పాటిదార్ నేతృత్వంలోని ఆర్‌సీబీ టైటిల్‌ని నెగ్గింది. ఈ మ్యాచ్ తర్వాత ప్రజంటేషన్ వేడుకల్లో విజేత ఆర్‌సీబీ, రన్నరప్ పంజాబ్ కింగ్స్‌తో పలువురు ఆటగాళ్లపై కాసుల వర్షం కురిసింది. ఐపీఎల్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు రూ.20 కోట్ల ప్రైజ్ మనీని ఇచ్చింది. అయితే, రన్నరప్ పంజాబ్ కింగ్స్‌కు రూ. 12.5 కోట్ల ప్రైజ్‌మనీ దక్కింది. పంజాబ్ కోచ్, సపోర్ట్ స్టాఫ్ రన్నరప్ షీల్డ్, ఐపీఎల్ లిమిటెడ్ ఎడిషన్ వాచ్‌లను అందుకున్నారు. ఐపీఎల్‌లో ఖర్చు చేసిన మొత్తంతో లీగ్ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూ వస్తుంది. ఐపీఎల్‌లో విజేతలతో పాటు పలు అవార్డులు సైతం ఇచ్చే విషయం తెలిసిందే. ఇందులో ఆరెంజ్ క్యాప్, పర్పుల్ క్యాప్, ఫెయిర్ ప్లే అవార్డులు ఉన్నాయి. ఈ సారి ఆరెంజ్ క్యాప్ ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన గుజరాత్ టైటాన్స్ ప్లేయర్ సాయి సుదర్శన్‌కు దగ్గింది. ఈ సీజన్‌లో 759 పరుగులు చేసి అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా నిలిచాడు. ఇక మరో గుజరాత్ ప్లేయర్ ప్రసిద్ధ్ కృష్ణకు పర్పుల్ క్యాప్ దక్కింది. ఈ సీజన్‌లో 25 వికెట్లు పడగొట్టాడు. ఇద్దరికీ రూ.10లక్షల చొప్పున బీసీసీఐ క్యాష్ రివార్డును అందించింది.ఏ ఆటగాడికి ఏ అవార్డు వచ్చిందంటే..?జితేశ్ శర్మ (సూపర్ స్ట్రయికర్ ఆఫ్ ది మ్యాచ్) రూ.లక్ష రివార్డు శశాంక్ సింగ్ (ఫాంటసీ కింగ్ ఆఫ్ ది మ్యాచ్) రూ.లక్ష రివార్డు శశాంక్ సింగ్ (సూపర్ సిక్సర్స్ ఆఫ్ ది మ్యాచ్) రూ.లక్ష రివార్డు ప్రియాన్ష్ ఆర్యా (మ్యాచ్‌లో అత్యధిక ఫోర్లు) రూ.లక్ష రివార్డు కృనాల్ పాండ్యా (గ్రీన్ డాట్ బాల్స్ ఆఫ్ ది మ్యాచ్) రూ.లక్ష రివార్డు కృనాల్ పాండ్యా (మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్) రూ.5లక్షల పారితోషకం సాయి సుదర్శన్ (ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్) రూ. 10 లక్షల రివార్డు వైభవ్ సూర్యవంశి (సూపర్ స్ట్రయికర్ ఆఫ్ ది సీజన్) టాటా కర్వ్ కారు విజేత సాయి సుదర్శన్ ( ఫాంటసీ కింగ్ ఆఫ్ ది సీజన్) రూ.10 లక్షల రివార్డు నికోలస్ పూర్ (సూపర్ సిక్సెస్ ఆఫ్ ది సీజన్) రూ.10 లక్షలుసాయి సుదర్శన్ (ది గో ఫోర్స్ ఆఫ్ ది సీజన్) రూ.10 లక్షలు క్యాష్ ప్రైజ్ మొహ్మద్ సిరాజ్ (గ్రీన్ డాట్ బాల్స్ ఆఫ్ ది సీజన్) రూ. 10 లక్షల రివార్డు కమిండు మెండిస్ (క్యాచ్ ఆఫ్ ది సీజన్) రూ. 10 లక్షల క్యాష్ ప్రైజ్ ఫెయిర్ ప్లే అవార్డు (చెన్నై సూపర్ కింగ్స్) రూ.10లక్షల ప్రైజ్‌మనీ ప్రసిద్ధ్ కృష్ణ (పర్పుల్ క్యాప్) రూ.10లక్షల రివార్డ్ సాయి సుదర్శన్ (ఆరెంజ్ క్యాప్) రూ.10లక్ష రివార్డ్‌సూర్యక మార్ యాదవ్ (మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్) రూ.15లక్షల రివార్డుడీడీసీఏ (పిచ్ అండ్ గ్రౌండ్) రూ.50లక్షలు

## స్టార్ జోడీకి చుక్కెదురు.. కరుణాకరన్, ఆద్య ముందంజ



ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత షట్లర్లు సత్తా చాటుతున్నారు. సింగిల్స్‌లో సింధు, డబుల్స్‌లో సాత్విక్ జోడీలు ముందంజ వేయగా.. మిక్స్‌డ్ డబుల్స్‌లో సతీశ్ కుమార్ కరుణాకరన్ ఆద్యా వరియత్ ద్వయం సైతం అదరగొట్టింది. అలవోకగా రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది. అయితే.. ఇదే విభాగంలో పోటీపడిన భారత క్రీడాకారులు తొలి రౌండ్‌లోనే ఓటమితో ఇంటిదారి పట్టారు.ఇండోనేషియా ఓపెన్‌లో కరుణాకరన్ %-% ఆద్యా వరియత్ జోడీకి తొలి రౌండ్‌లో కఠిన ప్రత్యర్థి ఎదురైంది. అయినా సరే పట్టుదలగా ఆడిన భారత మిక్స్‌డ్ జంట చైనీస్ తైపీకి చెందిన యె హాంగ్ వీ, నికొలె గొంజలెస్ చాన్ ద్వయాన్ని మట్టికరిపించింది. ఉత్కంఠగా సాగిన పోరులో 15-21తో తొలి సెట్‌లో ఓడినా ఒత్తిడికి లోనవ్వలేదు కరుణాకరన్, ఆద్యా. 45 నిమిషాల పాటు నువ్వానేనా అన్నట్టు జరిగిన మ్యాచ్‌లో భారత రాకెట్ ద్వయం 21-16, 21-17తో చివరి రెండు సెట్లలో ప్రత్యర్థి ఆట కట్టించింది.

## ఐపీఎల్‌లో తొలి టైటిల్‌ను నెగ్గిన ఆర్‌సీబీ.. మాజీ ఓనర్ విజయ్ మాల్యా రెస్పాన్స్ ఇదే.




18 సంవత్సరాల నిరీక్షణకు తెరదించుతూ పంజాబ్ కింగ్స్‌పై ఉత్కంఠ పోరులో విజయం సాధించింది. ఎట్టకేలకు తొలిసారి రాయల్ చాలెంజర్ బెంగళూరు టైటిల్ విజేతగా నిలిచింది. ఈ క్రమంలో ఆర్‌సీబీ గెలుపుపై ఆ జట్టు మాజీ ఓనర్ విజయ్ మాల్యా సంతోషం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా ఆయన స్పందించారు. 18 సంవత్సరాల తర్వాత ఆర్‌సీబీ చివరకు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిందని, ఈ సీజన్‌లో మొత్తం జట్టు అద్భుతంగా రాణించిందని విజయ్ మాల్యా తన పోస్ట్‌లో పేర్కొన్నారు. జట్టు ధైర్యంగా ఆడిందని, కోచింగ్ స్టాఫ్, సహాయక సిబ్బంది నుంచి గొప్ప సహకారం అందిందంటూ.. అందరికీ అభినందనలు తెలిపారు.ఆర్‌సీబీ ఫ్రాంచైజీ స్థాపించిన నాటి నుంచి.. ఐపీఎల్ ట్రోఫీ బెంగళూరుకు రావాలనేది తన కల అని విజయ్ మాల్యా పేర్కొన్నారు. విరాట్ కోహ్లీని జట్టులో చేర్చుకునే అవకాశం తనకు లభించిందని.. 18 సంవత్సరాలు జట్టుతో అతను గడిపిన కాలం చాలా ప్రత్యేకమైందన్నారు. యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్, మిసర్ 360 ఏబీ డివిలియర్స్ వంటి దిగ్గజ ఆటగాళ్లను ఎంపిక చేసే గౌరవం తనకు లభించిందని.. ఆర్‌సీబీ చరిత్రలో ఎప్పుడూ వారు భాగమవుతారన్నారు. చివరకు ట్రోఫీ బెంగళూరుకు వచ్చిందని.. ఈ కలను నిజం చేసిన వారందరికీ అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఆర్‌సీబీ అభిమానులు ప్రపంచంలోనే అత్యుత్తమమైన వారని.. ఈ ట్రోఫీకి వారు కూడా అర్హులన్నారు.

## విద్యా రుణాలపై వడ్డీరేటు తగ్గించిన పీఎన్‌బీ




న్యూఢిల్లీ, జూన్ 3 : పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ).. విద్యాలక్ష్మి స్కీం కింద విద్యా రుణాలు తీసుకునేవారికి వడ్డీరేటును 20 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు మంగళవారం ప్రకటించింది. విద్యా రుణాలు తీసుకునేవారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బ్యాంక్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఉద్దేశంతో బ్యాంక్ ఈ ప్రత్యేక స్కీంను తీసుకొచ్చింది.దేశవ్యాప్తంగా 860కి పైగా ఉన్నత ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్‌లో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు రుణాలు ఇవ్వనున్నట్లు బ్యాంక్ వర్గాలు వెల్లడించాయి. 7.5 శాతం వార్షిక వడ్డీతో విద్యా రుణాలు మంజూరు చేస్తున్నది.

## ఈ విజయానికి ఆ ఇద్దరూ అర్హులే.. విరాట్ కోహ్లీ భావోద్వేగం



ఎట్టకేలకు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ టైటిల్‌ను నెగ్గింది. అహ్మదాబాద్ వేదికగా పంజాబ్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో ఆరు పరుగులతో విజయం సాధించింది. దాదాపు 18 సంవత్సరాల నిరీక్షణకు తెర దించుతూ తొలిసారిగా టైటిల్‌ను సాధించింది. ఈ విజయంతో జట్టు సీనియర్ ఆటగాడు, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ భావోద్వేగానికి గురయ్యాడు. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 190 పరుగులు చేసింది. ఆ తర్వాత పంజాబ్ జట్టుకు శుభారంభం లభించినా.. ఆ తర్వాత తడబడింది. ముఖ్యంగా ఆర్‌సీబీ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు విసిరారు. ముఖ్యంగా కృనాల్ పాండ్యా పంజాబ్‌ను ఇబ్బందిపెట్టాడు. పంజాబ్ బ్యాటర్లలో శశాంక్ సింగ్ 30 బంతుల్లో 61 పరుగులతో అజేయంగా నిలిచాడు. చివరి వరకు పంజాబ్‌ను గెలిపించేందుకు ప్రయత్నించినా అదృష్టం కలిసిరాలేదు. మ్యాచ్ గెలిచాక విరాట్ కోహ్లీ భావోద్వేగానికి గురై.. కన్నీళ్లు పెట్టుకున్నాడు.

## టాటా హారియర్ ఈవీ వచ్చేసిందోచ్

### ప్రారంభ ధర రూ.21.49 లక్షలు
### సింగిల్ చార్జింగ్‌తో 627 కిలోమీటర్లు



**న్యూఢిల్లీ, జూన్ 4 :** దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటర్స్ సరికొత్త ఈవీ మాడల్‌ను మార్కెట్‌కు పరిచయం చేసింది. ఎస్‌యూవీ విభాగాన్ని మరింత బలోపేతం చేయడంలో భాగంగా సంస్థ నూతన హారియర్ ఈవీను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ఏడాది మొదట్లో నూఢిల్లీలో జరిగిన ఆటో ఎక్స్‌పోలో ప్రదర్శించిన ఈ మాడల్ ఆరు నెలల తర్వాత ప్రవేశపెట్టింది. ఈ కారు ప్రారంభ ధర రూ.21.49 లక్షలు. 75 కిలోవాట్ల బ్యాటరీ, 65 కిలోవాట్ల బ్యాటరీతో తయారైన ఈ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 627 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. కేవలం 6.3 సెకండ్లలోనే 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు గంటకు 200 కిలోమీటర్లకు పైగా వేగంతో దూసుకుపోనున్నదిపనోరమిక్ సన్‌రూఫ్, 14.5 ఇంచుల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, డ్యూయల్-జోన్ ట్యక్లెమెట్ కంట్రోల్ సిస్టమ్, 360 డిగ్రీల కెమెరా, 12.25 ఇంచుల పూర్తిస్థాయిలో కలర్ టచ్‌స్క్రీన్, లెవల్ 2 అడాస్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు వంటి ఫీచర్స్ ఉన్నా యి. ఈ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ బుకింగ్‌ను ఇప్పటికే ప్రారంభించింది. బ్యాటరీ ప్యాక్‌పై జీవితకాలం వ్యారెంటీ కల్పిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. ప్రస్తుతం నెలకు 25 వేల యూనిట్లు అమ్ముడవుతున్న ప్రీమియం ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో ఈ వాహనంతో మరింత పెరిగే అవకాశం ఉన్నదని టాటా మోటర్స్ ప్యాసింజర్ వాహన ఎండీ శైలేష్ చంద్ర తెలిపారు.

## ఆర్‌సీబీకి షాక్.. విక్టరీ పరేడ్ రద్దు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (%ఖూా%)లో తొలిసారి రాయల్ చాలెంజర్స్ బెంగళూరు విజయం సాధించింది. 18 సంవత్సరాల సుదీర్ఘ లీగ్‌లో ఆర్‌సీబీ తొలిసారి టైటిల్‌ను గెలువడంతో ఆటగాళ్లు సంబురాల్లో మునిగిపోయారు. ఇక ఇవాళ మధ్యాహ్నం భారీ పరేడ్‌కు ఆర్‌సీబీ యాజమాన్యం ప్లాన్ చేసింది. అయితే, గెలుపుతో ఫుల్ జోష్‌మీదున్న జట్టుకు బెంగళూరు నగర పోలీసులు షాకిచ్చారు. గ్రాండ్ విక్టరీ పరేడ్‌కు అనుమతిని నిరాకరించారు. దీంతో మధ్యాహ్నం జరగాల్సిన విక్టరీ పరేడ్ రద్దైంది . సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకూ చిన్నస్వామి స్టేడియంలో సత్కార కార్యక్రమానికి మాత్రం అనుమతించారు. పోలీసుల నిర్ణయంతో ఆర్‌సీబీ అభిమానులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.ముందుగా ప్లాన్ చేసిన ప్రకారం.. మధ్యాహ్నం 1:30 గంటలకు ఆ ో విధానసౌధలో ఈ పరేడ్‌కు అనుమతి నిరాకరించారు. విక్టరీ డే పరేడ్‌కు అనుమతి ఇవ్వలేమని బెంగళూరు పోలీసులు ఆర్‌సీబీ యాజమాన్యానికి సమాచారం ఇచ్చారు. నగరంలో భారీ ట్రాఫిక్ రద్దీ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.అంతేకాదు చిన్నస్వామి స్టేడియంలోకి ప్రవేశాన్ని కూడా పరిమితం చేశారు. టికెట్, పాస్ ఉన్న వారికి మాత్రమే అనుమతి ఉంటుందని పోలీసులు స్పష్టం చేశారు. స్టేడియంలో పరిమిత పార్కింగ్ స్థలం మాత్రమే ఉందని.. అభిమానులు మెట్రో, ఇతర ప్రజా రవాణాను ఉపయోగించుకోవాలని సూచించారు. ఇక నగర వాసులు మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ సీబీడీ ప్రాంతానికి దూరంగా ఉండాలని సూచించారు. ఆ మార్గంలో రాకపోలకు సాగించొద్దని, ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని సూచించారు.

## మూడోరోజూ నష్టాలు.. 81 వేల పాయింట్ల దిగువకు సెన్సెక్స్

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజూ నష్టపోయాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోవడం, ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొనడం మార్కెట్లను నష్టాలవైపు నడిపించాయి. ఎనర్జీ, ఫైనాన్స్, ఐటీ రంగ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతో ఒక దశలో ఒక్క శాతానికి పైగా నష్టపోయిన సూచీలు చివర్లో ఈ భారీ నష్టాలను తగ్గించుకోగలిగాయి. ఇంట్రాడేలో 800 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి 636.24 పాయింట్లు కోల్పోయి 80,737.51 వద్ద నిలిచింది. మరో సూచీ నిఫ్టీ 174.10 పాయింట్లు కోల్పోయి 24,542.50 పాయింట్ల వద్ద ముగిసింది. షేర్లలో 2,266 సూచీలు నష్టపోగా..1,731 సూచీలు పెరుగుదల కనిపించింది. అంతర్జాతీయ మార్కెట్లు మిశ్రమంగా ట్రేడైనప్పటికీ దేశీయ సూచీలు సమస్యలు మరింత ముదురుతుండటం, డాలర్ బలహీనపడటం కూడా సూచీల పతనానికి ఆజ్యంపోశాయని దలాల్ స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి.టాప్ లూజర్‌గా యెస్ బ్యాంక్ యెస్ బ్యాంక్ షేరు కుప్పకూలింది. బ్యాంక్ షేరు 10.40 శాతం నష్టపోయింది. అంతర్జాతీయ పెట్టుబడి సంస్థ కాట్కర్లైల్ గ్రూపు..యెస్ బ్యాంక్‌లో తన వాటాను 2.6 శాతం విక్రయిస్తున్నట్టు ప్రకటించడంతో బ్యాంక్ షేరు భారీగా నష్టపోయింది.అదానీ షేర్లకు సొల్యూషన్స్ 2.18 శాతం, అదానీ పవర్ 2.02 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.89 శాతం మేర నష్టపోయాయి. దీంతోపాటు అదానీ టోటల్ గ్యాస్ 1.62 శాతం, అదానీ గ్రీన్ 1.58 శాతం, సంఘీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 1.16 శాతం, అంబుజా సిమెంట్, ఏసీసీ, ఏడబ్ల్యూఎల్ అగ్రి బిజినెస్ షేర్లు నష్టపోయాయి.

న్యూస్-9 సామాజిక అవసరం... సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పవన్ కళ్యాణ్ పాటించే సనాతన ధర్మం క్రూరమైనది : సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ




జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మాన్ని సమర్థించే పవన్ కళ్యాణ్‌ను అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నారాయణ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ మాట్లాడిన సనాతన ధర్మంపై నేను ప్రశ్నిస్తే నన్ను విమర్శిస్తున్నారు. అసలు సనాతన ధర్మంలో విడాకులు ఉంటాయా.. పవన్ అభిమానులను విడాకులనే మాటనే ఉండదు. ఒక్కసారి పెళ్లి ఎంత వేధించిన ఎంత హింసించిన అతడితోనే కాపురం చేయాలని సనాతనం చెబుతుంది. మరి సనాతన ధర్మంలో విడాకులే లేనప్పుడు, పవన్ కళ్యాణ్ ఎలా విడాకులు తీసుకుని మూడు పెళ్లిల్లు చెసుకున్నాడు. పవన్ కళ్యాణ్ పాటించే సనాతన ధర్మం చాలా క్రూరమైనది, అరాచకమైనది. ఎవరు దాన్ని సమర్థించినా వాళ్ళను అరెస్ట్ చేయాలి అని నారాయణ వెల్లడించారు. సనాతన ధర్మాన్ని విమర్శించే వారిపై పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవాలని చెబుతున్నాడు. అసలు సనాతన ధర్మాన్ని సమర్థించే వారిని శిక్షించాలి అని నేను చెబుతున్నా.. అంటూనారాయణ చెప్పుకోచ్చాడు.

# థ్యాంక్యూ తమిళనాడు..' : కన్నడ భాష వివాదంపై కమల్ హాసన్



కన్నడ భాషపై తమిళ స్టార్ నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ వ్యవస్థాపకుడు కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఆయన వ్యాఖ్యలపై కన్నడ సంఘాలు భగ్గుమంటున్నాయి. కమల్ వ్యాఖ్యలపై కర్ణాటక హైకోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ వివాదంలో తనకు మద్దతుగా నిలిచిన తమిళనాడు ప్రజలకు కమల్ హాసన్ కృతజ్ఞతలు (%ఉష్ట్రుఅని ఎశీబ ఖుఎఅశ్రీ చీఋఎబ%) తెలిపారు. మణిరత్నం డైరెక్షన్‌లో కమల్ హాసన్ నటించిన 'థగ్‌లైఫ్' చిత్రం జూన్ 5న విడుదలకానుంది. ఈ సందర్భంగా కమల్ హాసన్ తన చిత్ర బృందంతో కలిసి ఇవాళ చెన్నైలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజలు ఉద్దేశించి మాట్లాడారు. కన్నడ వివాదంలో తనకు మద్దతు ఇచ్చి, అండగా నిలిచిన తమిళనాడు, తమిళ ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. 'నాకు మద్దతు ఇచ్చి, అండగా నిలిచినందుకు తమిళనాడుకు నేను కృతజ్ఞతలు చెబుతున్నాను. ఉయిరే, ఉరవే, తమిళే (నా ప్రాణం, నా బంధుత్వం, తమిళం) .. ఈ వ్యాఖ్యాన్ని నేను పూర్తిగా అర్థం చేసుకున్నా. దానికే కట్టుబడి ఉన్నా' అంటూ చెప్పుకొచ్చారు. వివాదం ఏంటంటే..?కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో గత వారం చెన్నైలో జరిగిన సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో కమల్‌హాసన్ మాట్లాడుతూ.. 'కన్నడం.. తమిళం నుంచి పుట్టింది' అని కామెంట్ చేశారు. ఇదే కార్యక్రమానికి కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కూడా హాజరయ్యారు. ఆయన ఎదుటే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఉయిరే, ఉరవే తమిళే (నా ప్రాణం, నా బంధుత్వం తమిళం) అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన కమల్ హాసన్ అనంతరం కన్నడ స్టార్ శివరాజ్ కుమార్‌ని ఉద్దేశించి మాట్లాడారు. 'శివరాజ్‌కుమార్ వేరే రాష్ట్రంలో నివసిస్తున్నా నా కుటుంబ సభ్యుడు. అందుకే ఆయన ఈ రోజు ఇక్కడ ఉన్నారు. అందుకే నా ప్రసంగం మొదలుపెట్టేటప్పుడు.. నా జీవితం, నా కుటుంబం తమిళ భాష అని చెప్పా. మీ భాష (కన్నడ) తమిళ నుంచే పుట్టింది. ఆ విధంగా మీరు భాగస్వామి అయ్యారు' అని శివరాజ్‌కుమార్‌ను ఉద్దేశించి అన్నారు. అయితే తమిళం నుంచి కన్నడ పుట్టిందన్న కమల్ వ్యాఖ్యలపై కన్నడ సంఘాలు భగ్గుమన్నాయి. బెంగళూరులో థగ్‌లైఫ్ సినిమా బ్యానర్లను కొందరు ఆందోళనకారులు చించివేశారు. 'కర్ణాటకలో మీకు వ్యాపారం కావాలి.. కానీ కన్నడ భాషను అవమానిస్తారా?' అని ధ్వజమెత్తారు. కన్నడ ప్రజలకు కమల్ క్షమాపణలు చెప్పాలడి డిమాండ్ చేశారు.

# ఆర్సీబీ విజయం.. ఫిల్మ్?సిటీలో ప్రశాంత్ నీల్ సంబరాలు వైరల్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఎట్టకేలకు 18 ఏళ్ల ఐపీఎల్ ట్రోఫీ కలని నెరవేర్చుకున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ 18వ సీజన్‌లో, రజత్ పాటిదార్ నేతృత్వంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫైనల్ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌ను 6 పరుగుల తేడాతో ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ క్రమంలో సెలబ్రిటీలు అభినందల వర్షం కురిపిస్తున్నారు. అయితే ఆర్సీబీ గెలిచిన అనంతరం సలార్, కేజీఎఫ్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ సంబరాలు చేసుకున్నాడు. ప్రస్తుతం ఎన్టీఆర్ సినిమా షూటింగ్‌లో భాగంగా రామోజీ ఫిల్మ్ సిటీలో బిజీగా గడుపుతున్న నీల్ మంగళవారం నైట్ ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌ని ఫిల్మ్ సిటీలో వీక్షించాడు. అయితే ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ గెలవడంతో నీల్ అనందంతో సంబరాలు చేసుకున్నాడు. తన ఫేవరెట్ టీం 18 ఏండ్ల తర్వాత కప్ గెలవడంతో అనందాన్ని ఆపుకోలేక చిన్నాపిల్లాడిలా ఎగిరి గంతులేశాడు నీల్. దీనికి సంబంధించిన వీడియోను నీల్ భార్య లిఖితా రెడ్డి ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. నాకు తెలిసిన అత్యంత క్రేజీ క్రికెట్ అభిమానిలో ఒకరికి సరైన పుట్టినరోజు(నేడు ప్రశాంత్ నీల్ బర్త్‌డే) బహుమతి ఈ వీడియో లిఖిత రెడ్డి క్యాప్షన్ ఇచ్చింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

# 'జాక్' డిజాస్టార్.. రూ. 4 కోట్ల రెమ్యూనరేషన్ వెనక్కి ఇచ్చిన హీరో!



డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటించిన చిత్రం జాక్. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద పరాజయం అందుకుంది. 'టిల్లు స్క్వేర్ తర్వాత సిద్ధు జొన్నలగడ్డ సినిమాపై భారీ అంచనాలు ఉండగా.. ఈ అంచనాలను అందుకోలేకపోయింది ఈ చిత్రం. దీంతో ఈ సినిమా వలన డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు భారీ నష్టాలను చవి చూశారు. ఈ నేపథ్యంలోనే, 'జాక్' సినిమా నిర్మాతలకు జరిగిన నష్టంలో తన వంతు బాధ్యతగా సిద్ధు జొన్నలగడ్డ అరుదైన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాకు తీసుకున్న పారితోషికంలో సగం, అంటే రూ. 4 కోట్ల రూపాయలను నిర్మాతలకు తిరిగి ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. 'జాక్' సినిమాకు సిద్ధు మొత్తం రూ. 8 కోట్ల పారితోషికం అందుకున్నట్లు సమాచారం. అందులో సగం తిరిగి ఇవ్వడం ద్వారా ఆయన తన పెద్ద మనసును చాటుకున్నారు. అయితే ఈ వార్తలపై సిద్ధు ఇంకా ఎటువంటి ప్రకటన చేయలేదు. కాగా, థియేటర్లలో పరాజయం పాలైనప్పటికీ, 'జాక్' సినిమా ఓటీటీలో మంచి స్పందన రాబడుతుంది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉంది. సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం తన తదుపరి చిత్రం 'తెలుసు కదా' విడుదల కోసం సిద్ధమవుతున్నారు.

# దుబాయ్ ఈవెంట్‌లో సమంత.. గోల్డెన్ శారీలో మెరిసిపోయిన నటి




టాలీవుడ్ స్టార్ నటి సమంత (%ఖుఋఞుత్ష్టు%) గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయం, నటనతో కోట్లాది మంది అభిమానుల్ని సొంతం చేసుకుంది. ఇక పలు అనారోగ్య కారణాలతో ఇటీవలే సినిమాలకు కాస్త బ్రేక్ తీసుకున్న సామ్.. ఇప్పుడిప్పుడే మళ్లీ ఫామ్‌లోకి వచ్చింది. వరుస ప్రాజెక్టులతో బిజీగా మారిపోయింది. వరుస పెట్టి సినిమాలు, వెబ్‌సిరీస్‌లు చేస్తోంది. అదే సమయంలో ఈవెంట్స్‌లో పాల్గొంటూ సందడి చేస్తోంది. తాజాగా సమంత దుబాయ్‌లో సందడి చేసింది. అక్కడ జరిగిన ఓ స్పెషల్ ఈవెంట్‌కు చాలా స్పెషల్‌గా ముస్తాబై వచ్చింది. ఎంబ్రాయిడరీ నెట్ గోల్డ్ కలర్ శారీలో మెరిసిపోయింది. సింపుల్ మేకప్, హెయి స్టైల్‌తో తన లుక్‌కు మరింత అందంగా మార్చుకని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సామ్‌ను చూసేందుకు అభిమానులు పోటీ పడ్డారు. వారందరితో సమంత ఫొటోలు, సెల్ఫీలకు ఫోజులిచ్చింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను సామ్ తన ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట తెగ ఆకట్టుకుంటున్నాయి .ఇక సినిమాల విషయాని కొస్తే.. టాలీవుడ్‌లో సమంత సినిమా వచ్చి రెండేళ్లవుతోంది. చివరిసారిగా విజయ్ దేవరకొండతో కలిసి 'ఖుషి' చిత్రంతో పలకరించిన ఈ బ్యూటీ ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే మూవీ చేస్తోంది. అలాగే నెట్‌ఫ్లిక్స్‌లో 'రక్త్ బ్రహ్మాండ్' అనే ప్రాజెక్ట్‌లోనూ భాగమైంది. తాను నిర్మాతగా వ్యవహరించిన తొలి చిత్రం 'శుభం'. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మించిన ఈ సినిమా గతనెల 9న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి టాక్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. హారర్ థ్రిల్లర్ జానర్‌లో వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో ఈ చిత్రం జూన్ 13 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది.

# అఖిల్ పెళ్లి.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి ఆహ్వానాన్ని అందించిన నాగార్జున



టాలీవుడ్ స్టార్ ఫ్యామిలీ అక్కినేని ఇంటా మరోసారి పెళ్లిబాజాలు మోగనున్న విషయం తెలిసిందే. గతేడాది నాగార్జున పెద్ద కొడుకు నటుడు నాగచైతన్య %-% శోభితా పెళ్లి జరుగగా.. తాజాగా అతడి చిన్న కొడుకు అఖిల్ కూడా పెళ్లి చేసుకోబోతున్నాడు. ప్రముఖ వ్యాపారవేత్త జుల్ఫీ రవ్డ్జీ కుమార్తె జైనబ్‌తో అఖిల్ నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. గత ఏడాది నవంబర్ 26న వీరి నిశ్చితార్థం జరగగా.. జూన్ 6న పెళ్లి చేసుకోబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇదిలావుంటే తాజాగా అఖిల్ వెడ్డింగ్ కార్డుని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి అందజేశాడు నాగార్జున. బుధవారం ఉదయం డిప్యూటీ సీఎం నివాసానికి వెళ్లిన నాగార్జున ఉప ముఖ్యమంత్రి భట్టిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అఖిల్ వివాహ శుభలేఖను ఆయనకు అందించారు. ఈ సందర్భంగా నాగార్జున భట్టితో కాసేపు ముచ్చటించాడు. కాగా ఇందుకు సంబంధి చిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.

# ఆర్సీబీకి కంగ్రాట్స్ చెప్పిన మహేశ బాబు




రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తొలిసారి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకున్న విషయం తెలిసిందే. 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత %=జదీ% తమ మొట్టమొదటి %ఖూా% ట్రోఫీని ముద్దాడింది. మంగళవారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌ను 6 పరుగుల తేడాతో ఓడించి ఈ చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసుకుంది. ఈ సందర్భంగా పలువురు సినీ రాజకీయ ప్రముఖులు ఆర్‌సీబీ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తాజాగా సూపర్ స్టార్ మహేశ్ బాబు కూడా ఆర్‌సీబీ టైటిల్ కొట్టడంపై శుభకాంక్షలు తెలిపాడు .నిజమైన మనసుతో%ౌ% గొప్ప ఆటతీరుతో రాణించారు. 18 ఏళ్ల పట్టుదల కృషి, కల ఈరోజు సాకారం అయింది. కోహ్లీకి,జట్టుకి ఈ అద్భుతమైన గెలుపుకు శుభాకాంక్షలు అంటూ మహేశ్ రాసుకోచ్చాడు.

# హేమ కమిటీ నివేదికపై ప్రభుత్వ నిర్లక్ష్యం.. నటి పార్వతి తిరువోతు తీవ్ర విమర్శలు



మలయాళ నటి పార్వతి తిరువోతు కేరళ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, లైంగిక వేధింపులపై సుమారు ఐదున్నర సంవత్సరాల క్రితం సమర్పించిన హేమ కమిటీ నివేదికను అమలు చేయడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని ఆమె మండిపడ్డారు. 2017లో ఒక మలయాళ నటిపై దాడి జరిగిన తర్వాత, సినీ పరిశ్రమలో మహిళల పని పరిస్థితులు, భద్రతను పరిశీలించడానికి కేరళ ప్రభుత్వం జస్టిస్ హేమ అధ్యక్షతన ఈ కమిటీని నియమించిన విషయం తెలిసిందే. ఈ కమిటీ 2019లో తమ నివేదికను ప్రభుత్వానికి అందించింది. ఈ రిపోర్ట్‌లో లైంగిక వేధింపులు, వివక్ష, సరైన సౌకర్యాల లేమి వంటి అనేక ముఖ్యమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. అయితే, ఈ నివేదిక ఇచ్చినప్పటి నుంచి ప్రభుత్వం దాన్ని అమలు చేయడంలో పెద్దగా చొరవ చూపడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో విసుగుచెందిన నటి పార్వతి తిరువోతు తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను ట్యాగ్ చేస్తూ పరోక్షంగా విమర్శలు గుప్పించింది. "హేమ కమిటీని ఎందుకు ఏర్పాటు చేశారో ఇప్పుడయిన గుర్తించుకుందామా? చిత్ర పరిశ్రమలో నియమ నిబంధనలు, విధానాలు రూపొందించడానికి కదా? మరి అవి ఏమయ్యాయి? తొందర ఏమీ లేదా? నివేదిక సమర్పించి ఐదున్నర సంవత్సరాలు మాత్రమే అయ్యింది కదా! అని ఆమె వ్యంగ్యంగా ప్రశ్నించింది. అయితే దీనిపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుంది అనేది చూడాలి. హేమ కమిటీ నివేదిక ఆధారంగా నమోదైన కొన్ని కేసులను పోలీసులు మూసివేయడానికి సిద్ధమవుతున్నారనే వార్తల నేపథ్యంలో పార్వతి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. మరోవైపు పార్వతి తిరువోతుతో పాటు "ఉమెన్ ఇన్ సినిమా కలెక్టివ్ వంటి సంస్థలు హేమ కమిటీ నివేదికను పూర్తిగా అమలు చేయాలని, సినీ పరిశ్రమలో మహిళల రక్షణకు కఠినమైన విధానాలు తీసుకురావాలని నిరంతరం డిమాండ్ చేస్తున్నాయి.

# గ్యాంగ్‌స్టర్‌గా రాజ్‌కుమార్ రావు.. ఇంట్రెస్టింగ్‌గా 'మాలిక్' టీజర్




బాలీవుడ్ నటుడు రాజ్‌కుమార్ రావు ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మాలిక్ గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమాకు పుల్కిత్ దర్శకత్వం వహిస్తుండగా.. టిప్స్ ఫిల్మ్స్, నార్తర్న్ లైట్స్ ఫిల్మ్స్ బ్యానర్లపై కుమార్ తౌరానీ, జే షెవాక్రమణి నిర్మిస్తున్నారు. మానుషి చిల్లర్ కథానాయకగా నటిస్తుండగా.. ప్రసేన్‌జిత్ ఛటర్జీ, మేధా శంకర్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం జూలై 11న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. టీజర్ చూస్తుంట.. ఈ చిత్రం 1988 అలహాబాద్ నేపథ్యంతో కూడిన అండర్‌వరల్డ్ డ్రామాగా తెరకెక్కినట్లు తెలుస్తోంది. సామాన్య యువకుడి నుంచి ఒక వ్యక్తి గ్యాంగ్‌స్టర్‌గా ఎలా మారాడు అనేది ఈ సినిమా స్టోరీ అని సమాచారం. రాజ్‌కుమార్ రావు గతంలో చేసిన కామెడీ లేదా సాఫ్ట్ పాత్రలకు భిన్నంగా, పూర్తిగా క్రూరమైన గ్యాంగ్‌స్టర్ పాత్రలో ఇందులో కనిపించబోతున్నాడు

# బన్నీ వాస్‌తో చేతులు కలిపిన ప్రియదర్శి.. 'మిత్రమండలి' అంటూ కొత్త ప్రయాణం

'బలగం', 'కోర్టు', 'సారంగపాణి జాతకం' వంటి చిత్రాలతో నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న ప్రియదర్శి ఇప్పుడు మరో కొత్త ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. గీతా ఆర్ట్స్ 2 బాధ్యతల నుంచి విరామం తీసుకున్న నిర్మాత బన్నీ వాస్, తన సొంత బ్యానర్ బన్నీ వాస్ వర్క్స్‌ని ప్రారంభించి, దానిలో మొదటి సినిమాగా ఒక కొత్త ఎంటర్‌టైనర్‌ను నిర్మించబోతున్నారు. ఈ చిత్రానికి మిత్రమండలి అనే టైటిల్ ఖరారు చేసినట్లు సమాచారం. ఈ చిత్రంలో కథానాయకుడిగా నటిస్తున్నాడు ప్రియదర్శి. బలగం', 'కోర్టు', 'సారంగపాణి జాతకం' వంటి చిత్రాలతో నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న ప్రియదర్శి ఇప్పుడు మరో కొత్త ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ మూవీకి సంబంధించి అప్‌డేట్‌ను త్వరలోనే వెల్లడించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇక ఈ సినిమాను బన్నీ వాస్‌తో పాటు, 'హాయ్ నాన్న' ఫేమ్ వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ సప్త అశ్వ క్రియేషన్స్ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మించబోతున్నాయి. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాతో ఎస్ విజయేంద్రను దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. ఆర్ఆర్ ధ్రువన్ సంగీతం అందించబోతున్నాడు.

# ఏంటి.. దిల్ రాజు ఆ రెండు సీక్వెల్స్ ఈ యువ హీరోతో ప్లాన్ చేశాడా..!

టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు ప్లానింగ్స్ మాములుగా ఉండవు. ఆయన నిర్మించిన చిత్రాలు మంచి విజయాలు సాధిస్తూ ఉంటాయి. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ సినిమాలు ఎంత పెద్ద హిట్ అయి క్లాసిక్స్ గా కూడా నిలిచాయి. అయితే ఈ మూవీస్‌కి సీక్వెల్స్ తీస్తే బాగుంటుంది కదా అనే ఆలోచన చాలా మందిలో ఉంటుంది. ఇప్పటికే ఆర్య కు సీక్వెల్ గా ఆర్య 2 వచ్చింది. ఈ సినిమా కూడా మంచి విజయం సాధించింది. గత సంవత్సరం దిల్ రాజు శతమానం భవతి సీక్వెల్ కూడా ప్రకటించాడు కానీ ఆ సినిమా నేను చేయట్లేదని శర్వానంద్ చెప్పుకొచ్చాడు. అయితే సినిమా అనౌన్స్ అప్పట్నుంచి దాని గురించి మళ్ళీ ప్రకటన లేదు. ఇటీవల దిల్ రాజు ఆర్య 3 మొదలైంది. అయితే ఆర్య డైరెక్టర్ సుకుమార్, చిత్ర హీరో అల్లు అర్జున్ ఇప్పుడు ఆర్య 3లో స్థితిలో లేరు. పాన్ ఇండియా సినిమాలతో వారిద్దరు బిజీగా ఉన్న నేపథ్యంలో ఆర్య3 మాత్రం బన్నీ-సుకుమార్‌లో రాదని పర్యవేక్షణలో కొత్త డైరెక్టర్ తో దిల్ రాజు అన్న కొడుకు ఆశిష్ రెడ్డి హీరోగా ఆర్య 3 సినిమా తెరకెక్కిస్తారని టాక్ నడుస్తుంది. ఇక శతమానం భవతి సీక్వెల్ సినిమా కూడా ఆశిష్ రెడ్డితోనే తీసే ప్లాన్ లో ఉన్నారట. శతమానం భవతి తీసిన సతీష్ వేగేశ్న దర్శకత్వంలోనే ఈ సినిమా ఉండనున్నట్టు వార్తలు వస్తున్నాయి. మరి అసలు హీరోలను పక్కనపెట్టి ఆశిష్ రెడ్డితో ఈ సినిమాలు తీస్తే ఎంత వరకు వర్కవుట్ అవుతాయి అనేది చర్చనీయాంశంగా మారింది. ఆశిష్ రెడ్డి ఇప్పటికే రౌడీ బాయ్స్, లవ్ మీ ఇఫ్ యు డేర్ సినిమాలతో మెప్పించాడు. త్వరలో సెల్ఫిష్ సినిమాతో రాబోతున్నాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861